సాహిత్య గత సారంగళ్ళ వెన్నెల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298, పేజీలు : 12 వెల : 6.50

ఉత్తరకాశీ టన్నెల్ వద్ద వర్టికల్ డ్రిల్లింగ్
ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ పొడిగింపు 5లో



సోమవారం తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రధాని మోడీ

# తిరులేశుని దర్శించిన ప్రధాని మోడీ

### నుదుటిన తిరునామం,సంప్రదాయ దుస్తుల్లో ప్రధాని

## వెంకన్న దర్శనంతో దివ్యానుభూతి

**తిరుమల,నవంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** 140కోట్లమంది భారతీయులకు మంచి ఆరోగ్యం, శ్రేయస్సు అభివృద్ధి కలగాలని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు భారత ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. దైవభక్తి కలిగిన మోదీ తిరుమలలో నుదుటిన తిరునామం,తెల్లటిపంచ సంప్రదాయదుస్తులు ధరించి సోమవారం ఉదయం రచన అతిథిగృహం నుండి శ్రీనివాసుడి ఆలయం వద్దకు చేరుకున్నారు. క్షేత్రసంప్రదాయం పాటిస్తూ తొలుత వరాహస్వామిని దర్శించుకుని వెంకన్న ఆలయం వద్దకు రాగానే మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న ప్రధాని తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, 2024నూతన సంవత్సరం క్యాలండర్,డైరీ,పంచగవ్యాలను, స్వామివారి చిత్రపటం అందజేశారు. శేషవస్త్రంతో ప్రధానిని ఆలయ అర్చకులు సత్కరించారు. ప్రధానమంత్రి హోదాలో మోడీ నాల్గవసారి తిరుమలకు వచ్చారు. 2015,2017,2019లో ఏడుకొండల వేంకన్నను దర్శించుకున్నారు. నిర్ణీతసమయం కంటే అరగంటముందుగానే స్వామివారిని దర్శించుకుని అతిథిగృహంకు చేరుకున్నారు. ప్రధాని తిరుమల పర్యటన పూర్తిగా పోలీసు,భద్రతా బలగాల పహారాలో సాగింది. తిరుమల ఆలయంలో ఉద్యోగులను డ్యూటీపాస్ ఉన్నవారినే అనుమతించారు. ఎన్ఎస్‌జి ఐజిసురేష్, రాష్ట్రఅదనపు డిజి శరత్ బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనం తపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరు పతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతలో నిమగ్నమయ్యాయి.

## రిపబ్లిక్‌డే నాటికి
# అంబేద్కర్ స్మృతివనం

### విజయవాడలో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు
### సామాజిక న్యాయ ప్రతిమగా నిర్మాణం
### కన్వెన్షన్ సెంటర్ కూడా నిర్మిస్తున్నాం: సిఎం జగన్




సోమవారం విజయవాడలో అంబేద్కర్ స్మృతివనంలో పరిశీలిస్తున్న మంత్రుల బృందం

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక న్యాయప్రతిమగా విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహ నిర్మాణం జరుగుతుందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు.జనవరి 15 నాటికి నిర్మాణం పనులను పూర్తి చేసి.జనవరి24న ప్రారంభోత్సవానికి అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం సిద్ధమవుతాయన్నారు.అంబేద్కర్ విగ్రహం పీఠం ఎత్తు 81అడుగులు, విగ్రహం ఎత్తు 125 అడుగులని వివరించారు.మొత్తం విశ్వం దృష్టిని ఆకర్షించే దిశలో స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంబేద్కర్ విగ్రహంను తీర్చిదిద్దుతున్నామన్నారు. మంగళవారం సీఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పనుల పురోగతిపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చారిత్రాత్మ కమైందన్నారు.ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అన్నారు.సామాజిక న్యాయస్ఫూర్తిగా మనం ఈ విగ్రహాన్ని నిలుపుతున్నామన్నారు.ఈ విగ్రహం స్మృతివనం గమనించినప్పుడు రాజ్యాంగం మనకు కల్పిన హక్కులు, ప్రపంచానికి తలమానికమైన ప్రజావ్యవస్థ స్ఫూరణకు రావాలన్నారు.రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడం ఇదన్నారు.ప్రజల మధ్య ఐక్యత, సుహృద్భావ వాతావరణాన్ని, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందన్నారు.నిర్దేశించుకున్న గడువు లోగా అంబేద్కర్ విగ్రహం,స్మృతివనం పనులను పూర్తి చేయాలన్నారు. వచ్చే రిపబ్లిక్‌డే నాటికి పూర్వయ్యే విధంగా పనులు చురుగ్గా జరగాలన్నారు. కన్వెన్షన్ సెంటర్ పనులు కూడా పూర్తి కావాలన్నారు. స్మృతివనం ప్రాంగణమంతా పచ్చదనం ఉట్టిపడేలా మంచి ఉద్యా నవనాన్ని తీర్చిదిద్దాలన్నారు.నడకదారిపొడువునా గ్రీనరీ (పచ్చదనం) ఉండేలా చూడాలని ఆదేశాలు ≫2

## యువ క్రీడాకారుల కోసం
# 'ఆడుదాం..ఆంధ్ర'

### గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు
### డిసెంబరు15నుంచి ఫిబ్రవరి 3దాకా అతిపెద్ద టోర్నమెంట్: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** క్షేత్రస్థాయి నుంచి యువతలో నిభిడికృతమైన క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు.మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉంటుంది.రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మన యువత జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు.మన దేశపు తదుపరి క్రీడా చాంపియన్లుగా మన యువత మారాలన్నారు. ఇందుకు ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు.ఇప్పుడే ఆడుదాం ఆంధ్రా వెబ్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తుంది.గ్రామ,మండల,నియోజకవర్గం.జిల్లా,రాష్ట్రస్థాయిల్లో ఇవి ఉంటాయి,యోగా, టెన్నికాయిట్,మారథాన్ వంటి వాటిని కూడా స్ఫూర్తిదా యకంగా నిర్వహిస్తుంది.డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు,175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312, చివరిగా రాష్ట్రస్థాయిలో 250,మొత్తంగా అన్ని స్థా ≫2



అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి సురేష్

### డిసెంబర్‌కు మరో 68 వేల
# టిడ్కో ఇళ్లు
### మంత్రి ఆదిమూలపు సురేష్

**ఒంగోలు, నవంబర్27, ప్రభాతవార్త ప్రతినిధి:** నిర్దేశించిన లక్ష్యం మేరకు టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. ఇప్పటికే 54 ప్రాంతాల్లో 81,474 ఇళ్లను ప్రారంభించి, లబ్దిదారులకు అందజేయటం జరిగిందన్నారు. డిసెంబర్‌నాటికి లక్ష 50 వేల ఇళ్లు ≫2



# లోకేష్ 'యువగళం' మళ్లీ ప్రారంభం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 27, ప్రభాతవార్త:** సంక్షోభాలు, పోరాటాలు టిడిపికి కొత్త కాదని ఎన్టీఆర్ దగ్గర నుండి చంద్రబాబు వరకూ అనేక సంక్షోభాలు చూసామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర సోమవారం పునం ప్రారంభం చేశారు. పొదలాడ నుంచి 10.19 నిమిషాలకి ముహుర్త ంగా ప్రారంభించారు. అక్కడ నుంచి తాటిపాక సెంటర్ చేరుకుని బహిరంగ సభలో ఆయన మాటా్లడుతూ ముందుగా పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు మీరు నన్ను క్షమించాలని ప్రజలను కోరారు. ఒక పక్క యువగళం, మరోపక్క చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారంటీ, మరో పక్క పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర జరుగుతుండగా ఈ కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు బనాయించారని వైఎస్సార్‌సిపి అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్టుపై గ్రామస్థాయి నుండి మొదలు పెట్టి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా చంద్రబాబుకి మద్దతుగా ఉద్యమాలు జరిగాయన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, దేశంలో ఉన్న అనేకమంది నేతలు చంద్రబాబుకి మద్దతు ఇచ్చారని భయం మన బయోడేటాలో లేదని ప్రకటించారు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జనవరి 27న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించానని 400 రోజులు 4000వేల కిలోమీటర్లు పాద ≫2

## బిసి, ఎస్సీ, ఎస్టీలకు
# 50% రాజ్యాంగ పదవులు

### సామాజిక సాధికారత వైఎస్ జగన్ వల్లే జరిగింది
### రాయలసీమలో 8 ఎంపి స్థానాలు ఉంటే 5 ఎస్సీ, బిసిలకే ఇచ్చారు
### తాడిపత్రి బస్సు యాత్రలో మంత్రి ఆలమూరు నాగేశ్వరరావు వెల్లడి



సోమవారం తాడిపత్రిలో జరిగిన సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏలూరులో జరిగిన బిసి డిక్లరేషన్‌లో 50 శాతం రాజ్యాంగ పదవులు బిసిలకే ఇస్తానన్న జగనన్న హామీ మేరకు పదవులు ఇచ్చారని మంత్రులు ఆలూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్‌లు పేర్కొన్నారు. వెస్ఆర్‌సిపి సాధికార సామాజిక బస్సు యాత్రలో భాగంగా తాడిపత్రిలో బస్సు యాత్రను చేపట్టారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రకు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆలమూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్ అనంతపురం, హిందూపురం, బాపట్ల ఎంపిలు తాలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, నందిగామ సురేష్, అనంతపురం, రాయదుర్గం, పెనుకొండ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, శంకర్‌నారాయణ,వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు నదీమ్, రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ చాకలి రంగన్న, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్ సీమపంలోని ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ≫2



# 4 నుంచి పార్లమెంటు
## 2న అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. డిసెంబర్ 4వ తేదీన సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ 2వ తేదీన అఃలపక్ష సమావేశానికి కేంద్రం పిలు పునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహా ≫2



## చంద్రబాబు బెయిలు రద్దుపై
# నేడు 'సుప్రీం'లో విచారణ

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఈ నెల 20వ తేదిన ఇచ్చిన సాధారణ బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై ఈ నెల 28వ తేది మరగళవారం సుప్రీం కోర్టు విచారణ నిర్వహించే అవకాశాలున్నాయి. జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటం నెంబరు 64కింద ఈ కేసు లిస్టు అయింది. స్కిల్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి,ఆ నిధులను తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ఆధారాలు సమర్పించలేదంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు ఏపీ హైకోర్టులో వాదించారు.సీఐడి న్యాయ వాదులు తమ వాదనను విన్పించారు. అయితే ఆరోగ్యకారణాలు,చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని ఏపీ హైకోర్టు చంద్రబాబుకు సాధారణ బెయిల్ ఇచ్చింది.అయితే సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తి మిని ట్రయలహ నిర్వహించడంతో పాటు,వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడంలో పొరబడిందని,అందువలన చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఏపీ సీఐడీ సుప్రీం కోర్టును ఈ నెల 21 ఆశ్రయించింది,మెరిట్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయడం ద్వారా హైకోర్టు తన పరిధిని ఉల్లంఘించిందని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సీఐడీ భారత అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది.ఇదే క్రమంలో చంద్రబాబుకేసుల్లో సుప్రీంకోర్టు ధర్మాసనం క్వాష్ పిటిషన్ అంశంలో తీర్పును ఇప్పటికే రిజర్వు చేసింది.ఈ తీర్పు ఈ నెలాఖరుకు వెలువడే అవకాశం ఉంది.ఎందుకంటే చంద్రబాబు పైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై పిటిషన్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.ఈ లోపుగా క్వాష్ పిటిషన్‌పై తీర్పును వెలువరిస్తామని స్పష్టం చేసింది.

**చంద్రబాబు,కొల్లు రవీంద్రల ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు చేసిన ఏపీ హైకోర్టు**

మద్యం కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు,మాజీ మంత్రి కొల్లు రవీంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిసాయి.తీర్పును ఉన్నత న్యాయస్థానం రిజర్వు చేసింది.ఈ కేసులో తుది తీర్పు వచ్చే వరకు తొందరపాటు చర్యలొద్దని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది.ఈ నెల 23న జరిగిన విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు నాగముత్తు, దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.మద్యం దుకాణాల లైసెన్స్ దారులకు 2015-17సంవత్సరాల్లో ≫2



సోమవారం తిరుమలలోని రంగనాయకుల మండపం వద్ద ప్రధాని మోడీకి వేదాశీర్వచనం చేస్తున్న వేదపండితులు

# నేడు 'సుప్రీం'లో విచారణ

≫ప్రివిలేజ్ ఫీజు విధింపు నిబంధన తొలిగింపునకు ప్రతిపాదించిన ఫైలు అప్పటి సీఎం చంద్రబాబు వద్ద వెళ్ళలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి, కమిషనర్ స్థాయిలో నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఫైలును ఆర్థికశాఖకు పంపక పోవడాన్ని సీఐడీ ఆక్షేపించడం సరికాదని, ఈ విషయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్ణయం తీసుకోవాలన తెలిపారు. అందుకు అప్పటి సీఎం, మంత్రిని బాధ్యులను చేమడం సరికాదన్నారు. పిటిషనర్‌పై దురుద్దేశపూర్వకంగా కేసునమోదు చేసారని, ముందస్తు బెయిల్‌మంజూరు చేయాలని కోరారు. ఈ కేసులో హైకోర్టు నేడు తీర్పును రిజర్వు చేస్తూ తొందరపాటు చర్యలు వద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. గత ప్రభుత్వ హయంలో మద్యం కంపెనీలకు అనుచిత లబ్ది చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణల తో బేవరేజేస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి ఫిర్యాదు ఆధారంగా చంద్రబాబు, కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ కమిషనర్‌పై సీఐడీ కేసు నమోదు చేసింది.

# యువ క్రీడాకారుల కోసం 'ఆడుదాం..ఆంధ్ర'

≫ యిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది. ఈ రోజు సోమవారం నుంచి ఆటలకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది. 15ఏళ్ళకుపైబడిన వారు సచివాలయాలతో పాటు, నిర్దేశిత వెబ్ 1902 నంబరు ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. ఆడుదాం ఆంధ్రా రిజిస్ట్రేషనరులు సందర్భంగానే సీఎం జగన్ వై(ట్విటరు)వేదికగా రాష్ట్ర యువతకు తన సందేశాన్ని ఇచ్చారు. క్రీడలు మనిషికి మధ్య మానవీయ సంబంధాలను వృద్ధి చేయడంతో పాటు, మనం రాష్ట్రానికి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు. మన క్రీడాకారులు బాడ్మింటిన్, హాకీ, అర్చరీ, క్రికెట్, కబడ్డీ, చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ, అంత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును పొందారన్నారు. వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని, దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపు అన్నారు. ఈ క్రీడలకు సంబంధించి స్ఫూర్తిదాయకమైన మస్కట్‌ను మన శాప్ రూపొందించిందనా న్నరు. ఎంపిక చేసిన క్రీడలే కాకుండా ఇతర ఆటల్లో ప్రతిభావంతులను ప్రోత్స హిస్తామన్నారు. ఆడుదాం, ఆంధ్రాలో క్రీడాకారులు తమ పేర్లు విధిగా నమోదు చేసుకోవాలన్నారు. మనం పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి పాఠశాలల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆడుదాం. ఆంధ్రాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ స్మృతివనం

≫జారీ చేసారు. పనులు నిర్దేశించుకున్న గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చరిత్రలో విజయవాడకు ఒక ప్రాధాన్యత ఉంది, అది మరింతగా పెరగాలన్నారు. ఇదే సందర్భంలో కృష్ణలంక ప్రాంతంలో నిర్మించిన రక్షణగోడ పొడవునా 1.2 కిలో మీటర్లు సుందరీకరణ పనులపై పలు ప్రతిపాదనలను సీఎం జగన్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**అంబేద్కర్ స్మృతివనం పనులను పరిశీలించిన మంత్రుల బృందం:** విజయవాడలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతివనం పనులను రాష్ట్రమంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ స్మృతివనం పనులు దాదాపు పూర్తయ్యాయి. నిజానికి నవంబరు26న ఈ విగ్రహా ఆవిష్కరణ జరగాల్సి వుంది. అయితే స్మృతివనంలో సమావేశ ప్రాంగణం, గ్రంథాలయం. చారిత్రక ఘట్టాల చిహ్నాలు పూర్తి స్థాయిలో ఏర్పాటయిన తరువాతనే స్మృతివనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించడంతో ఆ దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. స్మృతివనం నిర్మాణం పనులను పరిశీలించిన తరువాత ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం ప్రపంచ పర్యాటక ప్రదేశంగా మారుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ బీవీ విజయశాంతి, ఎస్‌సీ కమీషన్ సభ్యులు కాశీ పుల్లారావు, దళిత ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ కోఆర్డినేటర్ కేవీ రమణరావు, మేదర సురేష్, కేసీపీ ప్రాజెక్టు సీఎండీ కె. అనిల్‌కుమార్, డైరెక్టర్ వాసుదేవరావు, సీఇ నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్లు కె. కృష్ణ మోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ 'యువగళం' మళ్లీ ప్రారంభం

≫యాత్ర చెయ్యాలని నిర్ణయించుకుని కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభించానన్నారు. అనేక రంగాల వారితో ముఖాముఖీ సమావేశాలు జరిపి టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చానన్నారు. ప్రతీ వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇవ్వడం జరిగిందని పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్రేనని వైసిపికి హెచ్చరించారు. వాలంటీర్లు, నాయకులు, నామీద కేసులు పెట్టారని అయినా యువగళం, ఆగలేదని, స్కిల్ కేసులో ముందు 3వేల కోట్లు అవినీతి అన్నారని ఆ తర్వాత 370 కోట్లే అన్నారని ఇప్పుడు 27 కోట్లు అంటున్నారన్నారు. అవి కూడా పార్టీ అకౌంట్‌లోకి వచ్చాయి అంటున్నారని అవి మా కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుమని లోకేష్ పేర్కొన్నారు. 53 రోజులు చంద్రబాబుని జైల్లో బంధించారని న్యాయానికి సంకెళ్లు వేశారని ఒక్క ఆధారం అయినా చూపించారా అవినీతి జరిగినట్లు రుజువు చెయ్యగలిగారా అని జగన్‌పై దుమ్మెత్తిపోశారు. నాపై కూడా అనేక కేసులు పెట్టారని సిఐడి విచారణకు పిలిచారని ధైర్యంగా వెళాలనని, ఏం పిక్కుంటారో పిక్కోమని చెప్పానన్నారు. తాను తప్పు చేస్తే చంద్రబాబు నన్ను వదిలిపెట్టరని ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నాభార్య బ్రాహ్మణిపై కూడా కేసులని భయపెట్టారన్నారు. ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత నాదని అయినా మన పోరాటం ఆగలేదన్నారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా ఓర్చుకున్నామని జైలర్ ఎవరో తెలుసా చంద్రబాబు మీ తాట తీస్తారు ఇది ఖాయం రాసిపెట్టుకోండంటూ సవాల్ విసిరారు. పేదలకు కట్టిన ఇళ్లు ఎన్నో తెలుసా పూర్తి అవ్వనవి కూడా లెక్కేస్తే 450 కూడా ఉండవు. పేదలకు కట్టే ఇళ్లు చిన్న పిల్లాడు చిటికిన వేలితో తోస్తే పడిపోతాయని ఉద్యోగస్తులను వేధిస్తున్నారని వారంలో సీపీఎస్ రద్దుచేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదని ఆరోపించారు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా అని పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదన్నారు. జీఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యదాతథంగా ఇస్తామన్నారు. బీసీలు పడుతున్న కష్టాలు నేను చూశాను. 26వేల బీసీలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లని ఎద్దేవా చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దుని ఇదేనా దళితులకు ఇచ్చే గౌరవమని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తామని రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ ప్రకటించారు. జిల్లా ప్రజలు చూపించే మమకారం, వెటకారం రెండూ సూపర్ అన్నారు. ఎన్నికల ముందు రాజోలు నియోజకవర్గానికి అనేక హామీలు ఇచ్చిన జగన్మోహనరెడ్డి పట్టించుకోలేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి 5గురు మంత్రులు అయ్యారని కానీ జిల్లాకి చేసింది సున్నా అని ఒక మంత్రి పేషీలో జీతాలు ఇవ్వలేదని పేషీకి తాళం వేశారని ఇంకో మంత్రి ఖజానాకు కన్నం వేస్తే ఉద్యోగం పోయిందని మిగిలిన వాళ్లకు అసలు వారి శాఖ ఏంటో కూడా తెలియదని విమర్శించారు.

```
SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/11/23
DAY - SINGAM SERIES  Dr No:215
1st Prize Rs.100000/- 527263
2nd Prize Rs.7000/- 59726
3rd Prize Rs.3500/-
13017 27563 27986 40187 49783
54602 54753 58242 74033 89035
4th Prize Rs.200/-
1098 1496 2288 3196 5183 5472 6127
6340 8193 8639
5th Prize Rs.100/-
0308 0711 0946 3453 4537 5961 6811
7223 7319 7404
6th Prize Rs.50/-
0034 0745 2063 4410 5955 7028 8273
0081 0765 2323 4524 5978 7087 8486
0110 0786 2450 4549 6043 7155 8616
0155 0811 2457 4666 6170 7290 8712
0166 0984 2601 4700 6334 7538 8930
0209 1089 2715 4852 6400 7890 8951
0294 1338 2755 4980 6421 7916 9283
0346 1342 3382 5002 6500 7926 9797
0360 1404 3502 5202 6568 7951 9898
0378 1493 3545 5341 6621 7960 9915
0398 1569 3569 5390 6723 8059
0451 1574 3592 5451 6739 8067
0518 1767 4333 5679 6806 8124
0579 1953 4395 5748 6823 8231
0663 2032 4409 5849 6864 8263

DAY - KUIL SERIES  Dr No:215
1st Prize Rs.100000/- 651138
2nd Prize Rs.7000/- 73976
3rd Prize Rs.3500/-
00898 02570 17407 36854 46305
58086 66259 66554 81214 94309
4th Prize Rs.200/-
1506 1739 2380 4239 5085 6831 9740
9805 9830 9887
5th Prize Rs.100/-
0962 2103 2150 4829 5851 5865 6186
7347 8352 8847
6th Prize Rs.50/-
0024 1863 3118 4352 5591 7415 8839
0042 1865 3124 4376 5817 7416 8864
0222 1976 3172 4538 5844 7582 8954
0257 2135 3236 4572 5888 7759 8995
0295 2289 3331 4613 6075 7965 9118
0343 2329 3399 4704 6276 8007 9233
0733 2527 3415 4726 6605 8062 9404
1093 2594 3489 4859 6619 8104 9628
1288 2689 3506 4882 6629 8145 9899
1313 2744 3511 5098 6642 8174 9917
1455 2749 3717 5124 6946 8212
1540 2880 3757 5185 7110 8271
1560 2888 3818 5285 7192 8370
1736 2927 4145 5452 7292 8415
1850 3062 4314 5582 7397 8456

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/11/23
DAY - ROSA SERIES  Dr No:215
1st Prize Rs.100000/- 841390
2nd Prize Rs.7000/- 36079
3rd Prize Rs.3500/-
00508 04882 11037 13116 16210
21113 24307 46911 65442 86757
4th Prize Rs.200/-
3020 3936 3976 4456 5479 5610 6168
6600 7693 8565
5th Prize Rs.100/-
0038 1945 2810 3553 5216 5831 6328
6916 7160 7456
6th Prize Rs.50/-
0009 1648 2703 4375 5749 7167 8489
0120 1686 2963 4461 5794 7351 8677
0162 1730 3295 4488 5796 7374 8751
0236 1775 3310 4732 6094 7447 8955
0311 1883 3348 4908 6098 7478 9109
0525 1933 3467 4999 6113 7728 9450
0951 2032 3567 5042 6115 7811 9456
1128 2036 3702 5090 6202 8015 9523
1152 2099 3767 5104 6323 8093 9568
1264 2162 3988 5187 6347 8178 9769
1271 2460 4002 5240 6423 8259
1301 2498 4010 5441 6476 8352
1421 2629 4082 5519 6543 8409
1467 2665 4087 5742 6763 8440
1596 2674 4157 5744 6867 8444

DAY - DEAR SERIES  Dr No:215
1st Prize Rs.100000/- 972625
2nd Prize Rs.7000/- 48436
3rd Prize Rs.3500/-
08970 11105 13267 15370 27894
47536 47754 55673 60088 90487
4th Prize Rs.200/-
0410 0993 2045 3880 4647 5690 6381
7720 7849 8757
5th Prize Rs.100/-
1528 1766 2519 3014 3946 3988 5698
5702 7270 7663
6th Prize Rs.50/-
0060 1618 2655 4730 5786 7295 8885
0111 1648 2667 5228 5903 7306 8926
0118 1703 3099 5232 6026 7463 9173
0136 1876 3442 5287 6093 7511 9278
0142 2014 3572 5294 6195 7709 9503
0185 2128 3643 5353 6332 7816 9514
0397 2171 3743 5413 6506 7828 9540
0522 2190 3812 5561 6515 7880 9543
0671 2232 3845 5629 6550 8129 9705
0912 2330 3999 5641 6688 8166 9993
0965 2344 4013 5716 6701 8352
0969 2441 4310 5746 6953 8597
1248 2443 4522 5755 7152 8600
1300 2603 4595 5759 7195 8606
1522 2645 4660 5765 7274 8822

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/11/23
DAY - THANGAM SERIES  Dr No:215
1st Prize Rs.100000/- 216649
2nd Prize Rs.7000/- 81628
3rd Prize Rs.3500/-
00906 10778 12089 23122 28516
32064 67485 68179 79924 80910
4th Prize Rs.200/-
1401 3256 4941 5135 6054 6279 6582
6966 7443 8051
5th Prize Rs.100/-
1092 1204 1266 2158 2405 4150 4905
5130 5390 6884
6th Prize Rs.50/-
0029 1723 3606 5359 6625 7692 8984
0189 1872 3884 5415 6676 7729 9018
0369 1878 4012 5464 6772 7766 9041
0459 1972 4134 5510 6801 7801 9259
0612 2027 4314 5758 6862 8067 9268
0689 2093 4573 5881 7046 8138 9337
0791 2130 4666 5945 7073 8148 9398
1005 2500 4700 6107 7154 8183 9454
1184 2634 4779 6238 7155 8235 9497
1371 2807 4933 6268 7383 8388 9705
1374 2895 4985 6301 7420 8685
1391 3114 4996 6307 7428 8710
1550 3155 5046 6510 7453 8875
1636 3257 5054 6538 7467 8921
1658 3457 5121 6562 7505 8947

DAY - VAIRAM SERIES  Dr No:74
1st Prize Rs.50000/- 768251
2nd Prize Rs.7000/- 65789
3rd Prize Rs.3500/-
00091 14331 14990 31211 48514
50206 56027 70744 80300 84519
4th Prize Rs.200/-
0190 2521 2817 3672 5463 6997 7534
9230 9621 9763
5th Prize Rs.100/-
0317 1627 1642 2728 3796 3964 7053
8139 8367 9475
6th Prize Rs.50/-
0120 1051 2435 4185 5404 7302 9013
0196 1096 2522 4227 5412 7328 9161
0221 1100 2580 4319 5713 7480 9170
0276 1107 2684 4326 5830 7557 9231
0298 1138 2938 4334 5999 7686 9268
0382 1348 3042 4418 6183 7700 9500
0479 1531 3112 4421 6311 7962 9593
0488 1534 3134 4426 6482 8104 9651
0588 1574 3416 4595 6533 8186 9708
0677 1591 3425 4755 6608 8372 9941
0735 1727 3431 4765 6674 8416
0845 1986 3475 4796 6722 8419
0857 2303 3570 5200 7198 8528
0944 2360 3716 5267 7269 8566
0988 2398 3918 5351 7281 8992

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/11/23
DAY - NALLANERAM SERIES  Dr No:215
1st Prize Rs.50000/- 526145
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
00814 02432 13098 17554 18510
20848 27349 35806 41460 98689
4th Prize Rs.200/-
0393 0758 1054 1479 3453 4112 6338
7867 9247 9573
5th Prize Rs.100/-
1916 1924 2000 3216 3320 4157 4889
5570 6357 9081
6th Prize Rs.50/-
0038 1811 3621 4999 6879 7967 8948
0200 1910 3718 5088 6920 8068 9129
0205 1956 3766 5165 6962 8143 9219
0305 1992 3870 5184 7068 8177 9382
0506 2001 3874 5457 7072 8212 9471
0509 2490 4225 5508 7193 8245 9474
0604 2631 4230 5611 7239 8403 9500
0720 2632 4349 5689 7305 8462 9534
0749 2758 4380 5814 7376 8463 9854
0908 2946 4412 6029 7441 8489 9863
0978 3118 4423 6159 7688 8560
1067 3250 4482 6295 7732 8602
1746 3280 4549 6482 7791 8658
1774 3292 4717 6663 7932 8896
1804 3525 4834 6706 7942 8943

DAY - MANI SERIES  Dr No:74
1st Prize Rs.50000/- 965550
2nd Prize Rs.7000/- 85596
3rd Prize Rs.3500/-
12756 49313 59511 61503 70994
80859 86520 89636 91274 96073
4th Prize Rs.200/-
0557 0708 3323 3375 3938 4883 6566
8292 8470 8957
5th Prize Rs.100/-
0881 2182 3657 5994 6917 7175 7824
7854 9243 9877
6th Prize Rs.50/-
0000 1087 2814 4010 5661 7978 9046
0060 1104 2870 4059 5701 8004 9103
0099 1189 3000 4204 5918 8105 9179
0100 1413 3055 4388 6132 8155 9197
0108 1416 3066 4672 6180 8203 9207
0122 1431 3093 4740 6342 8224 9229
0176 1485 3163 4772 6824 8322 9323
0186 1487 3272 4846 6947 8351 9447
0189 1641 3355 4854 7034 8403 9553
0222 1800 3518 4936 7348 8510 9781
0296 1889 3575 5000 7390 8568
0401 2197 3703 5024 7693 8683
0629 2206 3806 5386 7768 8905
0742 2713 3967 5569 7835 8955
0940 2743 3978 5577 7913 8994

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/11/23
DAY - KUMARAN SERIES  Dr No:215
1st Prize Rs.50000/- 955717
2nd Prize Rs.7000/- 46264
3rd Prize Rs.3500/-
00629 04119 05100 16727 24713
54554 67780 74935 85201 88983
4th Prize Rs.200/-
1927 2002 2106 2959 4606 5217 5537
8009 9817 9873
5th Prize Rs.100/-
1680 1790 1849 3260 3974 4843 5652
9013 9758 9959
6th Prize Rs.50/-
0142 2130 3759 5331 6920 7954 9259
0176 2169 3813 5340 7066 7998 9397
0407 2176 4030 5399 7079 8253 9446
0415 2185 4149 5410 7101 8476 9492
0786 2314 4287 5416 7208 8628 9497
0897 2362 4293 5523 7238 8680 9616
1025 2376 4324 6045 7367 8684 9678
1031 2510 4359 6096 7369 8761 9942
1232 2627 4377 6132 7410 8812 9960
1336 3007 4398 6191 7450 8973 9995
1414 3017 4416 6218 7484 9063
1460 3126 4418 6330 7526 9102
1807 3145 4614 6338 7680 9116
1959 3186 4891 6674 7755 9185
2036 3347 5218 6771 7787 9235

DAY - VISHNU SERIES  Dr No:215
1st Prize Rs.50000/- 836633
2nd Prize Rs.7000/- 52305
3rd Prize Rs.3500/-
14438 26303 28244 32629 36336
39832 43442 60986 66519 73192
4th Prize Rs.200/-
0462 1937 3863 4473 6822 7545 8022
8114 8846 9359
5th Prize Rs.100/-
0180 0408 1179 1809 6028 8193 8312
8879 9757 9992
6th Prize Rs.50/-
0007 1806 3038 4601 6268 7764 9197
0148 1928 3146 4624 6329 7910 9198
0528 1943 3219 4876 6355 7944 9278
0839 1962 3282 4886 6478 8202 9316
0993 2019 3396 5029 6578 8252 9550
1087 2066 3488 5089 6594 8335 9595
1195 2170 3553 5471 6763 8427 9735
1241 2292 3875 5704 6871 8689 9834
1296 2363 3879 5820 6901 8750 9889
1458 2657 3910 5876 6963 8850 9929
1461 2799 4026 5986 7250 8853
1504 2838 4037 5997 7292 8954
1607 2886 4276 6008 7474 8981
1651 2933 4298 6038 7704 9004
1767 3003 4427 6070 7708 9157

SWARNALAXMI LION  PEARL MONDAY
DrawDate on:27/11/23
DAY - SWARNALAXMI SERIES  Dr No:215
1st Prize Rs.50000/- 258433
2nd Prize Rs.7000/- 82105
3rd Prize Rs.3500/-
14233 25303 36616 47730 58821
69941 71714 82547 82962 93169
4th Prize Rs.200/-
2026 3436 3644 6159 6920 7950 8223
8353 8550 9562
5th Prize Rs.100/-
0349 1154 3322 3359 4489 5155 6081
7576 7913 8904
6th Prize Rs.50/-
0032 1475 3251 4963 6138 7452 9102
0063 1650 3646 5039 6341 7599 9138
0171 1782 3671 5074 6343 7771 9177
0193 1866 3676 5133 6365 7806 9307
0224 1918 3685 5316 6527 8153 9379
0460 2046 3739 5370 6623 8197 9458
0499 2283 4024 5468 6886 8309 9486
0622 2605 4057 5477 6974 8352 9620
0695 2629 4280 5508 6984 8459 9793
0790 2633 4384 5625 7105 8523 9886
0856 2668 4435 5858 7200 8544
1091 2757 4440 5908 7249 8571
1110 2797 4543 5921 7265 8676
1198 2983 4679 6024 7349 8678
1290 3153 4826 6048 7387 8975

DAY - LION SERIES  Dr No:74
1st Prize Rs.50000/- 946707
2nd Prize Rs.7000/- 68970
3rd Prize Rs.3500/-
13834 24419 35217 46131 57253
68652 79338 81236 92389 92983
4th Prize Rs.200/-
0425 1785 1879 2343 2999 4330 6268
9018 9596 9701
5th Prize Rs.100/-
0020 0980 2189 3174 3428 4367 5119
7161 7344 9961
6th Prize Rs.50/-
0280 2140 3822 4851 6190 7058 9295
0359 2144 3832 4884 6240 7251 9340
0483 2206 3940 4993 6417 7444 9349
0807 2523 3985 5026 6465 7571 9359
0879 2641 3993 5059 6500 8125 9449
0880 2657 4031 5204 6618 8180 9513
1128 2751 4040 5308 6661 8181 9524
1139 2793 4053 5477 6666 8283 9777
1238 2896 4078 5513 6755 8301 9917
1360 3198 4120 5711 6780 8660 9998
1412 3382 4149 5761 6839 8806
1575 3611 4645 5860 6899 8817
1656 3659 4742 5864 6941 8838
1697 3706 4774 6095 6952 8953
1831 3780 4783 6109 7024 9271
```



తాడిపత్రి బస్సుయాత్రకు హాజరైన జనసందోహం

# 50% రాజ్యాంగ పదవులు

≫మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీ ఉగ్రామలింగేశ్వర స్వామి ఆలయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస ఆర్‌సిపి కార్యాలయం వద్ద నుంచి సామాజిక బస్సు యాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి నుంచి సాయిప్రతాప్‌రెడ్డిలో పాదయాత్రతో సుమారు 2వేల మంది కార్యకర్తలు కలిసి వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసి బస్సు యాత్ర సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముఖ్య అతిథులందరూ బస్సు యాత్రలో బయల్దేరి సిద్ది భాష దర్గా వద్దకు వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పెద్దారెడ్డి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ దర్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ గజమాలవేసి ముఖ్య అతిథులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఏలూరు బిసి డిక్లరేషన్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. యాదవ కులానికి గుర్తింపు ఇచ్చిన లుగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎమ్మెల్సీలు ఇచ్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు బిసిలను రాజ్య సభకు పంపలేదన్నారు. చంద్రబాబు సిద్ధాంతం దాచుకో..దోచుకో అన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో సామాజిక సాధికారత అంటే ఏంటో జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించా రన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంగ్లీష్‌లో మాట్లాడుతుంటే ప్రపంచమంతా ఏపి వైపు చూస్తోందని వారిని చూసి చంద్రబాబు సిగ్గుపడాలన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ, బిసిలు ఎలాంటి రాజకీయ కుటుంబం నుంచి రాక పోయినప్పటికీ తమ పార్టీలో సీట్లు ఇచ్చి గెలిపించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరి వద్దకు నేరుగా వెళ్తున్నాయన్నారు. తాడిపత్రిలో జెసి సోదరులు బిసి, ఎస్సీ, ఎస్టీలు అంటే తక్కువ చూపు చూసేవారని కురవ కులంలో పుట్టిన తనకు రాజకీయ అనుభవం లేకపోయినా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిపించి మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్‌సిపి పార్టీకి ఓట్లు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, ఎంపి తలారి రంగయ్యలు మాట్లాడుతూ రావాలి జగన్ కావాలి జగన్ అనే నినాదంతో ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్మన్ స్థానాన్ని సంవత్సరానికి ఒకరికి కేటాయిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించి హామీని తుంగలో తొక్కారన్నారు. ఎన్నికల సమయంలో యాక్టింగ్ చేసుకుంటూ సేవ్ తాడిపత్రి అని కన్నీరు కారుస్తూ ప్రజల వద్దకు వెళ్లి వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన టిడిపి నాయకులందరిని తీసుకొని ఒక చోట సమావేశపరిచి తాము పార్టీ మారమని ముస్లింలచే ఖురాన్, క్రైస్తవులచే బైబిల్, హిందువులచే భగవద్గీతపై ప్రమాణం చేయించి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారన్నారు. మీరు ఎవరైనా చైర్మన్ అయితే ఎమ్మెల్యే భయపెట్టి పదవి నుంచి దించేస్తారని కౌన్సిలర్లకు చెప్పి తానే మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారన్నారు.

## మరో 68 వేల టిడ్కో ఇళ్లు

≫అందించటం లక్ష్యం అని తెలిపారు. అందులో భాగంగా మరో 68,526 ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు అందించటం జరుగుతుందన్నారు.. ఈమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ప్రస్తుతం 24వేల ఇళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించటంతో వెంటనే ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.. లబ్దిదారులకు ఇళ్లు అప్పగించే చోట్ల రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ వంటి ఇతర అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.. సమావేశంలో టిడ్కో ఎండి సిహెచ్. శ్రీధర్, సిఇ మరియన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి చెల్లుబోయిన వేణుకు అస్వస్థత

**విజయవాడ, నవంబరు27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన నేడు రామచంద్రాపురం నుంచి తిరుపతి వెళ్తున్నారు. మంగళగిరి సమీపంలో ఉన్నట్లుండి ఛాతీ భాగంలో నొప్పి అన్పించడంతో వెంటనే ఆయనను విజయవాడ జీజీహెచ్‌కు తీసుకుని వెళ్ళారు. అక్కడ ఆయన వైద్యుల చికిత్స అందించడంతో తెరుకున్నారు. ఆయన హృద్రోగ సమస్యతో ఇబ్బందిపడలేదని, జీర్ణసంబంధ సమస్య కారణంగా ఇబ్బంది పడ్డారని జీజీహెచ్ వర్గాలు తెలిపాయి. అయితే ఆయనను మెరుగైన చికిత్స కోసం బంధువులు విజయవాడ శివారు మణిపాల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. ఆస్పత్రిలో ఆయన ఐసియులో ఉంచి 24గంటలు పరిశీలించాలని వైద్యులు సూచించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేసారు.

పరిస్థితిని బట్టి ఆయనను మంగళవారం





సాయంత్రం గాని, బుధవారం ఉదయంగాని డిశ్చార్జి చేస్తారు. ఇక ఆయనకు గుండెనొప్పి సమస్య రాలేదని ఆయన కుమారుడు చెల్లుబోయిన నరేన్ తెలిపారు.

# 4 నుంచి పార్లమెంటు

≫ రాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాధారణంగా పార్లమెంట్ సమావేశాలకు ఒకరోజు ముందు అఖిల పక్ష సమావేశం జరుగుతుంది. అయితే ఈ సారి డిసెంబర్ 3వ తేదీన అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలకు రెండు రోజుల ముందు అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించారు. తృణమూల్ ఎంపి మహువా మొయిత్రాపై క్యాష్ ఫర్ క్వారీ ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదికను కూడా ఈ సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్యానెల్ సిఫార్సు చేసిన బహిష్కరణ అమలులోకి రాకముందే సభ నివేదికను ఆమోదించాల్సి ఉంటుంది. డిసెంబర్ 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో కీక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఐపిసి, సిఆర్‌పిసి ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదేవిధంగా పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనుంది. వాస్తవానికి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రతి యేడాది నవంబర్ మూడో వారంలో ప్రారంభమై క్రిస్మస్ పండుగకు ముందు ముగుస్తాయి. కానీ ఈ సారి అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది. ఎప్పటిలాగే క్రిస్మస్ పండుగకు ముందు సెషన్ ముగియనుంది.

## వారం - వర్జ్యం

తేది : 28-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి మ.2.05, రోహిణి మ.1.31,
వ.రా.7.13-8.51, దు.ఉ.8.33-9.18
2) రా.10.38-11.29
శుభసమయం ఉ.7.00-7.45, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనులపట్ల మీ శ్రద్ధ తగ్గినట్లు అనిపిస్తుంది. అయినప్పటికీ అదృష్టం అండగా నిలుస్తుంది. వస్తులాభం.

**వృషభం:** ఇతరులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కోర్టు వ్యవహారాలలో అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం:** అనుకూలమైన ఓ సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపును పోరాడి తెచ్చుకుంటారు. ఆశించిన సెలవులు మంజూరవుతాయి.

**కన్య:** ఆదాయ మార్గాలు వృద్ధి చేసుకునే విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. దైవ దర్శనం.

**తుల:** వృత్తి వ్యాపారాభివృద్ధికి దోహద పడే ప్రణాళికలను అమలు పరుస్తారు.

**వృశ్చికం:** మధ్యవర్తిత్వాలు లాభించవు. సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**ధనుస్సు:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభ సూచన. ఒప్పందాలు లాభిస్తాయి.

**మకరం:** నూతన గృహం కొనుగోలు యత్నాలు దాదాపు పూర్తవుతాయి.

**కుంభం:** శాస్త్రసాంకేతిక విషయాలపైన ఆసక్తిని చూపుతారు.

**మీనం:** నేడు జరిపే విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు అనుకూలఫలితాలను ఇస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర

## - వర్షంలోను శివయ్య దర్శనానికి నిరీక్షణ



**శ్రీకాళహస్తి, నవంబర్ 27 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఓవైపు కార్తీకమాసం వరుస సెలవులతో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి నుంచి పట్టణంలో వర్షం కురుస్తుండడంతోపాటు సోమవారం ఓమోస్తారు వర్షం పడడంతో ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్ల దర్శనానికి తండోపతండాలుగా జనం విచ్చేశారు. దీంతోఆలయం భక్తులతో కిక్కిరిసింది. ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కదలి వచ్చారు. నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన ఆలయం కార్తీకమాసంతో ప్రతిరోజు భక్తులతో కళ కళ లాడుతుంది, అధికారికంగా అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శించుకున్నారు. ఆలయంలో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, ఎఇఓ సతీష్‌మాలిక్‌లు ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశించటంతో ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడు పోయాయి. ఓవైపు కార్తీక మాసం కావడంతో సోమవారం దీపాలు వెలిగించేందుకు భక్తులు స్థానికంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి రావడంతో దీపాల వెలిగింపుకు దేవస్థానం ఓ ప్రత్యేకషెడ్డును ఏర్పాటు చేయడంతో దీపాలు వెలిగించే మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా చేశారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ కొత్తగా వచ్చిన ఇఓ రామారావు భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే ఆదివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామన్య భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. ఆదివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు. కనీసం టీ కూడా దొరకని స్థితి. ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.


**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప సదుపాయాలే కల్పించకపోవడం శోచనీయం.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వారం - దాతలకు మహాలఘుదర్శనం

### - డిసెంబర్ 21నుండి 24వతేదీవరకు, 30నుండి జనవరి 1వరకు గదులు ఇవ్వరు

**తిరుమల, నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి డిసెంబర్ 23వతేదీ నుండి పదిరోజులుపాటు భక్తులను అనుమతినివ్వనున్నారు. ఈ సమయంలో టిటిడికి పలు ట్రస్టులు, పథకాలకు విరాళాలిచ్చిన దాతలకు కల్పించే సౌకర్యాలను కుదించారు. డిసెంబర్ 23వతేదీ ,24తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలకు ముందు 21వతేదీ నుండి 24వరకు, తిరిగి డిసెంబర్ 30,2024 జనవరి 1వతేదీల్లో దాతలకు, వారి సిఫార్సులతో వచ్చేవారికి గదులు కేటాయించరు. మిగతా రోజుల్లో దాతలు యధావిధిగా గదులు బుక్‌చేసుకోవచ్చని టిటిడి తెలిపింది. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్‌చేసుకున్న దాతలను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతినిస్తారు. దాతలందరికీ జయవిజయుల వద్దనుండి మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేయిస్తారు.



# మేకిన్ ఇండియా నుండి మేక్‌ఫర్ ద వరల్డ్ స్థాయికి భారత్ : డాక్టర్ సతీష్‌రెడ్డి

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 27, ప్రభాతవార్త :** మన దేశం మేకిన్ ఇండియా నుండి మేక్‌ఫర్‌ధవరల్డ్ స్థాయికి చేరటానికి ఎంతో దూరంలేదని కేంద్రరక్షణశాఖ శాస్త్రసాంకేతిక సలహాదారు, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్‌శాఖ, మాలక్ష్మిగ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ దిశగా రక్షణ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి అనేఅంశంపై యార్లగడ్డ శ్రీరాములు 20వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమం సోమవారం ఉదయం విజయవాడలోని ఒప్రయివేటు హోటల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పరిశోధనసంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమల సహకాంతో రక్షణరంగంలో ఆత్మనిర్భర్ భారత్ సాధ్యమేనని వివరించారు. జాతీయభద్రతకు అవసరమైన రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఆత్మనిర్భర్ స్వావలంబన అత్యంత కీలకమైందని, రక్షణపరిశోధన, అభివృద్ధిసంస్థ(డిఆర్‌డిఓ) ఈక్రమంలో ప్రధానపాత్ర పోషిస్తుందన్నారు. క్షిపణులు, అధునాతన రక్షణ సాంకేతికతలను అందిపుచ్చుకోవటంలో భారతదేశం ఎన్నో విజయాలను సాధించిందన్నారు. అంతర్జాతీయ రక్షణ విపణిలో మన దేశం ముఖ్యమైనశక్తిగా ఎదగటానికి నిరంతరం పరిశోధన, అభివృద్ధి అత్యావశ్యకమన్నారు. మిషన్‌శక్తి విజయం సామూహిక బలానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు రక్షణ పరిశోధన రంగం ప్రత్యేక చేయూత నిస్తుందని తెలిపారు. అభివృద్ధి ఉత్పత్తి భాగస్వాములుగా దేశవ్యాప్తంగా 107సంస్థలకు 90



శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సతీష్‌రెడ్డి తదితరులు

రకాల ఉత్పత్తులలో సాంకేతికతను బదలాయిస్తున్నా మని వివరించారు. దేశంలోని 15 అత్యున్నత విద్యాసంస్థలతో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ పేరిట డిఆర్‌డిఓ భాగస్వామ్య ఒప్పందం చేసుకుందని చెప్పారు. రక్షణ పరిశోధన ఫలితాలు కేవలం ఆరంగానికే పరిమితం కాలేదని వ్యవసాయం, మౌళిక సదుపాయాలు ఆరోగ్యరంగంలలో కూడా ఇవి ప్రధాన భూమికను పోషిస్తున్నాయని వివరించారు.

# కార్తీక పున్నమి శోభ, శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



కృష్ణానది తీరం కార్తీక దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

**విజయవాడ, నవంబరు27, ప్రభాతవార్తప్రతినిధి:** కార్తిక పౌర్ణమి(మిగులు), సోమవారం కావడంతో ఏపీలోని శైవక్షేత్రాల్లో శివనామ స్మరణ మారుమ్రోగింది. నది తీరాల్లోను వేకువ జాము నుంచే దీప శోభ కన్పించింది. కొబ్బరి దొప్పల్లో తైలదీపాలను మహిళా భక్తులు నదుల్లో వదిలిపెట్టారు. నదీమ తల్లికి పూజలు చేసారు. తీరాల్లో కొందరు భక్తులు పురోహితుల సహకారంతో దీపార్చనలు, ప్రత్యేమక పూజలు చేసారు. కొన్ని ప్రాంతాల్లో తమ, తమ నమ్మకాలను అనుసరించి పలువురు భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సైకత శివలింగ అర్చనలు నిర్వహించారు. విజయవాడ నగరంలో కృష్ణానదిలోకి వివిధ ఘాట్‌ల వద్ద పలువురు పుణ్యస్నానాలు, దీపారాధనలు చేసారు. అనంతరం శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వారిని దర్శించి పూజలు చచేసారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షరామం, భీమవరంలో శైవాలయాల్లో భక్తులు పొటేత్తారు. రాజమండ్రి తదితర ప్రాంతాల్లో భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసారు. దైవదర్శనం చేసుకునా న్నరు. రాష్ట్రం మంతటా వేకువ జాము నుంచే శివాలయాల్లో భక్తులు శివలింగాకృతిలోను, వివిధరీతుల్లో ప్రమీదలు అమర్చి, దీపారార్చనలు చేసారు. కొన్ని దేవాలయాల్లో ఈ రాత్రికి జ్వాలా తోరణాలు ఏర్పాటు చేసారు. పలు దేవాలయాల్లో కార్తీక పున్నమి. సోమవారాలను పురస్కరించుకుని కోటి లింగార్చనలు చేసారు.

పొన్నూరు, ముక్త్యాల, కాకాని తదితర శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కర్నూలు, నంద్యాల, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో శైవక్షేత్రాలు భక్తులతో సందడిగా కన్పించాయి. కాకినాడ జిల్లా అన్నవరంలో కార్తీక పున్నమి సందర్భంగా భక్తులు విశేషంగా తరలివచ్చారు.

ఆయా ప్రాంతాల్లోని వైష్ణవాలయాల్లోను కార్తిక పున్నమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి.

# ఎసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడిగ్రండేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమరాయణ ంపేటకు చెందిన బుద్ధ జయ ఆదినారాయణ అనే రైతుకు పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చేందుకు కిర్లంపూడి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వో వై. లక్ష్మీదేవి రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ రైతు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య నేతృత్వంలో పాలెం గ్రామంలో రైతు వద్ద నుండి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా దాడి చేసి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, విఆర్వో వై. లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి అడిషనల్ ఎస్పి సౌజన్య మాట్లాడుతూ సోమరాయణం పేటకు చెందిన రైతు స్పందనకు ఫిర్యాదు చేయడంతో ముందుగా వేసిన పథకం ప్రకారం రైతుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రూ. 23వేలు రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా దాడి చేసి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, విఆర్వో



వై. లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరినైనా లంచం అడిగితే రాజమండ్రిలో ఏసిబి కార్యాలయంలో సంప్రదించవచ్చునని, లేని పక్షంలో స్పందనలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. లంచం తీసుకున్నా, లంచం అడిగి లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మృత్యుంజయునికి ప్రత్యేక అభిషేకాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి



ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**3వేలకు పైగా రాహుకేతు పూజలు-విశేష సంఖ్యలో అభిషేకాలు..** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు, అభిషేకాలు జరిగాయి. సుమారు 30వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, ఆలయ ఇఓ కెఎస్. రామారావులు పర్యవేక్షించారు. ఆలయంలో రుద్రహోమం 3, నిత్యకళ్యాణం 8, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం 72, సుప్రభాతసేవ 28, చండీహోమం 9, శనీశ్వరస్వామి అభిషేకాలు 10, అర్చనలు 126, అక్షరాభ్యాసాలు 1, స్వామిఅమ్మవార్ల అభిషేకాలు 281, మృత్యుంజయస్వామి అభిషేకాలు 4, ఆశీర్వాదం 1, గోపూజ 47 మంది జరిపించుకోగా, రాహుకేతు పూజలను పరిశీలిస్తే రూ. 500లు రాహుకేతు పూజలు 2460, రూ. 750 పూజలు 923, రూ. 1,500పూజలు 286, రూ. 2500పూజలు 190, రూ. 5వేల పూజలు 63 జరిగనట్లు అధికారులు వివరించారు. ఇక ప్రసాదాలు లడ్డు, వడ, పులిహోర, జిలేబి, పెద్దలడ్డులు కలపి మొత్తం 36,475కొనుగోలు చేయగా, శీఘ్రదర్శనం 2664మంది, ప్రత్యేకదర్శనం 3024మంది దర్శించుకున్నారు. కేశఖండన కర్ణభూషణాలు 106 జరినట్లు దేవస్థానం ప్రకటించింది.

# అభివృద్ధే జగన్ ప్రభుత్వ పరమావధి

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అద్వితీయంగా నిర్వహించటమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలన కొనసాగుతోందని ఈక్రమంలో కోట్లాది రూపాయల నిధులతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తెలిపారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. 31వ వార్డులో రూ. 75 లక్షలతో నిర్మించబోవు కమ్యూనిటీ భవనం, జాతీయ రహదారిపక్కన రూ. 35 లక్షలతో నిర్మించనున్న మినీపార్కు, 150 అడుగుల ఎత్తున జాతీయ జెండా స్థూప నిర్మాణ పనులను ఆయన మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి పరిశీలించారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి మరొక కొత్త హంగు రాబోతోందని రూ. 12 లక్షలతో వాటర్ ఫౌంటేన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ వారు ఓటర్ల పరిశీలన పేరుతో ప్రజల వ్యక్తిగత సమాచార వివరాలను చట్టవిరుద్ధంగా సేకరిస్తున్నారని వైఎస్‌ఆర్‌సిపి నాయకులు జగ్గయ్యపేట తహసీల్దార్ మన్నే సూర్యారావుకు సోమవారం ఫిర్యాదుచేశారు.

# యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పునః ప్రారంభించిన యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కూడా పాల్గొన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజోలు వద్ద కొనసాగుతున్న పాదయాత్రలో కొన్ని కిలోమీటర్లు తాతయ్య పాదయాత్రచేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంతకాలం వంచన, మోసాలు, అవినీతి, అక్రమ పనులకు ఆలవాలంగావున్న ఆంధ్రప్రదేశ్‌కు రాబోవు రోజుల్లో మంచి జరుగాలంటే భవిష్యత్తుకు గ్యారెంటీ కావాలంటే, మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించాలంటే నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. పాదయాత్రలో తాతయ్యతోపాటు మున్సిపల్ కౌన్సిలర్ స్రేపేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, టిడిపి నాయకులు గెల్లా వైకుంఠేశ్వరరావు, కావేటి కోటి పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వాలంటీర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారని విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు సోమవారం జగ్గయ్యపేట తహసీల్దార్ మన్నే సూర్యారావుకు వినతిపత్రం సమర్పించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో వాలంటీర్లు ప్రజల్ని భయపెడుతూ, బ్లాక్‌మెయిల్ చేస్తూ అమ్మఒడి, పింఛన్లు, ఆసరా వంటి పథకాలు రావాలంటే సహకరించాలని బలవంతపెడుతూ వేలిముద్రలు స్వీకరించటంతోపాటు ఓటిపి కూడా చూస్తారన్నారు.

# భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 27, ప్రభాతవార్త** కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా బెజవాడ దుర్గమ్మ ఆలయం వద్ద భక్తులు సోమవారం పెద్ద ఎత్తున తరలివచ్చి గిరి ప్రదక్షణలు చేశారు. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకిలో వేంచేపు చేసి ఆలయ పాత గాలిగోపురం వద్ద వేంచేసి యున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి గిరి ప్రదక్షిణను భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ప్రారంభించారు. వేదమంత్రాల పఠనం, దుర్గమ్మ నామస్మరణలతో కుమ్మరిపాలెం మీదుగా నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి, ఘాట్‌రోడ్డుల మీదుగా తరలి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్టు మెంబర్‌లు, ఇంజనీరింగ్ అధికారులు, ఎఇఓ పి చంద్రశేఖర్, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రదక్షిణలో ఆద్యంతం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లకు అడుగడుగునా టెంకాయలు, హారతులు సమర్పించి మొక్కుకున్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపి:** దుర్గమ్మను సోమవారం మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి ఛైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా. జి. సతీష్‌రెడ్డి రాష్ట్ర మంత్రి రోజా దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనం చేసుకున్న ఆయనకు వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం,



అలంకృతులైన మల్లేశ్వర స్వామివార్లు

శేషవస్త్రం, మెమెంటోలను అధికారులు అందజేశారు.

**- తిథి ద్వయం పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో కార్తీక పౌర్ణమి మిగులు తిథి సందర్భంగా భక్తుల సందడి పెరిగింది. భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర భంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను సోమవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు.

ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు. 500 లు, నెలకు రు. 5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు. 50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.

అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**- మధురంగా సాగిన శివ లీలామృత ప్రవచనాలు:** దుర్గమ్మ ఆలయంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు డా చింతా వెంకట శివరామకృష్ణ కుమార్ ప్రవచించిన శివ లీలామృతం భక్తులను భక్తి తన్మయత్వంలో ఓలలాడించింది.

# శ్రీగురుధామ్‌లో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్‌లో విశేషమైన కార్యక్రమాలు సంప్రదాయసిద్ధంగా వైభవంగా జరిగాయి. సోమవారం ఉదయం అభిషేకాది అర్చనలు, ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, డాక్టర్ అబ్దుల్ కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన జ్వాలా తోరణ ప్రవేశం, మీనాక్షి-సుందరేశ్వరుల కళ్యాణ వేడుక కార్యక్రమాలు పండు వెన్నెల్లో అద్వితీయంగా జరిగింది. గెంటేల ఆనంద శంకర-వెంకట హర్షిత పీటలపై ఆశీనులై కళ్యాణ వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీక దీపోత్సవం, క్షీరామృతపాన కార్యక్రమాలను భక్తులు నిర్వర్తించి సద్గురు మూర్తిని దర్శించుకున్నారు. వెంకటరమణ భక్తులకు కార్తీక పౌర్ణమి సందేశం అందిస్తూ అనుగ్రహభాషణ చేశారు. మన ఆనందాన్ని ప్రపంచానికి, ఇతరులకు అందించటమే జ్యోతి ప్రజ్వలనలోని అంతర్యమని పేర్కొన్నారు. మంచి



ఆలోచనే శివార్చన, దీపారాధన, జాగరణ అవుతుందన్నారు. మనసు పవిత్రంగా ఉండటమే కావాల్సిందని, పరమాత్మ ఏమి ఇచ్చినా దాన్ని స్వీకరించే విధంగా మనసు ఉండాలన్నారు. ప్రతి మనసులో అంతరాత్మ ప్రభోదించే మంచి ఆలోచనే శివార్చనగా దీపారాధనగా, జాగరణగా అంతరంగంలోని పవిత్రతకు సంకేతంగా నిలవాలన్నారు. మనలోని జ్యోతికి ప్రతీకగా దీపాలు వెలిగిస్తామన్నారు.

# న్యాయ సేవా రత్న అవార్డు అందుకున్న విశ్రాంత జిల్లా జడ్జి కిష్టప్ప



**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ, ఆంధ్రభవన్‌లో ఈ నెల 26న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలోలీగల్ సర్వీసెస్ రైట్స్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి క మిషన్ సభ్యులు రిటైర్డ్ జిల్లా జడ్జి యం. కిష్టప్పకి ఆంధ్రాభవన్ అధికారులు న్యాయసేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. ఇదే కార్యక్రమంలో సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు తిప్పినేని రామదాసప్ప నాయుడు రాసిన పేదల న్యాయమూర్తి కిష్టప్ప పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం జిల్లాల నుంచి బిసి, సంఘాల ప్రముఖులు పిబి లక్ష్మిప్రసన్నకుమార్, మానిగే భాస్కరనాయుడు, పాతపాళెం సభాపతినాయుడు, కొల్లి దేవేంద్ర, ఆంధ్రభవన్ డియన్‌పిఎస్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడడం కష్టం.

- బాల్జాక్

# విషమిస్తున్న విషసంస్కృతి!

ఆటపాటల్లో, విద్య, వైద్య, సాంకేతిక రంగాల్లో దేశయువత ఎంతో కీర్తిప్రతిష్ఠలు సంపాదించింది. భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతుంటున్నారు. ఒకపక్క సంతోషిస్తుంటే మరోపక్క అనైతిక కార్యక్రమాలకు మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే వేదన వ్యక్తం అవుతున్నది. దేశంలో జీవిలు పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, అక్రమ మద్యం సరఫరాలతో పెరుగుతున్న నేరాలు దేశప్రతిష్ఠను మంటగలుపుతున్నాయనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. అందులోనూ జీవిలు పట్టుబడుతున్న భారీస్థాయి మాదకద్రవ్యాలు, రవాణా చేస్తున్న కొందరు విద్యార్థులు, మరికొందరు సినీ, రాజకీయ ప్రముఖుల పేర్లు వింటుంటే విస్మయం కలుగుతుంది. ఈవ్యాపారం లో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడుతున్న ప్పుడు ఎందరి పేర్లో వెలుగులోకి వస్తున్నాయి. అయితే సాక్ష్యాధారాలు లేకపోవడంతో వెల్లడించ లేకపోతున్నట్లు చెబుతున్నారు. మానవ సమాజాన్ని కాటేస్తున్న ఈ మాదక ద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరించిపోతున్న విషయం ఏనాడో గుర్తించారు. మరోపక్క గంజాయి లాంటి మత్తుపదార్థాల ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల్లో భారీగా జరుగుతున్నాయి. ప్రధానంగా ఖమ్మం, వరంగల్‌తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో సాగు విస్తారంగా పెరిగిపోతున్నది. గతంలో కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా వెలుగుచూసింది. ఇక కొకైన్, బ్రౌన్‌షుగర్, చెరస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అడుపు లేకుండా పెరిగిపోతున్నది. గతంలో ఎక్కడో మూలలో, సందు గొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందార్లు కానీ పోలీసులు అంటే భయపడిపోయేవారు. పట్టుబడితే జీవిత కాలం జైలులోనే మగ్గిపోతుందని భయపడేవారు. రానురాను పోలీసులన్నా ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం వల్లనో లొసుగులతో తప్పించుకోవచ్చనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఈ వ్యాపారం ప్రకారం వాడకందారులను పెంచుకుంటున్నారు. ఈవ్యాపారం భారీ లాభసాటిగా మారిపోవడంతో యువత ఇందులో ప్రవేశిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. అందులోనూ మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ మద్యం, మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని పాలకులు నిరోధించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఈ అనర్థాలన్నింటికీ మూలం మద్యం అనేది కాదనలేని వాస్తవం. కానీ ప్రభుత్వాలకు మద్యాదాయమే మహా ప్రసాదంగా మారిపోయింది. ఏడాదికి ఏడాదికి పెంచుకుంటూపోతున్నారు. సమాజం ఏమైనా ప్రజారోగ్యం ఏమైనా తమకేమి అన్నట్లు ఆదాయమే లక్ష్యంగా ప్రభుత్వాలు దిగజారిపోయాయి. మద్యం వ్యాపారుల మధ్య పోటీపెట్టి రుసుము పెంచుకుంటున్నారు. దీంట్లో పెట్టిన పెట్టుబడిని తిరిగి రాబట్టుకునేందుకు కొందరు వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగరాల్లో రష్యా, ఉజ్బెకిస్తాన్ తదితర దేశాల నుంచి అర్ధనగ్నంగా యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మద్యం, మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. గతవారంలో ఆంధ్రప్రదేశ్ ప్రకాశంజిల్లాలో ఒక మెడికల్ కాలేజీలో విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదం ఎంతటి తీవ్ర పరిస్థితులకు దారితీసిందో చూస్తుంటే ఆవేదన కలగకతప్పదు. మెడిసిన్ లాంటి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న వీడియోలు టీవీల్లో చూసినవారంతా విస్తుపోతున్నారు. ఇక్కడే కాదు ఆతర్వాత కర్నూలు జిల్లాలో ఒక కాలేజీలో విద్యార్థుల వద్ద మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ఇక నక్షత్రాల హోటళ్లలో, క్లబ్‌లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అనిభావించి అందులో మునిగితేలుతున్నారు. పండుగల సందర్భంగా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రదర్శిస్తున్న నృత్యాలు, వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్టగా చెప్పొచ్చు. మొత్తం మీద ఇదే మనసంస్కృతిగా భావించేదుర్దినం వస్తున్న రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలకు క్రమేపీ జిల్లాలు, మండలాలు, చివరకు గ్రామాలకు కూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం సోకుతుంది. గ్రామీణ జనజీవన స్రవంతిలో భాసిల్లుతున్న మనసంస్కృతి, సంప్రదాయాలు నాగరికత భయభక్తులు కొట్టుకుపోతున్నాయి. వాటిస్థానంలో డిస్కో, కేఫ్, క్లబ్, రికార్డు డాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకుంటుండడంతో యువత బలైపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంస్కృతి అంతకంతకు మించిపోతున్నది. మరోపక్క లైంగిక నేరాలు పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న హత్యల్లో సెక్సువల్ సంబంధించిన నేరాలు అధికశాతం ఉన్నట్లు పోలీసుల రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలు పెరగడానికి ఈ విషసంస్కృతి కూడా ఒకకారణమని అధికారులుకూడా అంగీకరిస్తున్నారు. ఈ విషసంస్కృతిని నిరోధించేందుకు ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు నడుం కట్టాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.




తులసీదాస్

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### నాయకులు సర్దుకుపోవాలి

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు, అసమ్మతి అసంతృప్తి, అవగాహనారాహిత్యం వంటివిఎక్కువగా ఉంటాయి. ఎన్నికల్లో విజయం సాధించిపార్టీ అధికారంలోకివస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్టుకోవటం వలనఇవన్నీ మరింత ఎక్కువ అవుతాయి. ఈకారణంగా ప్రభుత్వాలు కూడా పతనమవుతుంటాయి. ఆ మధ్య కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్‌రాష్ట్రాలలో అదే జరిగింది. అయితే తెలంగాణలో అలాజరగకుండా జాగ్రత్తపడాలి. రాష్ట్రంలో ఒకవేళ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్లాడుకోవడం, అసమ్మతినిరాజేయటం, అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేయడం వంటి పనులకు స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ఎవరైనా వారికి మద్దతు పలికి పాలనలో వారికి సహకారం అందించాలి. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి. అవినీతికి తావులేని స్వచ్ఛమైన పాలన అందించాలి. అలాఅయితేనే బట్టి విక్రమార్క చేసిన పాదయాత్రకి, రేవంత్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై చేసిన పోరాటాలకి, కొనుగోలు వ్యూహాలకు, కార్యకర్తలు పడ్డ శ్రమకి తగిన ఫలితం లభించినట్లు అవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### తారుమారైన అంచనాలు

భారత్ క్రికెట్ జట్టు 1983, 2011 వరల్డ్ కప్ మ్యాచ్‌లనే కాకుండా ఇంకా చాలా వన్డే మ్యాచ్‌లను శనివారం తేదీల్లో ఆడి గెలిచింది. టీమ్ ఇండియాకి శనివారం అచ్చొచ్చినరోజు. 2023 వరల్డ్ కప్‌ఫైనల్ మ్యాచ్‌ను కూడా శనివారం నిర్వహించి ఉంటే బాగుండేది. శనివారం సెంటిమెంట్‌తో భారత జట్టు వరల్డ్ కప్‌ను కచ్చితంగా గెలుచుకుని ఉండేది. అది జరగలేదు. టీమ్ ఇండియా కోట్లాది మంది భారతీయులను తీవ్ర నిరాశకు గురి చేసింది. స్వదేశంలో అదీ ప్రధానమంత్రి పేరుతో ఉన్న మైదానంలో టీమ్ ఇండియా ఓడిపోయింది. వరల్డ్‌కప్ ప్రారంభానికి చాలాముందునుంచే ఈమెగా టోర్నమెంటు విజేతలం మనమే వరల్డ్‌కప్ మనదే అంటూ ఎంతో నమ్మకంతో చెప్పుకుంటూ వచ్చారు. అయితే చివరికి ఏమైంది అంచనాలు తప్పయ్యాయి.

-మిథునం, హైదరాబాద్

### విచ్చలవిడిగా వీధికుక్కలు

విచ్చలవిడిగా వీధి కుక్కలు పట్టణాల్లో, గ్రామాల్లో విస్తరించి ఉన్నాయి. కావున వెంటనే అధికారులు, ప్రభుత్వం వాటిపై చర్యలుతీసుకోవాలి. పెద్దవాళ్లు, చిన్నపిల్లలు స్కూల్ నుండి వచ్చే వాళ్లకు చాలా భయంగా మారింది. కుక్కలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్ధిపేటజిల్లా

### మద్దతుగా నిలవాలి

భారత రాజ్యాంగం ప్రకారం 25 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా సరేఎన్నికల్ల పోటీ చేయవచ్చు. కానీ ఇప్పుడున్న సమాజంలో డబ్బు బలం లేకుండా ఎన్నికల్లో పోటీ చేయడం కష్టం. అందువల్ల యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ఒకవేళ స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగిన వారిపై కొంత మంది రాజకీయ నాయకులు వారికున్న అధికారమదంతో దాడులు చేయించడం, వేధింపులకు గురి చేయడం వంటి నీచమైన పనులు చేస్తున్నారు. ప్రస్తుతమున్న అసమర్థ రాజకీయ నాయకుల పనితీరుకు ఇది నిదర్శనం. ఇందుకు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న శిరీష అనే అమ్మాయే ఇందుకుఉదాహరణ. ప్రస్తుతం తనుఇలాంటి వేధింపులనే ఎదుర్కొంటోంది. అందరి నాయకులవలె ఎన్నికల్లో గెలవడానికి అడ్డదారులు తొక్కి, కోట్ల రూపాయలను ఖర్చు చేయకుండా ప్రజలు ఇచ్చి చందాలతో ఎన్నికల ప్రచారం చేస్తూ నేటి యువతికి ఆదర్శంగా నిలుస్తోంది. అసలు తను గెలుస్తుందో లేదో తనకే తెలీదు. కానీ ప్రచారంలో ప్రజల నుంచి ఎక్కువ ఆదరణ వస్తుండడంతో ఇతర పార్టీల అభ్యర్థులు తనకి అడ్డంకులు సృష్టిస్తున్నారు. రాజకీయం అనేది వారసత్వం కాదు. అది పౌరసత్వం అనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఆశపోతుల ఆరాటం

అసెంబ్లీ ఎన్నికల్లో కాకుంటె లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశాలు ఉంటాయి. కాని అవకాశాల కోసం ఎవరూ ఎదురు చూడడంలేదు. తమకంత ఓపిక లేదన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. టికెట్ ఇవ్వలేదని తెలిసిన వెంటనే కోపోద్రేక్తులు అవుతున్నారు. సొంత పార్టీ వారినే తిడుతూ నిన్నమొన్నటి వరకు విమర్శించిన పార్టీలోకి వెళ్లి చేరుతున్నారు. వీరు నిజంగా పార్టీ విధేయులై ఉంటే ఇలా ఎప్పటికీ చేయరు. టికెట్ ఎవరికిచ్చినా పార్టీ గెలుపుకోసం పనిచేస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కబ్జాలను అరికట్టండి

గత కొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు. స్థానిక అధికారులు సర్వేచేసి ఆక్రమణలను తొలగించాలి. భూ కబ్జాలు చేసి స్థిరనివాసం ఏర్పర్చుకుంటున్నవారిని కఠినంగా శిక్షించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తగ్గిపోతున్న గుణాత్మక రాజకీయాలు!

**నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణలో నేటి పరిస్థితుల్లో రాజకీయాలు అనేక మలుపులకు దారి తీస్తున్నాయి. ఎందుకంటే 1980-90 సంవత్సరాలలో రాజకీయాలు చాలా గుణత్మాకంగా ఉన్నాయి. కానీ ఇప్పుడు అవి గుణాత్మకంగా కంటే 'పరిమాణాత్మకంగా' మారుతున్నటువంటి తరుణం నేడు కనిపిస్తుంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదం నుండి ప్రజలు ఎన్నికలకు వాడుకునే ఓటు బ్యాంకుగా మారుతున్నటువంటి రాజకీయాలు నేడు తెలంగాణలో చూస్తున్నాం. రాజకీయాలంటే డబ్బు, మద్యం, పలు ప్రలోభాలకు గురి చేయడం, అమలు చేయని వాగ్దానాలు, హామీలు ఇవ్వడం, అవసరాల కోసం పార్టీలు మారడం వారి గెలుపుకై మరొక పార్టీని నిందించడం, కుల,మతాల విద్వేషాలను రెచ్చగొట్టడం, అవసరమైనప్పుడు వాటిని మచ్చిక చేసుకోవడం లాంటి అనేక అంశాలు నేడు రాజకీయాల్లో చూస్తున్నాం. కానీ ఇలాంటి రాజకీయాలు దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రయోజనాలను ఇవ్వవు. సమాజంలో ఉన్నటువంటి నేటి యువత వీటిని గమనిస్తూ రాజకీయాలు అంటే ఇదే అనే సందేహంలో కూడా ఉండే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ లాంటి రాష్ట్రంలో గత పదేళ్లలో జరుగుతున్నటువంటి రాజకీయాలు అనేక పరిణామాలకు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా గుణాత్మక రాజకీయాలు తెలంగాణలో తగ్గిపోతున్నాయని ప్రజలలో నేడు చర్చ జరుగుతుంది. సాధారణంగా చాలా కాలం నుండి రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎక్కువ శాతం మంది నేరచరిత నేపథ్యం ఉన్న అభ్యర్థులకు పార్టీలు టికెట్స్ కేటాయిస్తున్నాయి. ఇటీవల 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' ప్రకటించినటువంటి నివేదిక ప్రకారం 119 నియోజకవర్గాల్లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం ఈ నాలుగు పార్టీల నుండి మొత్తం 360 మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారిలో 226మందికి నేరచరిత్ర ఉంది అని పేర్కొన్నారు. బిఆర్‌ఎస్‌లో 50 మందిపై 120కేసులు నమోదు అయితే, కాంగ్రెస్ పార్టీలో 84 మందిపై 540 కేసులు, బిజెపిలో 78 మందిపై 549 కేసులు, ఎంఐఎంలో ఆరుగురుపై 11 కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే నేరచరిత్ర ఉన్న అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం వల్ల ప్రజల్లో నాయకులపై పార్టీలపై విశ్వాసం తగ్గిపోయే అవకాశం ఉంది. సమాజంలో ఉన్న ప్రజలకు యువతకు పార్టీలపై అభ్యర్థులపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి రాజకీయ పార్టీలు మంచి అభ్యర్థులను తమ అభ్యర్థులుగా ప్రకటిస్తే మంచిదని ప్రజలు చాలారోజుల నుంచి అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలంటే డబ్బుతో కూడుకున్న వ్యవహారం అని పోటీ చేయడానికి అభ్యర్థులలో లక్షల్లో కాకుండా కోట్లలో ఆదాయం ఆస్తులు ఉండాలనే భావన నేటి యువతలో, ప్రజల్లో కూడా ప్రస్తుత పార్టీలు ఒక అభిప్రాయాన్ని ఏర్పరుస్తున్నాయి. ఎందుకంటే ఒకప్పుడు తక్కువ ఖర్చుతో పోటీచేసి అభ్యర్థి గుణగణాలు, వెనుక ఉన్న పార్టీ బట్టి గెలిచేవారు. కానీ ఇప్పుడు ఓటర్లకు డబ్బు, మద్యం, పలు, అవసరాలు తీర్చి ఓటు బ్యాంకులు సాధించుకోవాలని పలు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కాబట్టి ఎన్నికల్లో ఖర్చుచేసే డబ్బు కూడా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఎందుకంటే ఉత్తరాది రాష్ట్రాల్లో ఒక ఎమ్మెల్యే కావడానికి లక్షల్లో మాత్రమే ఖర్చుచేస్తే సరిపోతుంది. కానీ తెలంగాణ లాంటి రాష్ట్రంలో లక్షల్లో ఖర్చు చేసినా కనీసం కార్పొరేటర్ కూడా అవ్వలేరని ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఈపరిస్థితి ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఈ మధ్య కాలంలో ఎన్నికల సంఘం ఐదురాష్ట్రాలు ఎన్నికల కోడ్ సందర్భంగా తనిఖీల్లో విలువైన వస్తువులు, నగదు, మద్యం, డ్రగ్స్, ఆభరణాలు స్వాధీనం చేసినట్టు పేర్కొంది. అందులో అత్యధికంగా తెలం




గాణలోనే దాదాపు 659 కోట్ల నగదును పట్టుకున్నారని తెలిసింది. అంటే దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో పట్టుకున్న నగదు కానీ, ఖర్చుపెట్టే డబ్బు కానీ ఎక్కువ ఉందని అర్థమవుతుంది. ఇలా కొనసాగితే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేకుండాపోతుంది. ప్రజాస్వామ్యంలో సాధారణ మనిషి కూడా పోటీ చేసేస్థాయికి ఎదిగినప్పుడే ఆ రాజకీయాలు గుణాత్మకంగా సాగినట్టుకానీ ఆ పరిస్థితులు నేడు తెలంగాణలో కనిపించడం లేదు. అమలు కానీ హామీలు, వాగ్దానాలు ఈ మధ్య అన్నిపార్టీలు ఒక పార్టీనిచూసి మరొకటి ప్రజలకు అధికారంలోకి వస్తే అమలు కానీ ఉచిత హామీలు, వాగ్దానాలు చేస్తూ ప్రజలను సోమరులుగా చేసే తప్పుడు హామీలను కూడా ఇస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, దేశఆర్థిక, సామాజిక పరిస్థితులను మార్చడానికి కావలసినటువంటి కొన్ని పథకాలు, ప్రజాసంక్షేమం కోసం కొన్ని విధానాలను ప్రజలు కోరుకుంటున్నారు అవి కాకుండా కులాలవారీగా, మతాలవారీగా, సంఘాల వారీగా పలువాగ్దానాలు అన్ని పార్టీలు ఇస్తున్నాయి. వాటి అమలు సాధ్యాసాధ్యాలని పట్టించుకోవడం లేదనే విమర్శ అన్ని పార్టీలకు ఉంది. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థులు కానీ పార్టీ ముఖ్య నాయకులు తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది? ఎలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లుతుంది? అని ఒక దూరదృష్టితో కూడిన విజన్‌ని ప్రజల్లో చెప్పకుండా ఇతర పార్టీలను దూషిస్తూ, ఇతర పార్టీలకు సంబంధించినటువంటి అంశాలను ఎక్కువగా ఫోకస్ చేస్తూ వ్యక్తిగత విమర్శలు, దూషణలు తోటే ప్రచారాన్ని చేస్తున్నాయి. ప్రజలకు చేయాల్సినటువంటి పనులను గాలికి వదిలేసి ఎక్కువ మంది నాయకులు పక్కపార్టీలను నిందిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నాయి. దీనివల్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారు, వారికి ఏంచేయాలనే ఒక లక్ష్యం పూర్తిగా అందరికి చేరదు. ఎందుకంటే రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకంటే సామాజిక సంక్షేమం కోసం చెప్పే మాటలే ప్రజల్ని ఆలోచింపచేస్తాయి. ఎన్నికలంటే ప్రచారాలు ఓటు బ్యాంకును తమ వైపునకు తిప్పుకునే విధంగా చేసే వాగ్దానాలు, హామీలు డిక్లరేషన్లు ఉంటాయి. ప్రజలు కూడా వీటిని తమ ప్రాంతాలకు సంబంధించినటువంటి అభివృద్ధి కోణంలోనే చూడాలేతప్ప కుల, మత, సంఘాలవారీగా తమ అవసరాలు తీర్చేవిధంగా గానీ, డబ్బు కోసం, మద్యం కోసం ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు బాధపడాల్సివస్తుంది. పోటీచేసే వ్యక్తి బలమైన వ్యక్తి లేకపోతే బలమైన పార్టీ నుండి వచ్చాడా అనే విషయాన్ని ఆలోచించకుండా గెలిపిస్తే మంచి చేస్తాడా? మన సమస్యలపై పోరాడుతాడా అనే విషయాన్ని గమనించి డబ్బు తీసుకోకుండా నిజాయితీగా ఓటు వేసే చైతన్యం ఓటర్లలో మరింత రావాల్సిన అవసరం ఉంది. కొంతమంది ప్రలోభాలకు లొంగి డబ్బు తీసుకొని ఓటు వేస్తే ఆ ప్రభావం మీద ప్రజలందరిపై కూడా పడే ప్రమాదం ఉంది. చివరగా పది సంవత్సరాలకు ముందు ఉన్న రాజకీయాలకు నేటి రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉందని చాలా మంది ప్రజలు బాధపడుతున్నారు. ఎందుకంటే అప్పుడు, ఇప్పుడు జరుగుతున్నటువంటి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించారు. రాజకీయాలంటే కేవలం ప్రజలని ఐదేళ్లకోసారి తప్పుడు వాగ్దానాలు ఇస్తూ ఓట్లుపడే వరకు వారికి కావలసిన హామీలు ఇస్తూ తర్వాత గాలికి వదిలేసే రాజకీయ వ్యవస్థ ఉన్నంతకాలం ఈ సమాజంలో రాజకీయాల పట్ల అందరికీ మంచి అభిప్రాయం ఏర్పడదు. అదే విధంగా పనిచేయని సంక్షేమం కోసం పోరాడని, అమలు కానీ హామీలను ఇస్తున్న రాజకీయ నాయకులను, పార్టీలను చిత్తుగా ఓడించాల్సినటువంటి బాధ్యత ఓటర్లపై కూడాఉంది. నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# అక్షరాస్యత శాతాన్ని పెంచడం ఆవశ్యకం

డి.జె.మోహన్

ఒక వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంఘిక అభివృద్ధి ఆ వ్యక్తి విద్యాస్థాయి మీద ఆధారపడి ఉంటుందనేది కాదనలేని నిజం. ఇది వ్యక్తికే కాకుండా కుటుంబానికి, ప్రాంతానికి, దేశానికి, ప్రపంచానికి ఆపాదించవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో ఉండే ప్రజల అక్షరాస్యతా శాతం కచ్చితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివసించే ప్రజల అక్షరాస్యత కంటే ఎక్కువగానే ఉంటుంది. అక్షరాస్యతా శాతాన్ని లెక్కించడానికి అక్కడ ఉండే ప్రజలలో చదవడం, రాయడం వచ్చే వారిని అక్షరాస్యులుగా పరిగణిస్తున్నారు. ఇది ఒకకోణం మాత్రమే. మరో కోణంలో చూస్తే ఇప్పుడున్న ప్రపంచ ప్రజల ఆలోచనా సరళిలో విప్లవాత్మకమైన ఆధునిక పోకడలు వచ్చిచేరాయి. అందువలన అక్షరాస్యులు నిర్వచనాన్ని మార్చవలసిన అవసరం ఉంది. కానీ ఇప్పుడున్న గణాంకాలన్నీ కూడా కేవలం పై రెండు అంశాల ప్రాతిపదికనే లెక్కించబడ్డాయి. ముందుగా ఈ గణాంకాలు ఎలా ఉన్నాయో చూస్తే ప్రపంచవ్యాప్తంగా 2020 సంవత్సరం ప్రాతిపదికగా సుమారు 763 మిలియన్ల మంది యువకులు, పెద్దలకు ప్రాథమిక అక్షరాస్యతా నైపుణ్యాలు లేవు. 15 సంవత్సరాలపైబడి ఉండే పురుషుల అక్షరాస్యతా రేటు 90 శాతం కాగా, స్త్రీలు 82.7 శాతంతో పురుషుల కంటె కొంచెం తక్కువ శాతంతో వెనుకబడి ఉన్నారు. దేశానికి, దేశానికి ఈ గణాంకాలలో కొంత తేడా ఉండడం మనం గమనించవచ్చు. ఈ గందరగోళానికి కారణం చాలా దేశాలు ప్రతిసంవత్సరం తమ అక్షరాస్యతను నివేదించవు. అలాగే చాలా దేశాలు అక్షరాస్యతగా అర్హత పొందే వాటిపై సరిపోలని నిర్వచనాలను కలిగి ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు దాదాపు ఎల్లప్పుడూ 96శాతం లేదా అంత కంటే ఎక్కువ వయోజన అక్షరాస్యత రేటును నమోదు చేస్తుంటే దీనికి విరుద్ధంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు సగటు అక్షరాస్యత రేటు 65శాతం మాత్రమే నమోదు చేశాయి. నేషనల్ స్టాటస్టికల్ ఆఫీస్(ఎన్.ఎస్.ఓ)వారు విడుదల చేసిన డేటా ప్రకారం 2021 నాటికి భారతదేశ సగటు అక్షరాస్యత రేటు 77.70 శాతంగా నమోదయింది. ఇందులో పురుషులు 84.70శాతం స్త్రీలు70.30శాతంగా ఉన్నారు. అలాగే 2019-21లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.హెచ్.ఎఫ్.ఎస్)-5 విడుదల చేసిన గణాంకాల ప్రకారం 15 నుండి 49 సంవత్సరాల వయస్సుగల పురుషులలో 87.4 శాతం, మహిళల్లో 71.5శాతం అక్షరాస్యత కలిగి ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ మొత్తం జనాభాలో 76.34 కోట్ల మంది అక్షరాస్యులు ఉన్నారు. వీరిలో పురుషులు 43.46 కోట్లు కాగా మహిళల 32.8 కోట్ల మంది ఉన్నారు. దేశం మొత్తం అక్షరాస్యత శాతం 72.9 శాతం. ఇందులో పురుషుల అక్షరాస్యత రేటు 80.89 శాతం, స్త్రీల అక్షరాస్యతరేటు 64.64శాతం జాతీయస్థాయిలో 16.25శాతం పాయింట్లు లింగ వ్యత్యాసాన్ని ఇదిసూచిస్తుంది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే కేరళ 96.2 శాతంతో అత్యధిక అక్షరాస్యత రేటు కలిగిన రాష్ట్రంగానూ, ఆంధ్రప్రదేశ్ 66.4 శాతంతో చివరనఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత రేటు 73.4 శాతం, స్త్రీల అక్షరాస్యత రేటు 59.5 శాతంగా నమోదు చేయబడింది. తెలంగాణలో సగటు అక్షరాస్యతరేటు 72.8 శాతం వీరిలో పురుషుల అక్షరాస్యతా రేటు 80.5శాతం, మహిళల అక్షరాస్యతరేటు 65.1 శాతంగా ఉంది. మనదేశంలో మొత్తం అక్షరా స్యత రేటు 77.7 శాతం. ఇందులో గ్రామీణ ప్రాంతాల రేటు 73.5 శాతంగానూ, పట్టణ ప్రాంతాలరేటు 87.7శాతంగా ఉంది. గ్రామీణప్రాంతంలో ప్రాథమిక స్థాయివరకు 20.9శాతం, అప్పర్ ప్రైమరీవరకు 17.2 శాతం సెకండరీ, హైయర్ సెకండరీ వరకు 24.9శాతం, గ్రాడ్యుయేషన్ వరకు 5.7శాతం చదివిన వారు ఉన్నారు. ఇదే పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే ప్రాథమికస్థాయివరకు 14.7శాతంఉన్నతస్థాయి వరకు 14శాతం, సెకండరీ స్థాయి వరకు 35.8శాతం, గ్రాడ్యుయేషన్ స్థాయివరకు 21.7శాతం మంది చదివినవారు ఉన్నారు. మనదేశం వందశాతం అక్షరాస్యత రేటు సాధించడానికి ఎన్నోసవాళ్లు ఎదుర్కోవాలి. అన్నిటికన్నా పెద్దసవాళ్లు పేదరికం, ఆర్థిక అసమానత. పేదలు కేవలం పొట్ట పోషించుకోవడం పైనే దృష్టి పెడతారు. అలాగే గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజలు, సామాజికంగా కట్టు బాట్లు, మూఢనమ్మకాలు ఎక్కువగల కొన్ని వర్గాలలో బాలికలను బడికి పంపించరు. అధిక జనాభా కూడా ఒక అడ్డంకిగా నిలుస్తుంది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్న కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ బడ్జెట్‌ని కేటాయిస్తున్నాయి. అందరికి పాఠశాలను అందుబాటు లోకి తెచ్చింది. అయినా ప్రజలలో అవగాహన, చైతన్యం లేనంత వరకూ వందశాతం అక్షరాస్యత సాధించడం కష్టం. ●

# ఆర్థిక విధానాల్లో లోపంవల్లే పెరుగుతున్న పేదరికం!



సిహెచ్ వి ప్రభాకర్‌రావు

ఎన్నికలు రాగానే అన్ని పార్టీలకు, నాయకులకు ప్రజల పేదరికం, సమస్యలు గుర్తుకొస్తాయి. అన్ని రోజులు ఒకేలా ఉండయని, ప్రజలు కూడా ఎంతో కొంత తమ బాగోగుల గురించి ఆలోచిస్తారనే ఇంగితజ్ఞానం లేని రాజకీయ పార్టీలు, ఓట్లు దండుకోవడానికి ఎన్ని పాట్లుపడాలో అన్నీ ఫీట్లు వేస్తారు. ప్రతి మనిషికి కావాల్సిన కూడు, గుడ్డ, నీడ కల్పించడంలో విఫలం అయిన ప్రభుత్వాలు, మళ్లీ ఎన్నికల్లో అవే హామీలను కొత్త పేర్లతో గుప్పిస్తూ ప్రజలను మోసం చేయడానికి ధైర్యంగా ముందుకు వస్తున్నాయి. పింఛన్లు, రైతుబంధు, దళిత బంధు, బిసిబంధు, మరో బందు అనే పేర్లతో ప్రజలకు వ్యక్తిగత సహాయం చేసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేకపోవడంతో, దేశ ప్రగతి తిరోగమన దిశలో సాగుతుందనే ప్రచారం జరుగుతుంది. ఆర్థిక విధానాలలో ముందుచూపులేని ఉపాధి కల్పన విధానాలు లేకపోవడమే యువతకు, నిరుద్యోగులకు శాపంలా మారింది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు గత 75సంవత్సరాలుగా కేంద్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్‌ఎస్, డిఎంకె, సమాజ్‌వాది పార్టీ, ఆర్‌జెడి, కమ్యూనిస్టుపార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా, రోజురోజుకూ దేశంలో పేదరికం పెరిగిపోతుంది. గతంలో ఇందిరా గాంధీ పేదరికాన్ని నిర్మూలించాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చినా, ఆ తరువాత కాలంలో మారిన ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రచారం పెరిగింది. ప్రసార, సమాచార మాధ్యమాల పెరుగుదలతో ప్రపంచమంతా ఒక కుగ్రామంలా మారిందనే ప్రచారం జరుగుతుంది. కానీ అదే కాలంలో పేదరికం కూడా అంతకంటే వేగంగా పెరుగుతుంది. భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పనులను చేసి, ప్రజలకు మరింత ఉన్నతమైన జీవితాన్ని అందిస్తాననే హామీతో అధికారంలోకి వచ్చిన బిజెపి పాలనలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో దేశంలో పేదరికం పెరిగింది. కానీ తగ్గలేదు. అంకెల గారడీతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినా, ఇటీవల దేశప్రధానే స్వయంగా 80కోట్ల మంది ప్రజలకు ఉచితంగా మరో ఐదేళ్లపాటు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఇస్తామని చేసిన ప్రకటనే దేశ ప్రజల ఆర్థిక స్థితికి అద్దంపడుతుంది. అధికారంలో ఉన్నవారు ఎవరైనా క్షేత్రస్థాయిలో జరుగుతుంది మాత్రం ఒకటే. పేదవారి



జీవితాలు మరింత పేదరికంలో మగ్గిపోవడమే. భారతదేశ ఆర్థిక ప్రగతి శరవేగంతో పరిగెడుతుందని, ప్రపంచంలో ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఏదిగామని, మరో రెండేళ్లలో ఐదు ట్రిలియన్లకు ఎదుగుతామని, ఇదో గొప్ప విజయమని బిజెపి ప్రభుత్వం, నాయకులు ప్రచారం చేసుకొంటున్నారు. అలాగేరాష్ట్రాలలో ఉన్న ఆయా పార్టీల ప్రభుత్వాలు కూడా తమహయాంలో రాష్ట్ర ప్రగతి మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఎదిగిందని ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారని ప్రకటించుకొంటున్నాయి. దేశం ప్రపంచంలోనే గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ప్రచారం జరుగుతున్నా వాస్తవానికి దేశంలో ప్రజల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతుందని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఐఎంఎఫ్ కానీ దేశంలోని గణాంకశాఖ విడుదల చేస్తున్న వివరాలను పరిశీలించినా ఈ విషయం స్పష్టం అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఐదురాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. తెలంగాణలో మరో రెండు, మూడు రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని మిజోరాం మినహా మిగతా నాలుగు రాష్ట్రాలలో బిజెపి, కాంగ్రెస్ పోటీ చేస్తుంది. తెలంగాణలో మాత్రం బిఆర్‌ఎస్ అధికారంలో ఉండి, కాంగ్రెస్‌తో పోటీ ఇస్తుంది. అన్ని పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలుచూస్తే, పేర్లు మారి పథకాలు ప్రకటించారే కానీ మూల సమస్యలైన నిరుద్యోగం, పేదరికం విషయంలో ఎలాంటి ప్రయోజనాత్మక కార్యక్రమాలు చేపడతామనే అంశాన్ని మాత్రం దాటవేస్తున్నాయి. మహిళలకు వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇప్పుడు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మరింత పెంచుతామనే హామీ తప్ప యువతకు, నిరుద్యోగులకు శాశ్వత సంపాదన కలిగించే పథకాలు ఏవీ ఈ ఎన్నికల ప్రణాళికలో లేకపోవడం, ఆయా పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేవని, తాత్కాలికంగా కొన్నివర్గాలకు లంచంగా, సంక్షేమ పథకాల పేర ఇచ్చి, అధికారంలోకి రావడమే పార్టీల పరమావధిగా కనబడుతుంది. పేదల దుస్థితిని ఆర్థిక దృష్టితో కాకుండా, మత, జాతుల పేర కూడా కొన్ని పార్టీలు విభజించి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాయి. ఒక పార్టీని బూచిగా చూపి మరోపార్టీ అల్పసంఖ్యాకులను, దళితులను, విడదీసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యంలో కూడా పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. పేదరికానికి విద్య ప్రధానం అన్నమాట కూడా నిజమే. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా, ఇంకా వీరికి సరైన విద్యావకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ఎన్నికల ప్రణాళికలో ఎన్ని హామీలు ఇచ్చినా, నిజాయితీతో ప్రజలలోని పేదరికాన్ని తొలగించిన రోజే దేశ, రాష్ట్ర ప్రగతికి అవకాశం ఉంటుంది. సరైన ఆర్థిక విధానాలు లేక రోజురోజుకూ సంక్షేమ పథకాల వ్యయం పెరిగిపోయి, ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి, దేశమే పేద దేశంగా మారి, మళ్లీ యాభై దశకంలోని పరిస్థితి రాకుండా చూడవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ●

# ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ పొడిగింపు?

## సజావుగా సాగిన బందీల విడుదల



**జెరూసలేం, నవంబరు 27:** హమాస్-ఇజ్రాయెల్ మధ్య మరికొంత కాలం కాల్పుల విరమణ కొనసాగే అవకాశాలున్నాయి. ఆదివారంరాత్రి హమాస్ నుంచి కాల్పుల విరమణ పొడిగింపు ప్రతిపాదన రాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా కొంత సానుకూలంగానే స్పందించారు. తొలుత అంగీకరించిన నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కాలాన్ని మరింత పొడిగించాలని ఆదివారం రాత్రి హమాస్ కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. తాత్కాలిక కాల్పుల విరమణ మరికొంతకాలం పొడిగించాలని తాము ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న మరింత మంది పాలస్తీనీయులను విడిపించడం కోసం దీనిని కోరుతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే కుదుర్చుకున్న సంధి గడువు సోమవారం రాత్రితో ముగియనున్నది. ఇప్పటికే ఖతార్, పశ్చిమ దేశాల మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అక్టోబరు 7న హమాస్ కిడ్నాప్ చేసిన వారిలో దాదాపు 50 మంది మహిళలు, పిల్లలను వదిలిపెట్టగా ఇక ఇజ్రాయెల్ జైళ్లలోని 150 మంది పాలస్తీనా వాసులను విడుదల చేయాల్సి ఉంది. కాగా ఆదివారంనాటికి 39 మందిని హమాస్, 117 మంది ఇజ్రాయెల్ విడుదల చేసినట్టయింది. ఇక ఈ ఒప్పందాన్ని మరికొంత కాలం కొనసాగించాలంటే హమాస్ ప్రతిరోజు 10 ఇజ్రాయెలీలను విడిచిపెట్టాల్సి ఉంది. ప్రతి ఒక్క బందీకి బదులుగా ముగ్గురు పాలస్తీనా వాస్తులను ఇజ్రాయెల్ విడిచిపెట్టాల్సి ఉంటుంది.

అంతకుముందు హమాస్ ప్రతినిధి ఒకరు ఓ ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ తమ గ్రూపు కాల్పుల విరమణను మరో రెండు నుంచి నాలుగు రోజులు పొడిగించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన హమాస్ మరో 40 మంది వరకు బందీలను విడుదల చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ఇటీవల మాట్లాడుతూ సంధి కొనసాగడం, ఆగిపోవడం అనేది కేవలం హమాస్‌పై ఆధారపడి ఉందని ఇజ్రాయెల్‌పై కాదని పేర్కొన్నారు. ఈ సంధితో హమాస్ బలపడుతుందని తెలిసినా కానీ, బందీల సురక్షిత కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారని పేర్కొన్నారు. మరోవైపు హమాస్ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఓ వీడియో సందేశం విడుదల చేశారు. తాను సంధి పొడిగింపునకు సానుకూలంగానే ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు వెల్లడించానని తెలిపారు. ఒక్కసారి సంధి ముగిశాక ఐడిఎఫ్ భూతల ఆపరేషన్ పునఃప్రారంభమవుతుందన్నారు. ఇక హమాస్‌ను గాజాలో నామరూపాల్లేకుండా చేస్తామని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము విజయం సాధిస్తామన్నారు.

# లెస్బోస్ ద్వీపం సమీపంలో మునిగిపోయిన కార్గోషిప్

## 14 మంది గల్లంతు



**ఇస్తాంబుల్, నవంబరు 27:** 'టైటానిక్' సినిమాలో ఆ భారీ నౌక ఎలా మునిగిందో అందరూ చూసే ఉంటారు. అది ఒక మంచుకొండను ఢీకొని సముద్రంలో మునిగింది. సరిగ్గా అలాంటి సీన్ మరో సారి పునరావృతమైంది. కాకపోతే ఇక్కడ మునిగింది కార్గో షిప్. అప్పటివరకూ తన ప్రయాణాన్ని సజావుగా కొనసాగించిన ఆ నౌక ఒక్కసారిగా బోల్తా పడి మునిగిపోయింది. బలమైన ఈదురు గాలుల కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు తేలింది. లెస్బోస్ ద్వీపం సమీపంలో ఈ ఘటన జరిగింది. ఆ వివరాల్లోకి వెళితే ఉప్పుతో లోడ్ చేయబడిన ఈ కార్గో షిప్ ఈజిప్ట్‌లోని దేఖీలా నుంచి ఇస్తాంబుల్‌కు బయలుదేరింది. ఇది ప్రభుత్వానికి చెందిన ఓడ. ఇందులో మొత్తం 14 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో ఇద్దరు సిరియన్ పౌరులు, నలుగురు భారతీయులు, ఎనిమిది మంది ఈజిప్షియన్లు ఉన్నారు. ఈ నౌక ఎక్కడైతే మునిగిందో అక్కడ ఈదురు గాలుల వేగం 'బ్యూఫోర్టు స్కేల్‌లో' 9-10కి చేరుకోవడంతో శనివారమే గ్రీస్‌లోని అనేక ప్రాంతాల్లో నౌకలు పోర్టులకే పోర్టులకే పరిమితమయ్యాయి. కానీ ఈ కార్గోషిప్ మాత్రం వాతావరణ పరిస్థితుల్ని లెక్క చేయకుండా తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున లెస్‌బోస్‌కు నైరుతి దిశలో 4.5 నాటికల్ మైళ్ల (8.3 కి.మీ.) దిగువకు ఈ కార్గో షిప్ పడిపోయింది. దీంతో అందులోని 14 మంది సిబ్బంది గల్లంతయ్యారు.

ఈ కార్గోషిప్ మునిగిన విషయం తెలిసి ఐదు కార్గోషిప్‌లు, మూడు కోస్ట్‌గార్డ్ నౌకలు, వైమానిక దళం, నేవీ హెలికాప్టర్‌లతోపాటు నేవీ ఫ్రిగేట్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఇదిలా ఉండగా ఆలివర్ తుఫాన్ అడ్రియాటిక్ సముద్రం నుంచి గ్రీస్‌వైపు కదులుతున్నందున వాతావరణ శాఖ 'పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని' శనివారమే హెచ్చరికలు జారీ చేసింది. బహుశా ఈ హెచ్చరికల్ని సీరియస్‌గా తీసుకొని ఉంటే.. ఆ కార్గో షిప్ మునిగిపోకుండా సురక్షితంగా ఉండేది.

# సాయుధ తిరుగుబాటు అంచున సియారా లియోన్

## దేశవ్యాప్తంగా కర్ఫ్యూ..!



**సియేర్రా లియోన్,నవంబరు 27 :** మరో ఆఫ్రికా దేశం సాయుధ తిరుగుబాటు అంచుకు చేరింది. ఆదివారం సియర్రా లియోన్‌లో అరాచకం చోటు చేసుకుంది. ఇప్పటికే తిరుగుబాట్లతో సతమతమవుతున్న ఆఫ్రికా ఖండం ఇప్పుడు మరో ప్రభుత్వం కూల్చివేతను చవిచూసేందుకు సిద్ధమైంది. తాజాగా సియారా లియోన్ ఆదివారం గుర్తు తెలియని సాయుధులు మిలటరీ బ్యారక్స్‌పై దాడి చేసి ఆయధాలను అపహరించారు. అంతేకాదు. పలు జైళ్లపై దాడులు చేసి భారీ సంఖ్యలో ఖైదీలను విడిపించుకుంటూన్నరు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని సివిక్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ధ్రువీకరించారు. సాయుధులు ఫ్రీ టౌన్ పడెంబా రోడ్‌లోని జైలును కూడా బద్దలు కొట్టారని వెల్లడించారు. 'ఈ పరిస్థితిని తప్పించేందుకు మా దళాలు ఎదురు దాడులు చేస్తున్నాయి. సాయుధులు కొందరు ఖైదీలను అదుపులోకి తీసుకుంటుండగా మిగిలిన వారిని వదిలేస్తున్నారు' అని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఈపరిణామాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అధ్యక్షుడు జులియస్ మాదా బయో ఈ ఘటనలను బ్యారెక్స్ వద్ద భద్రతా ఉల్లంఘనలుగా అభివర్ణించారు. గుర్తుతెలియని దుండగులు సైనిక ఆయుధాగారాన్ని స్వాధీనం చేసుకోవడానికి యత్నించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పశ్చిమాఫ్రికా ఆర్థిక సమూహం ఆందోళన వ్యక్తం చేసింది. 'సియోర్రా లియోన్‌లో ఆయుధగారాన్ని ఆక్రమించుకుని శాంతిని భగ్నం చేయడానికి యత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. అక్కడి ప్రభుత్వంలో రాజ్యాంగవ్యతిరేకంగా జరిగే ఏ మార్పును మేము సహించమ్ణ అని పేర్కొంది. మరోవైపు దేశ సైనికులు భారీ ఆయుధాలతో ఫ్రీ టౌన్ నగరానికి చేరుకున్నట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలు వెలువరించాయి. దాడి చేసిన వారిలో చాలా మందిని ఇప్పటికే అరెస్టు చేసినట్లు ఆ దేశధ్యక్షుడు ప్రకటించారు. ఆఫ్రికాలోని సాహిల్ ప్రాంతంలో ఇప్పటికే బుర్కినా ఫాసో, మాలి, చాడ్, సూడాన్ సైనిక పాలనలోకి జారిపోయారు. ఇటీవల నైగర్ పూర్తిగా సైనిక పాలకుల చేతిలోకి వెళ్లిపోయింది. ఇక ఈ ఏడాది జూన్‌లో సియర్రా లియోన్‌లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు బయో తిరిగి ఎన్నికయ్యారు.

ఈఎన్నికలో పారదర్శకత లోపించింది. అంతర్జాతీయ పరిశీలకు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇక అమె రికా, ఐరాపా సమాఖ్య, తిరుగుబాట్లు జరిగే కొద్ది రష్యా, వాగ్నర్ గ్రూపు ప్రాబల్యం గణీయంగా పెరుగుతోంది. పశ్చిమ దేశాల ఆందోళనకు ఇదే ప్రథమ కారణం.

# స్టూడెంట్ వీసాకు అమెరికా కొత్త నిబంధనలు

## దరఖాస్తుల దుర్వినియోగాన్ని అరికట్టడానికే మార్పులు




**న్యూఢిల్లీ, నవంబరు 27:** అమెరికాలో చదువులకు వీసా కోసం దరఖాస్తు చేసుకునే భారత విద్యార్థులకు ముఖ్య గమనిక. విద్యార్థి వీసాల దరఖాస్తులకు యుఎస్ ఎంబసీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఈ మార్పులు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఎఫ్, ఎం, జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ మార్పులను గుర్తుంచుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ వీసాల అకడెమిక్, ఒకేషనల్, ఎక్స్ఛేంజ్ స్టూడెంట్స్‌కోసం జారీ చేస్తుంటారు. వీసా దరఖాస్తుల్లో మోసాలు, అపాయింట్‌మెంట్ సిస్టమ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు యుఎస్ ఎంబసీ తెలిపింది.

**కొత్త నిబంధనలు ఇలా..** ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్ క్రియేషన్, వీసా అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకునేప్పుడు సొంత పాస్‌పోర్టు సమాచారాన్నే వినియోగించాలి. తప్పుడు పాస్‌పోర్టు నంబరు ఇస్తే ఆ దరఖాస్తులను వీసా అప్లికేషన్ సెంటర్ల వద్ద తిరస్కరిస్తారు. అలాంటి వారి అపాయింట్‌మెంట్లను రద్దు చేస్తారు. వారు వీసా ఫీజులను కూడా కోల్పోవాల్సి ఉంటుంది. తప్పుడు పాస్‌పోర్టు నంబరుతో ప్రొఫైల్ క్రియేట్ చేసుకున్నవారు మళ్లీ సరైన నంబరుతో కొత్త ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవాలి. అప్పుడు అపాయింట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. ఇందుకోసం మళ్లీ వీసా ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. పాత పాస్‌పోర్టు పోవడం లేదా చోరీకి గురైతే కొత్త పాస్‌పోర్టు తీసుకున్నవారు, కొత్తగా పాస్‌పోర్టును పునరుద్ధరించుకున్న వారు పాత పాస్‌పోర్టుకు సంబంధించిన ఫొటోకాపీ లేదా ఇతర డాక్యుమెంటేషన్లను అందించాలి. అప్పుడే వారి అపాయింట్‌మెంట్‌ను ప్రాసెస్ చేసేందుకు అనుమతి లభిస్తుంది.

ఎఫ్, ఎం వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ ధ్రువీకరించిన స్కూల్ లేదా ప్రోగ్రామ్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇక జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు అమెరికా విదేశాంగశాఖ అనుమతి ఉన్న సంస్థ నుంచి స్పాన్సర్షిప్‌ను పొందాలి. స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్న విద్యార్థులు ఈ మార్పులను దృష్టిలో పెట్టుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం సూచించింది. ఈ యేడాది అమెరికా ఎంబసీ రికార్డు స్థాయిలో భారతీయుల వీసాలను ప్రాసెస్ చేసిన విషయం తెలిసిందే.

# సరిహద్దుల్లో టెన్షన్.. సైన్యాన్ని దించిన కిమ్!



**ప్యాంగాంగ్,నవంబరు 27 :** ఉత్తర కొరియా తన సరిహద్దుల్లో గస్తీ కేంద్రాలను పునరుద్ధరిస్తున్నట్లు దక్షిణ కొరియా ఆరోపించింది. ఉత్తర కొరియా తన నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టిన వేళ ఉత్తర కొరియా, దక్షిణ కొరియాల మధ్య వివాదం ముదురుతున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. 2018నాటి ఓ ఒప్పందం ప్రకారం సరిహద్దులో తొలగించిన గస్తీ కేంద్రాలను ఉత్తర కొరియా పునరుద్ధరిస్తున్నట్లు సియోల్ ఆరోపించింది. సైన్యంతోపాటు భారీ ఎత్తున ఆయుధాలనూ మోహరించినట్లు పేర్కొంది. సైనిక ఘర్షణలను తగ్గించేందుకు గాను 2018 నాటి ఓ ఒప్పందం ప్రకారం ఇరుదేశాలు గతంలో తమ సరిహద్దుల్లో 11 చొప్పునో గార్డు పోస్టులను తొలగించాయి. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా 2018 నాటి ఈ ఒప్పందాన్ని పాక్షికంగా నిలిపేస్తున్నట్లు దక్షిణ కొరియా ఇటీవల ప్రకటించింది. దీన్ని కనీసం రక్షణ చర్యగా పేర్కొంటూ తమ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని నో ఫ్లై జోన్‌లో ఎగురుతాయని తెలిపింది. దీన్ని ఉత్తర కొరియా తప్పు పట్టింది. ఇకపై ఆ ఒప్పందానికి తామూ కట్టుబడి ఉండబోమని తెలిపింది. ఈ క్రమంలో సరిహద్దుల్లో గస్తీ కేంద్రాల పునరుద్ధరణ, కందకాల నిర్మాణం వంటి పనులను గుర్తించినట్లు ద.కొరియా సైన్యం మీడియాకు తెలిపింది. ఉత్తర కొరియా అక్కడ సైన్యాన్ని, భారీ ఆయుధాలను మోహరించినట్లు గుర్తించినట్లు చెప్పింది. ఈ పరిణామాల నడుమ సరిహద్దుల్లో ఉత్తర కొరియా కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు అధ్యక్షకార్యాలయం తెలిపింది. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు దృఢమైన సంసిద్ధతను కొనసాగించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగాన్ని దోఇన కొరియా, అమెరికా తదితరదేశాలు తీవ్రంగా ఖండించిన విషయం తెలుసిందే. దీన్ని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు.



# గుజరాత్‌లో వడగండ్ల వాన..పిడుగుపాటుకు 20మంది మృతి

**గాంధీనగర్,నవంబరు 27:** గుజరాత్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పలు చోట్ల పిడుగులుపడి 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అకాల వర్షాలతో గుజరాత్ రాష్ట్రం అతులాకుతలమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఆదివారం వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్లు పడ్డాయి. ఇక పలు ప్రాంతాల్లో పిడుగులు పడి 20మంది మృతిచెందినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ అధికారులు సోమవారం వెల్లడించారు. గుజరాత్ మొత్తం 252 తాలుకాలో 234చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. సూరత్, సురేంద్రనగర్, ఖేడా, తాపి, భరూచ్‌లో16గంటల్లో రికార్డుస్థాయిలో 50-117మి.మీ వర్షపాతం నమోదైంది. రాజ్‌కోట్, మోర్బీ జిల్లాల్లో కొన్ని వడగండ్లు కురిశాయి. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. సౌరాష్ట్ర ప్రాంతంలో ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. దాహోద్ జిల్లాలో పిడుగు పాటుకు నలుగురు, భరూచ్‌లో ముగ్గురు, తాపిలో ఇద్దరు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్, అమ్రేలీ, సూరత్, సురేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పిడుగులు పడి మరో11 మంది మరణించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో పలువురు మృతి చెందడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. అటు రాజస్థాన్, మహారాష్ట్రలోనూ నిన్నటి నుంచి వరాలు కురుస్తున్నాయి. ఈశాన్య అరేబియా సముద్రంలో తుఫాను ఏర్పడే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో గుజరాత్, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం కూడా వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది.

# ఉత్తరకాశీ టన్నెల్..31 మీటర్ల వర్టికల్ డ్రిల్లింగ్ పూర్తి

**డెహ్రాడూన్, నవంబర్ 27:** ఉత్తరకాశీలోని సిల్క్యారా సొరంగంలో ప్రస్తుతం నిలువుగా డ్రిల్లింగ్ జరుగుతోంది. ఇప్పటి వరకు 31 మీటర్ల మేర డ్రిల్లింగ్ జరిగినట్లు అధికారులు చెప్పారు. సుమారు 86 మీటర్ల కింద 41 మంది కార్మికులు చిక్కుకుని ఉన్నారు. ఆ కార్మికులను రక్షించేందుకు వర్టికల్ డ్రిల్లింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. 800, 900 మిల్లీమీటర్లు లేదా 1.2 మీటర్ల వెడల్పు ఉన్న పైప్‌లైన్ వేసేందుకు డ్రిల్లింగ్ జరుగుతోంది. అయితే ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లో వాతావరణం అనుకూలంగా లేదు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు, స్నోఫాల్ ఉంది, నవంబర్ 27వ తేదీన వర్ష సూచన ఉన్నట్లు వెదర్‌శాఖ వార్నింగ్ ఇచ్చింది. దాదాపు 100 గంటల్లో 86 మీటర్ల లోతు డ్రిల్లింగ్ చేయనున్నట్లు రోడ్లశాఖ అదనపు కార్యదర్శి అహ్మద్ తెలిపారు. ఒకవేళ ఎటువంటి ఆటంకం ఎదురుకాకుంటే అనుకున్న సమయానికి డ్రిల్లింగ్ పూర్తి అవుతుందన్నారు. అయితే ఏదో ఒక దశలో మాత్రం డ్రిల్లింగ్ మెషీన్ నీడిల్‌ను మార్చాల్సి ఉంటుందన్నారు. మాన్యువల్ డ్రిల్లింగ్ పైప్‌లో ఏర్పడే శిథిలాల్ని తొలగిచేందుకు ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ ద్వారా తొలగించనున్నారు. భారతీయ ఆర్మీకి చెందిన మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూపుకు చెందిన ఇంజినీర్ల బృందం డ్రిల్లింగ్ పనులు పర్యవేక్షిస్తుంది. ఈ బృందంలో ఆరు మంది స్పెషలిస్టులు ఉన్నారు.



# గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ సహకారం అవసరం

## సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**హైదరాబాద్, నవంబరు 27ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిని న్యాయం అందించేందుకు గ్లోబల్ సౌత్‌లోని దేశాల మధ్య న్యాయపరంగా సహకారం అవసరమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ)జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. యాక్సెస్ టూ ఎయిడ్ అనే అంశంపై సోమవారం ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సౌత్ దేశాల న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు, న్యాయాధికారుల అంతర్జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. జాతీయ న్యాయసేవల సంస్థ, ఇంటర్నేషనల్ లీగల్ ఎయిడ్ ఫౌండేషన్, యూనిసెఫ్, యూఎన్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ సంయుక్తంగా ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ న్యాయ సహాయం అందించే విషయంలో గ్లోబల్‌నార్త్ గుత్తాధిపత్యం కనిపిస్తోందన్నారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు అతీతంగా గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ అవసరాలు విస్తరించేందుకు ఈ సదస్సు తోడ్పడుతుందని చెప్పారు. అందువల్ల ఈ సదస్సు తొలి అడుగుగా చరిత్రాత్మకం కానుందన్నారు. ఈ సదస్సు ద్వారా 69 దేశాల మధ్య న్యాయవ్యవస్థల మధ్య పరస్పర సహకారాన్ని అందించేందుకు తోడ్పడుతుందని చంద్రచూడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు నేను గ్యారంటీ

## మాజీ ఎంపి విజయశాంతి

### మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారు

### బిసిలకు సీట్లు ఇవ్వరుకాని సిఎంను ఎలా చేస్తారని బిజెపిపై ఫైర్

### ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో

### కాంగ్రెస్‌కే ఓటు వేయలని రోడ్‌షోకు వచ్చిన ప్రజలతో అమ్మవారిపై ప్రమాణం చేయించిన విజయశాంతి



సోమవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యేల నేను గ్యారంటీ అని మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో ఆర్డినేటర్ విజయశాంతి ప్రజలకు హామీనిచ్చారు. అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి తాను గ్యారంటిగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించి రోడ్ షోలో విజయశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కులాలలు మతాల పేరుతో రాజకీయం చేస్తున్నవారిని ప్రజలు గమనించాలన్నారు. బిసిలకు సీట్లు ఇవ్వని బిజెపి బిసి సిఎం చేస్తామని చెప్పాడం హాస్యస్పదంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలు అదోగతి పాలయ్యారని విమర్శించారు. పేదల బ్రతుకులు మార్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్‌కు రెండు సార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని విమర్శించారు. తెలంగాణలో బాగుపడింది కెసిఆర్ కుటుంబం ఆ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రమేనని అన్నారు. కెసిఆర్, మోడీ మధ్య రహస్య ఒప్పందం ఉందని లేకపోతే కవితను లిక్కర్ స్కాంలో ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపిని ఘోరంగా ఓడించాలని ప్రజలకు విజయశాంతి పిలుపునిచ్చారు.


**కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, ఆరు గ్యారంటీలకు తాను గ్యారంటీగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసి మరీ ప్రజలకు హామినిచ్చారు.

అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ.500లకే వంట గ్యాస్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, అదేవిదంగా ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5క్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలి పారు. చేయూత పథకం ద్వార నెలకు రూ.4వేల పింఛన్, ఆరోగ్య శ్రీ ద్వార రూ.10లక్షల వరకు వైద్యం, గృహజ్యోతి పథకం ద్వార ప్రతి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వన్నుట్లు చెప్పారు. రైతు భరోస ద్వార రైతులకు రూ.15వేలు పంట పెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఆర్థిక సహాయం, వరి పంటకు ప్రతి క్వింటాకు రూ.5వందలు బోనస్ ఇవ్వన్నుట్లు చెప్పారు. యువవికాసం సథకం ద్వార విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోస, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు హామీనిచ్చారు. ఇబ్రహీంపట్నంలో రోడ్లన్ని అధ్వానంగా ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి భూ బకాసూరుడని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మల్‌రెడ్డి రంగారెడ్డి , విజయశాంతి సమక్షం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మేతరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రోడ్ షోలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి చిలుక మదుసూధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, మల్‌రెడ్డి రామ్ రెడ్డి, కప్పరి లక్ష్మయ్య, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, మండల అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అకుల ఆనంద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 900 అక్రమ అబార్షన్లు చేసిన డాక్టర్ అరెస్ట్



**బెంగళూరు, నవంబర్ 27:** అక్రమరీతిలో అబార్షన్లు చేసిన ఓ డాక్టర్‌ను, ల్యాబ్ టెక్నీషియన్‌ను కర్ణాటక పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్ల నుంచి ఆ డాక్టర్ సుమారు 900 మందికి అక్రమంగా అబార్షన్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డాక్టర్ చందన్ బల్లాల్‌తో పాటు టెక్నీషియన్ నిసార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మైసూర్ జిల్లాలో ఉన్న ఆసుపత్రిలో పేషెంట్ నుంచి 30 వేలు తీసుకుని అబార్షన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వారమే ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో హాస్పిటల్ మేనేజర్ మీనా, రెసెప్షనిస్ట్ రిజ్మా ఖాన్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. అబార్షన్ల రాకెట్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులు రిలీజ్ చేశారు.

# పోలీసులచే ప్రతిజ్ఞ చేయించిన ఎస్పీ రఘునాయగం

**యానం నవంబర్ 27, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 11 గంటలకు భారత రాజ్యాంగ పీఠిక పై దేశవ్యాప్త ప్రతిజ్ఞ ఎస్పీ రఘునాయుగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ రఘునాయగం ఆధ్వర్యంలో రాజ్యాంగం యొక్క పరిచయ పఠనం కార్యక్రమంలో యానం పోలీస్, ఐ ఆర్ బి ఎన్, హెూంగార్డ్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేరు నూకరాజు,పువ్వుల వీరభద్ర స్వామి, కట్టా సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.







# యువగళం పాదయాత్ర పునః ప్రారంభం.

## ప్రభుత్వం పై విమర్శలు గుప్పించిన లోకేష్.





**మామిడికుదురు.నవంబర్27 ప్రభాతవార్త.**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర సోమవారం నుండి పునః ప్రారంభ మయ్యింది పార్టీఅధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు తో తాత్కాలికంగా నిలిచిన పాదయాత్ర 79 రోజుల విరామం అనంతరం రాజోలు మండలం పొదలాడ నుంచి లోకేష్ తన పాదయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ముఖ్యనేతలు పొదలాడ చేరుకోవడంతో పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. సెప్టెంబరు 8న పశ్చిమ గోదావరి జిల్లా నుంచి డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోప్రవేశించిన యాత్ర రాజోలు మీదుగా పొదలాడ చేరుకుంది. ఆ మరుసటి రోజు అధినేత చంద్రబాబు అరెస్టు కావడంతో లోకేశ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. చంద్రబాబుకు ఇటీవల బెయిల్ మంజూరు కావడంతో యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ నగరం, కాకినాడ గ్రామీణం, పిఠాపురం,తుని నియోజకవర్గాల మీదుగా యాత్ర సాగేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారు: మూడు నెలలో వడ్డీ తో తీరుస్తాం.

వ్యవస్థలను మేనేజ్ చేసి అధినేత చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు.తనపైనా సీఐడీ అధికారులు కేసులు పెట్టారని.. ఒక్క ఆధారమూ చూపలేక పోయినందు వల్లే మళ్లీ మీ ముందు నిలబడ్డానన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం తాటిపాకలో ఆయన మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు క్షమించాలన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నానని,టీడీపీ – జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి కష్టాలు తీరుస్తానని భరోసా ఇస్తున్నానన్నారు.పాదయాత్ర మొదలుపెట్టిన రోజు నుండే సైకో జగన్ అడ్డుకోవడానికి స్కెచ్‌లు వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఆపే మగాడు పుట్టలేదని ముందే చెప్పానని సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని యువనేత హెచ్చరించారు. నాపై ఆరు కేసులు పెట్టారు. అయినా వెనక్కి తగ్గలేదు. మంత్రులకు చెబుతున్నా మీకు కౌంట్ డౌన్ మొదలైంది. నాడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ వస్తుంటే ఎలా అడ్డుకున్నారో చూశాం. మాపై ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి. మేం కూడా మీలాగే చేస్తే వైకాపా నేతలంతా జైలులోనే ఉంటారు. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లించే బాధ్యత నేను తీసుకుంటా ఎన్ని అడ్డంకులు కలిగించినా యువగళం ఆగదు. మూడు నెలలు ఓపిక పట్టాలని,టీడీపీ కార్యకర్తలను వేధించిన వైసీపీ వారికి వడ్డీతో సహా చెల్లిస్తా అని లోకేష్ స్పష్టం చేశారు.అనంతరం యాత్ర నగరం మీదుగా మామిడికుదురు, పాశర్లపుడి,అప్పనపల్లి, పాశర్లపూడి బాడవ మీదుగా సాగింది. మామిడికుదురు లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు లోకేష్ ను కలిసి డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదిగలకు ఎమ్మెల్యే టికెట్టు కేటాయించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర నాయుకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో స్నేహితులిద్దరు దుర్మరణం

**గోపాలపురం సోమవారం 27, (ప్రభాతవార్త):**

సరిగ్గా పావుగంట క్రితమే సంతోషంగా సెల్ఫీ దిగిన స్నేహితులిద్దర్ని లారీ రూపంలో మృత్యువు ఒకేసారి తిరిగిరాని లోకాలకు పంపించి వేసిన దురదృష్టకర సంఘటన తూ.గో జిల్లా, గోపాలపురం మండలంలో సోమవారం జరిగింది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మిత్రులు దుర్మరణం పాలైన సంఘటన గోపాలపురం మండలంలోని కరిచర్లగూడెం గోపాలపురం గ్రామాల మధ్య జాతీయ రహదారిలో జరిగింది. దీనికి సంబంధించి ఎస్సై సతీష్ కుమార్ వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుంచి ద్విచక్ర వాహనంపై అన్నవరం వెళ్తున్న ఇద్దరు స్నేహితులైన రంజాన్ కుమార్(22), రోహిత్(24)లు బైక్ పై వెళ్తుండగా ఎదురుగా, వేగంగా వస్తున్న లారీ బలంగా ఢీ కొట్టింది. దీంతో అక్కడిక్కడే రంజాన్ కుమార్ దుర్మణం పాలవగా.. తీవ్రంగా గాయపడి కోన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న రోహిత్ ను గోపాలపురం సిహెచ్సీకు 108 వాహనంలో తరలించగా చికిత్స పొందుతూ రోహిత్ కూడా మరణించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. దింతో వారిరువురి మృతదేహాలను కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. అయితే వారు భవనాలకు కాంట్రాక్టు పద్ధతిలో వాల్ కేర్ సీలింగ్ పనుల చేస్తుంటారు. ఆ పని నిమిత్తమే ఇరువురు కలిసి అన్నవరం వెళ్తుండగా.. మృత్యువు వీరిని పొట్టనబెట్టుకుంది. వారు యే ప్రదేశానికి చెందిన వారో, వారి కుటుంబ తదితర వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై చెప్పారు.



# సంక్షోభాలు, పోరాటాలు టీడీపీ కి కొత్త కాదు

-టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్.

-యువగళం పాదయాత్ర పునఃప్రారంభం.










**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో,నవంబరు27 (ప్రభాతవార్త).**

సంక్షోభాలు,పోరాటాలు టిడిపి కి కొత్త కాదని ఎన్టీఆర్ దగ్గర నుండి చంద్రబాబు వరకూ అనేక సంక్షోభాలు చూసామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.అంబెడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో యువగళం యాత్ర సోమవారం పునఃప్రారంభం చేశారు.పొదలాడ నుంచి 10.19 నిమిషాలకి ముహూర్తం గా ప్రారంభించారు. అక్కడ నుంచి తాటిపాక సెంటర్ చేరుకుని బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముందుగా పాదయాత్ర కు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు మీరు నన్ను క్షమించాలని ప్రజల ను కోరారు.ఒక పక్క యువగళం, మరోపక్క చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారంటీ, మరో పక్క పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర జరుగుతోండగా ఈ కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు బనాయించారని వైఎస్సార్ సిపి అధినేత జగన్ పై ధ్వజమెత్తారు.చంద్రబాబు అరెస్టు పై గ్రామ స్థాయి నుండి మొదలు పెట్టి ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాల్లో కూడా చంద్రబాబుకి మద్దత్తుగా ఉద్యమాలు జరిగాయన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , దేశంలో ఉన్న అనేక నేతలు చంద్రబాబుకి మద్దతు ఇచ్చారనిభయం మన బయోడేటాలో లేదని ప్రకటించారు.ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జనవరి 27 న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించానని 400 రోజులు 4000 వేల కిలోమీటర్లు పాదయాత్ర చెయ్యాలని నిర్ణయించుకొని కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభించానన్నారు. అనేక రంగాల వారితో ముఖాముఖీ సమావేశాలు జరిపిటిడిపి,జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చానన్నారు.ప్రతి వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇవ్వడం జరిగిందని పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్రే నని వైసిపి కి హెచ్చరించారు.వాలంటీర్లు , నాయకులు ,నా మీద కేసులు పెట్టారని అయినా యువగళం ఆగలేదని,స్కిల్ కేసు లో ముందు 3 వేల కోట్ల అవినీతి అన్నారని ఆ తరువాత 370 కోట్లే అన్నారని ఇప్పుడు 27 కోట్లు అంటున్నారన్నారు. అవి కూడా పార్టీ అకౌంట్ లోకి వచ్చాయి అంటున్నారని అవి మా కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుముని లోకేష్ పేర్కొన్నారు.53 రోజులు చంద్రబాబుని జైల్లో బంధించారని న్యాయానికి సంకెళ్లు వేసారని ఒక్క ఆధారం అయినా చూపించారా అవినీతి జరిగినట్టు రుజువు చెయ్యగలిగారా అని జగన్ పై దుమ్మెత్తిపోశారు.నా పై కూడా అనేక కేసులు పెట్టారని సిఐడి విచారణకు పిలిచారని ధైర్యంగా వెళ్లాను ఎం పీక్కుంటారో పీక్కోమని చెప్పానన్నారు.తాను తప్పు చేస్తే చంద్రబాబు నన్ను వదిలిపెట్టరని ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నా భార్య బ్రాహ్మణి పై కూడా కేసులని భయపెట్టారన్నారు.ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత నాదని అయినా మన పోరాటం ఆగలేదన్నారు.ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా ఓర్చుకున్నామని జైలర్ ఎవరో తెలుసా చంద్రబాబు మీ తాట తీస్తారు ఇది ఖాయం రాసిపెట్టుకోండంటూ సవాల్ విసిరారు.పేదలకు కట్టిన ఇళ్లు ఎన్నో తెలుసా పూర్తి అవ్వనవి కూడా లెక్కేస్తే 450 కూడా ఉండవు. పేదలకు కట్టే ఇళ్లు చిన్నపిల్లాడు చిటికిన వేలితో తోస్తే పడిపోతాయని ఉద్యోగస్తులను వేధిస్తున్నారని వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదని ఆరోపించారు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా అని పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదన్నారు.జిఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యధాతథంగా ఇస్తాం.బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల బిసిలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లని ఎద్దేవా చేశారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు.27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దుని ఇదేనా దళితులకు ఇచ్చే గౌరవమని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తామని రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ ప్రకటించారు. జిల్లా ప్రజలు చూపించే మమకారం, వెటకారం రెండూ సూపర్ అన్నారు.ఎన్నికల ముందు రాజోలు నియోజకవర్గానికి అనేక హామీలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి పట్టించు కోకులేదన్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ఐదుగురు మంత్రులు అయ్యారని కానీ జిల్లాకి చేసింది సున్నా అని ఒక మంత్రి పేషీలో జీతాలు ఇవ్వలేదని పేషీకి తాళం వేసారని ఇంకో మంత్రి ఖజానా కు కన్నం వేస్తే ఉద్యోగం పోయిందని మిగిలిన వాళ్లకు అసలు వారి శాఖ ఏంటో కూడా తెలియదని విమర్శించారు.

# పార్టీ బలోపేతానికి త్వరలో మరిన్ని కమిటీలు.

**సీతానగరం నవంబర్ 27 ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నియోజకవర్గంలో మరిన్ని కమిటీలు ఏర్పాటు చేస్తూన్నట్లు అసెంబ్లీ కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి అన్నారు. మండలంలో కాటవరం గ్రామంలో పార్టీలో పలువురు చేరికలు సందర్భంగా హాజరై పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరన్న చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో పార్టీ గ్రామస్థాయిలో బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి సమాయత్తం చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో అనేకమంది పార్టీలో చేరిపోతున్నారని అన్నారు. మండల జిల్లా కమిటీలు వేయడం యువకులకు కీలక పదవులు అప్పజెప్పడం ద్వారా పార్టీని ముందుకు తీసుకెళ్లబోతున్నామని అన్నారు. ఇప్పటికే రాజానగరం నియోజకవర్గం లో కమిటీలు వేయడం జరిగిందని అవినీతి రహిత పాలన అందిస్తున్నామని మనందరం గౌరవ ప్రధాన నరేంద్ర మోడీ కలిసి ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పార్టీ కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను తమ సంక్షేమ పథకాలుగా చెప్పుకుంటూ కాలయాపన చేస్తుందని రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర అధ్యక్షులు ఇప్పటికే ఉద్యమాలు చేపట్టి నిరసన తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ నిహారిక, మండల అధ్యక్షులు గూడపాటి జయరాం, ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ సాదే శ్రీనివాస్, కో కన్వీనర్ అడబాల గణపతి రావు, జిల్లా నాయకులు సాంబెలపు బాలయోగి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల ద్వారా యువత చెడు వ్యాసనాలకి దూరం

## -ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్

**గండేపల్లి నవంబర్ 27 (ప్రభాతవార్త):**

యువత క్రీడలద్వారా చెడు వ్యాసనాలను దూరం చేయవచ్చునని గండేపల్లి ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్ సూచించారు.గండేపల్లి మండలం మల్లేపల్లి లో సత్తెమ్మ తల్లి గుడి వద్ద బ్యాడ్మింటన్ కోర్టును ఎస్ఐ యర్రంశెట్టి గణేష్ కుమార్,గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు, ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం చేశారు.ఎస్ఐ గణేష్ కుమార్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ వల్ల కలిగే ప్రయోజనాలు యువతకి తెలియజేసి యువత చెడు వ్యాసనాలకి బానిసగా మారుతున్నారని ఇటువంటి ఆటలు ఆడటం వల్ల ఎవరి ప్రతిభ ని వాళ్ళు మెరుగు పరుచు కోవడానికి ఇదొక్క చక్కని అవకాశం గా మలుచుకోవాలన్నారు. సర్పంచ్ వరలక్ష్మి గంగరాజు మాట్లాడుతూ ఇటువంటి ఆటలు ఆడటం వల్ల మెంటల్ గా,ఫిజికల్ గా బలపడతారన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను, ఏం పి టి సి బత్తుల వరలక్ష్మి వీరబాబు, గ్రామస్థులు తెలగరెడ్డి భాస్కరరావు,పోతుల అర్జున్, పోతుల దుర్గాప్రసాద్,దార్ల%శీ%క శ్రీను, కంచెర్ల వెంకటేశ్వరావు,పి ఈ టి లు పంచికట్ల సత్యనారాయణ, పోతుల వెంకటరమేష్ గ్రామపెద్దలు యువత పాల్గొన్నారు.



# ఆదిత్య ప్రొఫెసర్ రమేష్ రాజా కు డాక్టరేట్

**గండేపల్లి నవంబర్ 27 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాల నందు ఈసీఈ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఇనకోటి రమేష్ రాజా కు జె.ఎస్.యూనివర్శిటీ శికోహబాద్ ఉత్తర ప్రదేశ్ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (డాక్టరేట్) పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు.డా. రామిరెడ్డి.గంగాధర్ రెడ్డి నేతృత్వంలో రమేష్ రాజా సమర్పించిన శీర్షిక " ఎఫిసెంట్డేటాడెలివరీ ఇన్ 5జి మొబైల్ కమ్యూనికేషన్ నెట్ వర్క్స్" అనే అంశం పై థీసిస్ సమర్పించినందుకు గాను ఈ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా. ఇనకోటి రమేష్ రాజా తన జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి, క్యాంపస్ డైరెక్టర్. డా. ఎమ్. శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్. డా . డోలా సంజయ్, వివిధ విభాగాధిపతులు,ఈసీఈ స్టాఫ్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ప్రజల సమస్యలే లక్ష్యంగా యువగళం పాదయాత్ర.... జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట నవంబర్ 27 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రజల సమస్యలే లక్ష్యంగా యువగళం పాదయాత్ర కొనసాగబోతుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నెహ్రూ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి నారా లోకేష్ యువగళ్ళం పున ప్రారంభానికి రాజోలు నియోజకవర్గంలోని పొదలాడ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఈ వైస్సార్సీపీ ప్రభుత్వ అసమర్ధపాలనలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయిపోయాయని ఇసుక దోపిడీ ఒకపక్క, మద్యంపై అవినీతి, రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, శ్రామికులు అందరూ వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం లో పూర్తిగా దగాపడ్డారని వారి సమస్యల పై జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రజా పోరాటం చేస్తా ఉంటే యువగళం పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అడ్డుకట్ట వెయ్యాలనే దురుద్దేశ్యం తో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో యువగళం పాదయాత్ర నిలుపుదల చెయ్యాలనే కుట్రతో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విషం చిమ్మిందన్నారు. యువనేత లోకేష్ మళ్లీ యువగళ్ళం పాదయాత్రతో 27వ తేదీ సోమవారం ఉదయం ప్రారంభం కాబోయే యువగళం పాదయాత్ర ఒక చరిత్ర సృష్టించబోతుందని జగ్గంపేట నియోజకవర్గం నుండి వందలాదిమంది నాయకులు కార్యకర్తలుతో కలిసి పాదయాత్రకు బయలుదేరి వెళుతున్నామని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వం కోసం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కార్యకర్తలు అత్యంత ఉత్సాహంగా ఉన్నారని ప్రజల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలకు పట్టం



కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు గెలిపించుకోవడం మనందరి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జిలు, నాలుగు మండలాల యువత అధ్యక్షులు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు.

# యువగళం పాదయాత్రకు తరలివెళ్లిన టిడిపి శ్రేణులు, జనసైనికులు..

**అంబాజీపేట, నవంబర్ 27, ప్రభాతవార్త..**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రతో పి.గన్నవరం నియోజకవర్గంలో సందడి నెలకొంది. పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లోని టిడిపి,జనసేన పార్టీల మండల శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో రాజోలు నియోజకవర్గం పొదలాడ శుభం గ్రాండ్స్కు బయలుదేరి వెళ్లారు.అంబాజీపేట వెంకటరాజు ఆయిల్ మిల్ నుండి టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు జెండాలు చేతబూని భారీ మోటార్ ర్యాలీగా తరలి వెళ్లారు.తొలుత 007 క్లస్టర్ ఇంచార్జి గణపతి వీరరాఘవులు జెండాను ఊపి మోటార్ బైక్ ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువగళం పాదయాత్ర మండల అబ్జర్వర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, జిల్లా బీసీ కన్వీనర్ బొంతు పెదబాబు, అరిగెల బలరామమూర్తి, రవణం రాము ,రాష్ట్ర ఫుడ్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగాబత్తుల శ్రీనివాసరావు, టిడిపి, జనసేన మండల పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీను రాజు, గూడాల ఫణి, దొమ్మేటి సాయికృష్ణ, పితాని రామకృష్ణ,నాగాబత్తుల వెంకట సుబ్బారావు,చిన్నం బాల విజయారావు, సాకా బాబూజీ, బండారు అబ్బులు, కత్తుల బాబులు, చిక్కం బాలరాజు, అక్కల సత్తిబాబు, గుమ్మడి వెంకటేశ్వరరావు, మట్టపర్తి శ్రీనివాస్,లూటికుర్తి శ్రీనివాస్, దొమ్మేటి రామారావు, గుత్తుల పండు, మంద రాజేష్, నేదునూరి రాజకుమార్, జయను పరాంకుశం, చప్పిడి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొబ్బరి మొక్కలను శాస్త్రీయ పద్ధతిలో నాటుకోవాలి..

## శాస్త్రవేత్త అనూప..

**అంబాజీపేట,నవంబర్ 27, ప్రభాతవార్త..**

సస్యరక్షణ చర్యలతోనే నాణ్యమైన నారుమడిని తయారు చేసుకోవాలని ఉద్యానపరిశోధన కేంద్రం శాస్త్రవేత్త అనూప అన్నారు. నాబార్డు సహకారంతో ఆక్సిజన్అసోసియేషన్ ఆధ్వర్యంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలపై లెవిల్ హుడ్,ఎంటర్ప్రైజ్ దవలప్మెంట్ ప్రోగ్రాం (ఎల్ఈడీపీ) శిక్షణ పూర్తి చేసుకున్న ఈదరాడ,పాశర్లపూడి, జనుపల్లి గ్రామాల మహిళలు అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రాన్నిసోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ కొబ్బరిమొక్కలను శాస్త్రీయ పద్ధతిలో నాటడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.తెగుళ్ళ,వ్యాధుల బారిన కొబ్బరి చెట్లు పడకుండా యాజమాన్య పద్ధతులు పాటిస్తేమంచి ఫలితాలు ఉంటాయన్నారు.అనంతరం పరిశోధన కేంద్రంలో జరుగుతున్నపరిశోధనలు,పురుగులు, తెగుళ్ల,యాజమాన్య పద్ధతులు, బదనికలను గురించి వివరించి,విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎంవై. సోమునాయుడు, ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కటికిరెడ్డి గంగాధరం,మూడుగ్రామాల మహిళలు పాల్గొన్నారు.



# శివాలయాల్లో బారులు తీరిన భక్తులు

**రౌతులపూడి, నవంబరు 27 ( ప్రభాతవార్త):**

కార్తీక మాసం ప్రారంభమై రెండవ సోమవారం కావడంతో అభిషేకాలు, స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. మండలంలోని శృంగవరం, మెరకచామవారం మధ్య వెలసిన స్వయంభు శ్రీ ఉమా వర్ధిని నాగ లింగేశ్వర స్వామి ఆలయం, రౌతులపూడిలోని శ్రీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి తెల్లవారుజాము నుండి అభిషేకాలు చేయించుకోవడానికి భక్తులు తరలి వెళ్లారు. ఆలయ పండితులు రుద్రాభిషేకం చేసి స్వామి దర్శనం చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటుచేసిన అన్నదానంను భక్తులు స్వీకరించారు.



# శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు..

**అంబాజీపేట, నవంబర్ 27, ప్రభాతవార్త..**

కార్తిక మాసం రెండవ సోమవారం కార్తీక పౌర్ణమి కావడంతో శైవక్షేత్రాల భక్తులతో పోటెత్తాయి. మాచవరంలో శ్రీ కందులమల్లేశ్వరస్వామి ఆలయంలోను, వ్యాఘేశ్వరంలో వ్యాఘేశ్వర స్వామి వారికి,

గంగలకుర్రు అగ్రహారం శ్రీ ఉమాపార్వతి సమేత వీరేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవిసమేత కేశవ స్వామి వార్లకు లక్ష బిల్వార్చన, ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు.మాచవరంలో శ్రీ పార్వతి రాజేశ్వర స్వామికి సామూహిక మహన్యాసకపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన,మహిళలచే సామూహిక లక్ష కుంకుమార్చన, రుద్ర హెూమం,ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కె.పెదపూడి, గంగలకుర్రు,నందంపూడి, ఇరుసుమండ, వాకలగరువు, తొండవరం, ఇసుకపూడి, చిరతపూడి, పుల్లేటికుర్రు మొసలపల్లి, ముక్కామల, వక్కలంక తదితర గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతోపోటెత్తాయి. ధ్వజస్థంబం వద్ద మహిళలు, భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు.



# శ్రీ పార్వతీ రాజేశ్వరస్వామి ఆలయంలో శతచండీ సహిత రుద్రయాగం..

**అంబాజీపేట, నవంబర్ 27, ప్రభాతవార్త..**

మండలంలోని మాచవరం శ్రీపార్వతీ రాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల30 నుండి డిసెంబర్ 11వరకు శతచండీ సహిత రుద్రయాగాన్ని నిర్వహిస్తున్నట్లు యాగ నిర్వాహకులు సుసర్ల బుజ్జి తెలిపారు. భక్తుల సహకారంతో ఈ నెల 29 సాయంత్రం అంకురార్పణ, దీక్షధారణ, వాస్తు మండపం, క్షేత్రపాలక,యోగినీ, నవగ్రహ మండపారాధనలు నిర్వహిస్తామన్నారు. 30న గోపూజ, పంచగవ్యప్రాశన,ప్రధాన మండపారాధన, రుద్రాభిషేకం, చండీసప్తశతి పారాయణ,గణపతి జపం,మహాగణపతి చతురావృత్తి తర్పణం, శ్రీచక్రార్చన, చండీ, గణపతి,నవగ్రహ హెూమాలు, మహాబలిహరణ, రుద్రార్చన, లక్షబిళ్వార్చన, సాయంత్రంనీరాజన మంత్రపుష్పం, దర్బారు సేవ నిర్వహిస్తామన్నారు. ఈ సేవలన్నీ డిసెంబర్11వరకు కొనసాగుతాయని అదే రోజు మహాపూర్ణాహుతి, అన్నప్రసాద వితరణనిర్వహిస్తామని బుజ్జి తెలిపారు. మరిన్ని వివరాలకు ఆలయ కమిటీనిసంప్రదించాలని బుజ్జి పేర్కొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ ను విజయవంతం చేయాలి



## -జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 27 (ప్రభాతవార్త):**

ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ కు సంబంధించిన కిట్లను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ,జాయింట్ కలెక్టర్ ఎస్ .ఇలక్కియతో కలిసి పరిశీలించి , క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూజిల్లాలో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయాల అన్నారు. 15 ఏళ్లు పైబడిన అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా పురుషులు, మహిళల కోసం 5 విభాగాల్లో వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నాను.బ్యాడ్మింటన్, క్రికెట్,కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, లతో పాటు అన్ని స్థాయిలలో మూడు అదనపు గేమ్‌లను కవర్ చేస్తుందన్నారు.మారథాన్, యోగా, టెన్నికాయిట్ ఆ ప్రాంతంలోని ప్రసిద్ధ సాంప్రదాయ ఆటలను గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. క్రీడాకారులు సంబంధిత గ్రామ వార్డు సచివాలయాల నివాసంగా ఉండాలన్నారు. అలాగే వారి ఆధార్ కార్డ్ లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డుతో పోటీలకు నమోదు చేసుకోవచ్చున్నారు. గ్రామస్థాయిలో నిర్వహించిన పోటీలలో విజేతలకు మండల స్థాయిలో, మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నియోజకవర్గాల స్థాయిలో ,నియోజకవర్గాల వారీగా ఎంపికైన విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 15 నుండి గ్రామ ,మండల, నియోజకవర్గ ,జిల్లా స్థాయి, స్టేట్ లెవెల్ పోటీలు ఫిబ్రవరి 3వ తేదీ వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే ఔత్సాహికులు డిసెంబర్ 27వ తేదీ నుండి %షష.ఋఎబ-ఋఋఅస్త్రతీఋ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఆన్ లైన్లో కానీ, 1902 నెంబర్ కు కాల్ చేసి గానీ లేదా గ్రామ వాలంటీర్ల ద్వారా డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో గానీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గ్రామీణా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు క్రికెట్, కాబడి, ఖో ఖో,వాలీబాల్, బ్యాడ్మింటన్ లో దాగివున్న వారి నైపుణ్యాలను ప్రదర్శించుకొనుటకు మంచి అవకాశాలు కల్పిస్తోందని, అందులో బాగంగా జిల్లాలో గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి లలో నిర్వహించే అడుదాం - ఆంధ్రా క్రీడల పోటీలను ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతలకు , జిల్లాస్థాయి పోటీలలో విజేతలకు, రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందివ్వడం జరుగుతోందన్నారు. క్రికెట్, వాలీబాల్ , కబడ్డీ , కోకో పోటీలలో నియోజకవర్గ స్థాయిలో విజేతలకు మొదటి బహుమతి కింద రూ.35,000 . రెండవ బహుమతి కింద రూ.15,000. మూడో బహుమతి కింద రూ. 5,000 , జిల్లా స్థాయిలో విజేతలకు మొదటి బహుమతి కింద రూ.60,000. రెండవ బహుమతి కింద రూ .30, 000 .మూడో బహుమతి కింద రూ.10,000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి కింద ఐదు లక్షల రూపాయలు , రెండవ బహుమతి కింద మూడు లక్షల రూపాయలు, మూడో బహుమతి కింద రెండు లక్షల రూపాయలు నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా వివరించారు.బ్యాడ్మింటన్ క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో మొదటి బహుమతి కింద రూ 20,000. రెండవ బహుమతి కింద రూ .10,000.మూడో బహుమతి కింద రూ.5,000 రూపాయలు . జిల్లా స్థాయిలో మొదటి బహుమతి కింద రూ 35,000, రెండో బహుమతి కింద రూ 20,000 .మూడో బహుమతి కింద 10,000 రూపాయలు నగదు బహమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి కింద రెండు లక్షలు రూపాయలు, రెండో బహుమతి కింద ఒక లక్ష రూపాయలు, మూడో బహుమతి కింద 50 వేల రూపాయలు నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.టోర్నమెంట్‌లను వేదికల వద్ద నిర్వహించడానికి ఆర్గనైజింగ్ కమిటీలు మరియు టోర్నమెంట్‌ల నిర్వహణకు సాంకేతిక కమిటీలు ప్రతి గ్రామం,వార్డు సెక్రటేరియట్ స్థాయి,మండల స్థాయి,అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి,జిల్లా స్థాయి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్డ్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ,ఇతర అధికారులతో కలిసిఆవిష్కరించారు.ఈకార్యక్రమములో డి అర్ ఒ కే . శ్రీధర్ రెడ్డి , జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధకారి బి.శ్రీనివాస కుమార్, జిల్లా పరిషత్ సీ ఈ వో వెంకటరమణారెడ్డి, డి ఎం %ఱ% హెచ్ ఓ జె.నరసింహ నాయక్ , డీఈవో నాగమణి, డి ఎల్ డి ఓ పి .నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న ఆత్రేయపురం టీటీడీ కళ్యాణ మండపం ఆవరణలో అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి అభిషేకం, వాడపల్లి వెంకన్న కళ్యాణం.

## - ఆలయాల ఈవో ముదునూరి సత్యనారాయణరాజు.

**ఆత్రేయపురం, నవంబర్ 27( ప్రభాత వార్త )**

ఈనెల 30వ తేదీ గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆత్రేయపురం టిటిడి కళ్యాణ మండపంలో కోనసీమలో ప్రసిద్ధిగాంచిన అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి అభిషేకం, లక్ష్మీ గణపతి హెూమం, అలాగే కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఆయనసోమవారం ఆత్రేయపురం టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామ గ్రామాన హిందూ ధర్మం, సనాతన ధర్మ%శీ% విస్తృత ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు ముదునూరి రామరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బండ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. నేడు చింతనల లో అయినవిల్లి సిద్ధి వినాయక స్వామి అభిషేకం, గణపతి హెూమం, అలాగే కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రాజు తెలిపారు.





# ఎమ్మెల్యే గొల్లపల్లి ని కలిసిన దరియాల తిప్ప రైతులు..

**యానం నవంబర్ 27, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం దరియాలతిప్ప రైతులు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ని కలిసి రాబోయే దాల్వా పంటకు నీటి ఎద్దడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందించి అధికారులతో సమావేశం నిర్వహించి రైతులకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కోరుకొండ బాలయోగి, కోరుకొండ ఆనందరావు, మెల్లం చిన్న,గిడ్ల వెంకన్న,ములపర్తి అప్పారావు, బస్సా మాణిక్యాలు తదితరులు పాల్గొన్నారు.



# వసంతవాడ, పులిదిండి గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర.

## - నోడల్ అధికారి, ఎంపీడీవో నాతి బుజ్జి.

**ఆత్రేయపురం, నవంబర్ 27( ప్రభాత వార్త )**

ఆత్రేయపురం మండలం వసంతవాడ,పులిదిండి గ్రామాలలో సోమవారం డే- నోడల్ అధికారి, ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమము అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. ఇందులో ఇందులో బిజెపి నాయకులు అయ్యాజీ వేమ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈవో పి ఆర్ ఆర్ డి శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీను రాజు, వసంతవాడ సర్పంచి గాదిరాజు రామకృష్ణంరాజు, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు పెన్మచ్చ బంగారు రాజు, పులిదిండి గ్రామ సర్పంచ్ కనుమూరి సూర్య సుందర సీతాకుమారి, బిజెపి నాయకులు చేకూరి రమేష్ వర్మ, సహకార సొసైటీ అధ్యక్షులు పి సత్యనారాయణ రాజు, మండల విద్యాశాఖ అధికారులు పి వరప్రసాదరావు,పి సాహెబ్, హౌసింగ్ఏ ఇ వి. వెంకట రెడ్డి, ఆత్రేయపురం పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ పి.సౌమ్య, ఆయుష్ వైద్యాధికారిని డాక్టర్ విజయ కుమారి, ఎం పి హెచ్ ఎస్ సూర్యనారాయణ, సిహెచ్సి టి అరుణ్ కుమారి, పి చంటమ్మ, వి కుమారి, పి శారద ప్రధానోపాధ్యాయులుసి హె చ్ విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శులు పి సత్యనారాయణ రెడ్డి, శివారెడ్డి, వెంకట్ రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



# ఘనంగా రావులపాలెం ఓం శాంతి ఆశ్రమం 33వ వార్షికోత్సవం - సంస్థ సభ్యులకు ఘన సత్కారం





**రావులపాలెం, నవంబర్ 27 (ప్రభాతవార్త) :**

ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం రావులపాలెం శాఖ 33 వసంతాల వార్షికోత్సవం, 150 పౌర్ణమి యోగ తపస్యా భట్టి పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం స్థానిక మల్లిడి కనికిరెడ్డి కన్వెన్షన్ హాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శాఖ ఇన్చార్జి బి.కె భవానీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థలో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తూ రాజయోగ అభ్యాసంలో తమ జీవితాన్ని నడిపిస్తున్న 50 మందిని సన్మానించారు. అలాగే శాఖను విజయవంతంగా నడుపుతున్న బి.కే.భవానీని ఘనంగా సత్కరించారు. వార్షికోత్సవ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా సందర్భంగా పరమేశ్వరునికి కార్తీక దీపారాధన చేసారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి మాట్లాడుతూ ఓం శాంతి ఆశ్రమంలో ఆధ్యాత్మిక చింతనతో పాటు సోదర భావం వెల్లివిరుస్తుందని అన్నారు. 1990లో రావులపాలెంలో ప్రారంభమైన ఓం శాంతి ఆశ్రమం 33 ఏళ్ళు పూర్తి చేసుకోవడం సంతోషదాయకం అన్నారు. అలాగే మౌంట్ అబూ నుంచి వచ్చిన బ్రహ్మకుమార్ కృష్ణమూర్తి, దిల్ రెడ్డి, వివిధ ప్రాంతాలకు చెందిన సంస్థ ప్రతినిధులు రాజయోగిని, రజనీ, అన్నపూర్ణ, శివలీల తదితరులు మాట్లాడుతూ పరమత్మ నేర్పించే జ్ఞాన రాజ యోగాలను తెలుసుకుని ప్రతి ఒక్కరూ జీవితాన్ని సుఖ సంతోషాలతో సాగిస్తూ పరమాత్మా ప్రేమకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. తొలుత స్వామి వారి రథంతో బ్రహ్మ కుమారీలు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నాలుగు జిల్లాలకు చెందిన బ్రహ్మకుమారీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, కర్రి వీర్రెడ్డి, కర్రి సుబ్బారెడ్డి, చిన్నం చంద్రారెడ్డి, చిర్ల కనికిరెడ్డి తదితర స్థానిక ప్రముఖులు, పాల్గొన్నారు.

# ఆత్మీయ మహాసభ సన్నాహక సమావేశం.

**మామిడికుదురు.నవంబర్27 ప్రభాతవార్త.**

రాజోలు నియోజకవర్గం లోని మామిడికుదురు మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు సోమవారం మాదిగల విస్తృత సమావేశం జరిగింది. డిసెంబర్ 11 వ.తారీఖున అమలాపురం కొంకాపల్లి శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరిగే "హలో మాదిగ చలో అమలాపురం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మాదిగ మాదిగ ఉపకులాల రాజకీయ ఆత్మీయ మహాసభ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ముఖ్య అతిథిగా విచ్చేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన మాదిగ పెద్దలు,నాయకులు యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

**యు. కొత్తపల్లి, సెప్టెంబరు 27ప్రభాతవార్త :**

కేంద్రం ద్వారా అర్హులైన వారికి అందించే 17 రకాల పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో వెంకటనారాయణ అన్నారు. వాకతిప్ప రైతు భరోసా కేంద్ర వద్ద సోమవారం కుతుకుడుమిల్లి, వాకతిప్ప గ్రామాల వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ రథ్ అన్న యోజన, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, అటల్ పెన్షన్ యోజన, నానో ఫెర్టిలైజర్స్ వంటి 17 రకాల కేంద్ర ప్రభుత్వాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కుతుకుడుమిల్లి, వాకతిప్ప సర్పంచులు కర్రి చిన్నారావు, పాలాని దొరబాబు, వాకతిప్ప ఎంపీటీసీ నాగమహేశ్వరి, మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్, వ్యవసాయ శాఖ అధికారి జోగిరాజు, ఈఓపిఆర్డి భాస్కరరావు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

## జనసంద్రంగా మారిన రత్నగిరి- సుమారు రెండు లక్షల మంది భక్తులు హాజరు

**అన్నవరం,( శంఖవరం )నవంబరు 27 ప్రభాతవార్త**

సత్యదేవుడు కొలువై ఉన్న రత్న, సత్య గిరిలు ఆధ్యాత్మిక హరిత సిరులతో ఆలరారుతున్నాయి. అత్యంత మహిమాన్వితమైన ప్రాధాన్యత ఉన్న సత్యదేవుని కొండ చుట్టూ ప్రదక్షిణ చేస్తే సర్వ పాపాలు హరిస్తాయని, కోటి జన్మల పుణ్యఫలం దక్కుతుందని, భూప్రదక్షిణ చేసినంత ఫలితం ఉంటుందని భక్తుల విశ్వాసం. దీనితో కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన గిరి ప్రదక్షణకు ఆశేష భక్తజనం తరలి రాగా, రత్నగిరి జనసంద్రంగా మారిపోయింది. గతఏడాది సూర్యగ్రహణం కారణంగా ఉదయం 9:30కే గిరిప్రదక్షిణ ముగింపు చేయడంతో ఇతర జిల్లాల భక్తులు పూర్తిస్థాయిలో పాల్గొనలేకపోయారు దాంతోఈ ఏడాది భక్తులు గిరిప్రదక్షిణలోవిశేష సంఖ్యలో పాల్గొన్నారు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీపై ఆశీనులు గావించి, మేళ తాళాలతో మెట్ల మార్గంలో తొలి పావంచాల వద్దకు తీసుకువచ్చి, స్వామి, అమ్మవార్లకు వైదిక బృందం ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామచంద్ర మోహన్ ఉదయం 8 గంటలకు జెండా ఊపి గిరి ప్రదక్షిణకై సత్య రథాన్ని ప్రారంభించారు. అప్పటికే భారీ సంఖ్యలో భక్తులు అన్నవరం చేరుకోవడంతో ప్రధాని రహదారి కిక్కిరిసింది. ముందుగా పల్లకిలో స్వామి అమ్మవార్లు వెళ్ళగా, వీరి వెంటే సత్య రథం, ఆశేష భక్తజనం సత్యదేవుని నామస్మరణ చేస్తూ తరలి వెళ్ళారు. గిరి ప్రదక్షణ ఆర్టీసీ కాంప్లెక్స్, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సాక్షి గణపతి ఆలయం మీదుగా జాతీయ రహదారి పైకి చేరుకుని రవాణా శాఖ కార్యాలయం అనంతరం బెండపూడి పొలిమేరలో గల పోలవరం కాలువ వెంట పంపా తీరానికి చేరుకుని అక్కడినుండి పాత ఘాట్ రోడ్డు మీదగా తొలి పావంచాల వద్దకు చేరుకుని మెట్లు మార్గంగా ప్రధాన ఆలయానికి స్వామి అమ్మవారు చేరుకోవడంతో గిరి ప్రదక్షిణ ముగిసింది. ఈ ప్రదక్షిణ సమయంలో దేవస్థానం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేదికల వద్ద స్వామి, అమ్మవార్లను నిలిపి పూజలు నిర్వహించారు.. గిరి ప్రదక్షిణకు తిరిగే భక్తులకు దేవస్థానం సిబ్బంది వాటర్ బాటిళ్ళు, ఫలహారం ఏర్పాటు. పోలవరం కాలువ వెంటే పలు స్వచ్ఛంద



సంస్థలు పండ్లు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించారు. వైద్య ఆరోగ్యశాఖ గిరిప్రదక్షిణ జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. గిరి ప్రదక్షిణకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు, స్వాములు, మహిళలు లక్షలాదిగా తరలి రావడంతో భక్తజనంతో రత్నగిరి పులకించింది. పలు కోలాట సమాజాల భక్తి గీతాలు, స్వాముల చరణ ఘోష మధ్య సత్యదేవుని గిరి ప్రదక్షిణ ఉత్సవం అత్యంత ఆధ్యాత్మికంగా, ఉత్సాహభరితంగా సాగింది. గిరి ప్రదక్షణలో స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్వచంద్ర ప్రసాద్ శంకవరం ఎంపీపీ పర్వత రాజబాబు దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్ పాలకవర్గ సభ్యులు తోపాటు పలువురు ప్రముఖులు గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు ట్రాఫిక్ మళ్లింపు సత్యదేవుని గిరి ప్రదక్షిణ దృష్ట్యా పెద్దాపురం డిఎస్పి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు సిఐ ఆధ్వర్యంలో అన్నవరం ఎస్సై తన సిబ్బందితో బెండపూడి గ్రామం ఒకవైపు ప్రధాన రహదారిని మూసివేసి, భారీ వాహనాలను దారి మళ్లించి అన్నవరం గ్రామంలోకి ప్రవేశం లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.

# భక్తులతో కటకటలాడిన శివాలయాలు

**శంఖవరం నవంబర్ 27 ప్రభాతవార్త**

పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని శివాలయాలు భక్తులతో కిటకిటలడాయి. మండలంలోని కత్తిపూడి గ్రామంలో గల కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం...కార్తీక మాసం సోమవారం పౌర్ణమికావడంతో శివాలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు దర్శనాలు ప్రారంభమయ్యాయి.. ఆలయ అర్చకులు సుబ్రమణ్య కుమార్ శర్మ స్వామివారికి ముందుగా మహన్యాస పూర్వక అభిషేకం నిర్వహించి సర్వదర్శనాలు



ప్రారంభింపజేశారు. అభిషేకాలు చేసుకునేవారు భక్తులు, అయ్యప్ప స్వాములు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ కమిటీ సేవా సమితి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.... స్వామివారికి అలంకరించిన తీరు విశేషంగా ఆకట్టుకుంది వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి పంచ హారతులు నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలను భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి నీ దర్శించుకున్నారు.

# సౌత్ రీజియన్ "భారత్ కో జానో" క్విజ్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు

**తుని ( శంఖవరం) నవంబర్ 27 ప్రభాతవార్త**

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, కాపులుప్పాడ, విశాఖపట్నం నందు ఆదివారం నాడు నిర్వహించిన సౌత్ రీజియన్ "భారత్ కో జానో" క్విజ్ పోటీలలో జూనియర్స్ విభాగంలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు - అజితేష్ త్రిపాఠీ (8 వ తరగతి) మరియు కామిరెడ్డి గణేష్ పార్థు (7 వ తరగతి) ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ క్విజ్ పోటీల నందు విద్యార్థులకు భారతదేశం యొక్క పురాతన మరియు ఆధునిక వైభవం, భారతదేశ



సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయాలు మరియు వర్తమాన వ్యవహారాలు అనే అంశాలపై దక్షిణ భారతదేశం లోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గోవా రాష్ట్రాల నుండి ప్రాంత్ స్థాయి విజేతలు 8 బృందాల విద్యార్థులు పాల్గొనగా తమ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించడం హర్షణీయమని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం నవంబర్ 27, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం సుభద్ర నగర్ లో సోమవారం జరిగిన వన సమారాధనలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా సుభద్రా నగర్ లో మేడిశెట్టి గోవిందు ఆధ్వర్యంలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే గొల్లపల్లి ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గొల్లపల్లి ని సుభద్ర నగర్ గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు.



# లోకేష్ యువగళం పునఃప్రారంభం.

## మూడు నియోజకవర్గాల్లో సాగిన యాత్ర





**అమలాపురం,నవంబరు27,ప్రభాతవార్త.**

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో మూడు నియోజకవర్గాల్లో జరిగింది. ఉదయం 10. 19 నిమిషాలు ముహూర్తం గా రాజోలు మండలం పొదలాడ నుండి యువగలం పాదయాత్ర కొనసాగింది. రాజోలు ,పి గన్నవరం ,అమలాపురం నియోజకవర్గాల్లో సాగిన ఈ పాదయాత్రలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. టిడిపి ,జనసేన పార్టీలకు చెందిన నాయకుల తో పాటు ఆయా ప్రాంత ప్రజలు స్వాగతం పలికారు. రాజోలు నుంచి ప్రారంభమైన పాదయాత్ర తాటిపాక సెంటర్లో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తర్ శంషాబాద్ పోరాటాలు టిడిపికి కొత్త కాదనిఅన్నారు. తమ కుటుంబాన్ని కేసులు తో ఇబ్బందులుపెట్టాలని చూశారని ఆరోపించారు.టిడిపి, జనసేన నాయకులను అణగతొక్కేందుకు ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేశారని విమర్శించారు. తమ కుటుంబం పై కేసులు పేరుతో బెదిరించారని అటువంటి వారికి తాను భయమేంటో పరిచయం చేస్తానని లోకేష్ హెచ్చరించారు. రానున్న జనసేన టిడిపి ప్రభుత్వం లో ప్రజలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.తాటిపాక, మామిడికుదురు,నగరం మీదుగా పాశర్లపూడిలో భోజన విరామం తీసుకున్నారు.అనంతరం బాడవ,బ్రిడ్జి మీదుగా అమలాపురం నియోజకవర్గంలో ప్రవేశించారు. పాశర్లపూడి బ్రిడ్జి వద్ద టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.బోడసకుర్రు నుండి పేరూరు వరకు యాత్ర సాగింది. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె అచ్చం నాయుడు,నేతలు పత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమా, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, కొల్లు రవీంద్ర తదితరులు పాల్గొని పాదయాత్ర కి సంఘిబావం ప్రకటించారు.

# ఫిబ్రవరి నాటికి మరో 15 వేలు జగనన్న కాలనీలో గృహప్రవేశాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్ నవంబర్ 27 (ప్రభాతవార్త):**

జిల్లాలోని జగనన్న కాలనీలలో వచ్చే ఫిబ్రవరి నాటికి మరో 15 వేల మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసేందుకు రానున్న రెండు మాసాల్లో మెగా హౌసింగ్ డ్రైవ్ చేపట్టి నిర్మాణాలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ హౌసింగ్, సమన్వయ శాఖల అధికారులు, నిర్మాణ సామగ్రి సరఫరాదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రానున్న రెండు నెలల్లో చేపట్టవలసిన గృహనిర్మాణ ప్రణాళిపై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వచ్చే ఫిబ్రవరి నెలలో మరో విడత సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించనున్నాని, ఈ కార్యక్రమాల్లో సుమారు 15 వేల మంది లబ్దిదారులచే గృహప్రవేశాలు నిర్వహించాలని లక్ష్యం నిర్ధేశించడం జరిగిందన్నారు. ఈ మేరకు గృహాల నిర్మాణం పూర్తి చేసేందుకు హౌసింగ్ అధికారులు లబ్ధిదారులను చైతన్య పరచాలని, స్వయం సహాయ బృందాల ద్వారా వారికి రుణాలు కల్పించాలని సూచించారు. మండల స్థాయిలో ఎఈలు సమావేశాలు నిర్వహించి, కాలనీల వారీగా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్మాణాలు వేగవంతంగా జరిపేందుకు సిమ్మెంట్, ఇటుకలు, ఇసుక, మెటల్, ఇనుము తదితర సామాగ్రి సరఫరా సంస్థలతో తగినంత ముందుగా సంప్రతించి సరఫరాలో ఎటువంటి కొరత రాకుండా చూడాలన్నారు. ఇటుకల ఉత్పత్తి పెంచేందుకు తయారీదారులకు జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ప్రత్యేక రుణాలు కల్పించాలని సదరు సంస్థ జిల్లా మేనేజర్ కు సూచించారు. అలాగే గృహనిర్మాణ కార్యక్రమాలకు ఇసుక, కంకర లను ప్రత్యేక ప్రాధాన్యతగా సరఫరా జరిగేట్లు చూడాలని మైనింగ్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ సిఈ జి.వి.ప్రసాద్, పిడి వై.శ్రీనివాస్, ఈఈలు, డిఈలు, ఎఈలు, కాకినాడ ఆర్డిఓ ఇట్ల కిషోర్, జియం డిఐసి మురళి, కార్మిక, మెప్మా, డిఆర్డిఏ తదితర సమన్వయ శాఖల అధికారులు, నిర్మాణ సామగ్రి సరఫరా దారులు పాల్గొన్నారు.



# అధికారులు ఇంత అలసత్వమా?

## నిలదీతే అజెండా గా మున్సిపల్ సమావేశం



**అమలాపురం టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త.**





అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యింది. ఈ సమావేశంలో ముందు గా వార్డుల్లో చెత్త పన్నుల వసూలు విషయం లో అధికారుల అలసత్వమే కారణమని కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వలన మున్సిపల్ ఆదాయానికి గండి పడోతోందని అన్నారు. వీధి లైట్లు కొత్తవి అమర్చిన వారం రోజుల్లో కాలిపోతున్నాయని, మంచి బ్రాండ్ కాకపోవడం తో ఇలా జరుగుతున్నాయని కౌన్సిలర్ గొవ్వాల రాజేష్ కుమార్, మట్టపర్తి నాగేంద్ర లు ప్రశ్నించారు. ఇక నుండి మంచి బ్రాండు వీధి లైట్లకు ఆర్డర్ పెట్టాలన్నారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ అలాగే కొంత మంది అధికారులు లేకుండా మున్సిపల్ కార్యాలయం ఎలా పని చేస్తోందని పశ్నించారు. కోట్లు పనులకు టెండర్లు వేసినా ఒక్క పని కూడా చేయడం లేదు.. ఈ కౌన్సిల్ కు మరో కోటిన్నర పనులకు టెండర్లు పిలిచారు. చేయని పనులకు టెండర్లు ఎందుకు అంటూ దేశం కౌన్సిలర్ అబ్బిరెడ్డి చంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, అధికార పక్షం సభ్యులు , ప్రతిపక్ష పార్టీ సభ్యులు , మున్సిపల్ డి ఇ నాగ సతీష్, అసిస్టెంటు ఇంజనీర్లు, జేఇ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వో

**కిర్లంపూడి/గండేపల్లి నవంబర్ 27 (ప్రభాతవార్త):**



కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమరాయణంపేట కు చెందిన బుద్ధ జయ ఆదినారాయణ అనే రైతుకు పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చేందుకు కిర్లంపూడి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వో వై లక్ష్మీదేవి 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీంతో ఆ రైతు ఏసీబీ ని ఆశ్రయించారు.ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య నేతృత్వంలో పాలెం గ్రామంలో రైతు వద్ద నుండి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా దాడి చేసి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు, వి ఆర్ వో వై లక్ష్మి దేవి ని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ఏసిబి అడిషనల్ ఎస్పీ సౌజన్య మాట్లాడుతూ సోమరాయణంపేట కు చెందిన రైతు స్పందనకు ఫిర్యాదు చేయడంతో ముందుగా వేసిన పథకం ప్రకారం రైతుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 23 వేలు రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా దాడి చేసి డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు,విఆర్ఓ వై లక్ష్మి దేవి ను అదుపులోనికి తీసుకున్నామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరినైనా లంచం అడిగితే రాజమండ్రి లో ఏసిబి కార్యాలయంలో సంప్రదించవచ్చునని,లేనిపక్షంలో స్పందనలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు.లంచం తీసుకున్నా,లంచం అడిగి లబ్ది దారులను ఇబ్బందులు పెట్టినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# సీఎం జగన్ ప్రజల ఆరోగ్యానికి ఎలా పెదపీఠ వేసారో, పశువుల ఆరోగ్యానికి పెద్ద పీఠవేస్తున్నారు

**హెూం మంత్రి తానేటి వనిత**

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

మూగజీవులైన పాడి పశువుల ఆరోగ్యం కోసం ఎంత గానో ఆలోసించి వాటి కొరకు అంబులెన్స్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి కి దక్కుంతుందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి డా. తానేటి వనిత పేర్కొన్నారు. సోమవారం నగరంలోని తుమ్మలావ పశువైద్యశాలలో రు.35.95 లక్షల రూపాయలతో నిర్మించిన ఏరియా పశు వైద్యశాల నూతన భవనాన్ని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్ రామ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యానికి ఎలా పెద్దపీఠ వేసారో, పశువుల ఆరోగ్యానికి పెద్ద పీఠవేస్తున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరెడ్డి ప్రవేశ పెట్టిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీని జగనన్న కొనసాగిస్తూ ఇంకా మరికొన్ని వ్యాధులను అందులో చేర్చి ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా సచివాలయాల పరిధిలో ప్రజల ముంగిటికే వైద్యసేవలను సీయం జగనన్న అందించారన్నారు. ప్రజల పక్షాణ ప్రజాఆరోగ్యం కొరకు 104,108 ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రజారోగ్యంమే లక్ష్యంగా ప్రతి వ్యాధిని ఆరోగ్య శ్రీలో పెట్టి వారికి ఖరీదైన వైద్యసేవలందించాలనే సీయం ఆశయం అన్నారు. అదేవిధంగా పశువుల ఆరోగ్యం కోసం ఇంతగా ఆలోచించిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఎవరు లేరని అన్నారు. పుశు పోషకులకు చేయూతగా వారి పాడి పశు వులకు సైతం అంబులెన్స్ లు పెట్టి వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పాడిరైతులకు మేలు చేసే విధంగా ఈ ఆసుపత్రులు పని చేస్తాయని తెలిపారు. రైతులకు సచివాలయాలలో వెటర్నరీ వైద్యం ద్వారా మూగజీవాల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. నాబార్డ్ నిధులు 35.95 లక్షల రూపాయలతో పశువైద్యశాలలు నిర్మించడం శుభపరిణామని మంత్రి డా.తానేటి వనిత పేర్కొన్నారు. డా. వైఎస్సార్ సంచార పశుఆరోగ్య సేవ క్రేంద రు. 240.69 కోట్ల వ్యయంతో నియోజకవర్గానికి 2 వహనాలు చొప్పున 175 నియోజకవర్గాలకు 340 పశు ఆరోగ్య సేవ సంచార వాహనాలను అందించడం జరిగిందన్నారు. మూగ జీవుల అనారోగ్యానికి గురైనపుడు వెంటనే వెంటనే గుమ్మ వద్దే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 1962 ట్రోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా పశు పోషకులకు వారి పశులకు వైఎస్సార్ పశు బీమా పథకం అందిస్తున్నామని మంత్రి



పేర్కొన్నారు. మూగ జీవులపై ప్రతీ ఒక్కరూ మానవత్వాన్ని చూపాలని, వాటిని చంపే హక్కు ఎవరికీ లేదని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. ఆవులను, గేదెలను ఉదయం పాలు పితికిన తర్వాత రోడ్లపై వదిలేస్తున్నారని, అవి ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ సామాగ్రిని, వ్యర్థ పదార్థాలను తినడం వల్ల రకరకాల వ్యాధులతో బాధపడడమే కాకుండా వాటి పాలవల్ల ప్రజలకూ అనేక రకాలైన రోగాలు, ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పశు వైద్యులపై ఎంతో ఉందన్నారు. తమ శక్తి ఉన్నంత వరకూ యజమానికి పాల ద్వారా ఆర్థికంగా సహకరించే పశువులు వట్టిపోతే మాత్రం వధ శాల (కబేళా)కు పంపడం చాలా బాధాకరమని అన్నారు. వాటిని చివరి వరకూ చూడాల్సిన బాధ్యత వాటి యజమానిదేనని అన్నారు. వట్టిపోయిన పశువులను చాలా బాధ్యతాయుతంగా పరిరక్షించేందుకు కొంతమంది పెద్ద రైతులు, సంస్థలు ముందుకు వస్తున్నాయని వారికైనా అప్పగించాలని సూచించారు. వైద్యుల కోరిక మేరకు 'పాలి క్లినిక్' గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి అన్ని విధాలా సహకరిస్తానని ఎంపీ తెలిపారు. శాఖాపరంగా ఎటువంటి సమస్యలు ఉన్నా సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. పశువులకు రక్షిత గోదావరి నీటిని పంపే ఏర్పాట్లు చేస్తామని వైద్యుల విజ్ఞప్తి పై హామీ ఇచ్చారు. రాజమండ్రి ఏరియా పశువైద్యశాలకు సంబంధించిన స్థలంలో కొంత మేర ఆక్రమణలకు గురైనట్లు తెలిసిందని, న్యాయపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణాన్ని నిశితంగా పరిశీలించి, వైద్యులకు తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ జేడీ డాక్టర్ ఎస్టీజీ సత్య గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# తన కుమారుని మృతి రాజకీయం చేయొద్దు

**-మాజీ మంత్రి కురసాల కన్నబాబు,**

**సోదరుడు కళ్యాణ్ కి డాక్టర్ మృతికి సంబంధం లేదు**

**-కొడుకును కోల్పోయిన బాధలో ఏవేవో ఆరోపించాను.**

**-మృతుడు డాక్టర్ కిరణ్ తల్లి శేషారత్నం వెల్లడి**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**నవంబర్ 27 (ప్రభాతవార్త):**

వివాదస్పదమైన కాకినాడ డాక్టర్ శ్రీ కిరణ్ ఆత్మహత్య మృతి పై స్పష్టత ఇచ్చిన తల్లి శేషారత్నం.తన కుమారుడు మృతికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కురసాల కన్నబాబుకు అతని సోదరుడు కళ్యాణ్ కి ఎలాంటి సంబంధం లేదని మీడియా కు వెల్లడించింది.తన కుమారుడు మృతిని రాజకీయం చే య్యవద్దని వేడుకున్నారు.





చేవెళ్లలో ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

# చేవెళ్లకు పాలమూరు ఎత్తిపోతల నీరు

## 111 జిఒను సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

## ఒకే విడతలో చేవెళ్లకు 'దళితబంధు' నిధులు

## చేవెళ్ల ప్రజా ఆశీర్వాదసభలో సిఎం కెసిఆర్

**చేవెళ్ల, నవంబరు 27, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయిందని, త్వరలో చేవెళ్లకు పాలమూరు ఎత్తిపోతల నుండి నీరును చేవెళ్లకు సరఫరా చేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్యతో కలిసి ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిఎం కెసిఆర్ మాట్లాడుతూ చేవెళ్ల పరిసరా ప్రాంతాల్లో ఉన్న 111 జీఓ సమస్యను అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒకే విడతలో దళిత బందు నిధులను మంజూరు చేస్తామన్నారు. రైతులకు రైతు బందును అందించేందుకు గత ఆరు సంవత్సరాల క్రితం ప్రారంబీంచామని, రైతు బందును అపాలని కాంగ్రెస్ నేతలు పిర్యాదులు చేశారని, దీంతో ఎన్నికల సంఘం రైతు బందును ఆపి, ఈ నెల 28న రైతుబందు నిధులను విదుదల చేయాలని ఈసి అదేశించిన మళ్లీ కాంగ్రెస్ నేతు పిర్యాదు చేయడంతో రైతుబందు నిధులు ఆగిపోయిందన్నారు. రానుంది బిఆర్ఎస్ ప్రభుత్వమే రాగానే రైతు బందును కోనసాగించుకుందామన్నారు. అధికారంలోకి రావడం ఖాయం రైతుబందను యదావిదిగా కోనసాగిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం కోసమే పనిచేశామని, గత ఎన్నికల్లో మహి ఇచ్చామని, మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి భూములను అమ్ముకునేందుకు వీలుగా 111జీఓను శాశ్వతంగా తీసిస్తామన్నారు. చేవెళ్ల పరిసరా ప్రాంతాల్లో అనేక కంపనీలను ఏర్పాటు చేశామన్నారు. శంకర్‌పల్లి మండలంలో రైల్వే కోచ్‌ను ఏర్పాటు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాకు రావాల్సిన నీరును మందుగా చేవెళ్లకు వస్తాయని, ప్రజలకు పెన్షన్‌లను 5000వేలకు పెంచుతామన్నారు. రైతు బందుతో నీధులను వృదా చేస్తున్నాడని, కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తున్నారని, రైతు బందు ఉండాలంటే చేవెళ్లలో యాదయ్యను గెలిపించాలన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ రావాలంటే యాదయ్య తప్పకుండా గెలిపించాలన్నారు. చేవెళ్లలో ఏ పార్టీ గెలిస్తే అదే పార్టీ రాష్ట్రంలో అదికారంలోకి వస్తుందన్నారు. రైతులకు మెలు జరిగేందుకు ధరణీతో భూములు భద్రంగా ఉంచామన్నారు. రైతులపై అధికారం రైతుల బోటన వెలుకు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణీ తీస్తే రైతుల ఆగమైతామరు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మకుండా అలోచించి ఓటు వేయాలన్నారు. ధరణీ తీసేస్తే దళారీల రాజ్యం వసుంద్దన్నారు. రైతులకు 24 గంటలు విద్యుత్‌ను అందించి రైతు ప్రభుత్వంగా మారిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలోకి రాగానే అసేన్డ్ భూములకు పట్టాలను అందిస్తామన్నారు. చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్య విచిత్రమైన మనిషి యాదయ్య పని కోసం పట్టుపట్టే మణిషిఅన్నారు. కాలే యాదయ్య నాకు చాలా దగ్గరి మనిషి అని, అయన అడిగితే ఏది కాదనకుండా చేస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాలే యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాలే యాదయ్య చీమకు..దోమకు కూడ హని చేసే మనిషి కాదని, మంచి మంచి మనసున్న కాలే యాదయ్య గురించి మీ అందిరికి తెలుసని, ఇతర పార్టీల నాయకులు ఎలాంటి వారో అలోచించాలన్నారు. నగరానికి చేరువలో గల చేవెళ్లలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తేనే అభివృద్ధి సాద్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల ఆనితారెడ్డి, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ, జడ్‌పిటిసి మర్పల్లిమాలతీ, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

# బిజెపికి ఓటు వేస్తే బిసి అభ్యర్ధి సిఎం

## హుజురాబాద్ ప్రజలు ఉపఎన్నికలో ట్రైలర్ చూపారు

## జమ్మికుంట సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



సోమవారం జమ్మికుంటలో నిర్వహించిన విజయసంకల్ప సభలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే శాసన సభ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని, కుటుంబ పాలనకు, ప్రజాస్వామ్యానికి మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్నికలని, బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వారి కుటుంబాలలోని వ్యక్తులు సిఎంలు, పిఎంలు అవుతారని, భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తే బిసి అభ్యర్థి ముఖ్యమంత్రి అవుతాడని, బిసి సమాజం బిజెపికి పట్టంకట్టాలని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో జరిగిన సకలజనుల విజయసంకల్ప సభకు హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే అమ్ముడుపోయే పార్టీఅని, అది తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి బి టీంల కాపాడుతుందని హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనని, ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టి బిజెపిని గెలిపించాలని అమిత్‌షా కోరారు. కేసిఆర్ ప్రభుత్వం కుటుంబపాలనకే పరిమతమైందని, రాష్ట్రంలో ఆవినీతి రాజ్యమేలుతున్నదని అమిత్‌షా దుయ్యబట్టారు. రేపు రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని, కేసిఆర్ 10 సంవత్సరాల పాలనపై జరిగిన ఆవినీతిని విచారణ జరిపించి, బాధ్యులను చట్టపరంగా శిక్షిస్తామన్నారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 ఉప ఎన్నికలో హుజురాబాద్ ప్రజలు కేసిఆర్‌కు ట్రైలర్ మాత్రమే చూపించారని, ఈ నెల 30న జరగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో పూర్తిగా సినిమా చూపిస్తారని అమిత్ షా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పుడు జరిగే ఎన్నికలు ఆశామాషి ఎన్నికలు కాదని ఆయన అన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి ప్రగతిపథంలో నడుస్తుందని, అమిత్‌షా అన్నారు. రేపు 2024లో జరగబోయే ఎన్నికలలో మరోసారి మోడిని ప్రధానిగా చేసుకుందామని అమిత్‌షా ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే, బిసిని సిఎంను చేస్తాం.. ఎస్సి వర్గీకరణ చేపడతాం.. పెట్రోల్, డిజీల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తాం అంటూ అమిత్‌షా ప్రజలకు భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు ఇస్తున్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేసి, ఓబిసి, ఎస్సి, ఎస్టిలకు పంచుతామని అమిత్‌షా అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ బలమైన నాయకుడని, ఆయన గెలిపించవల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. రేపు జరగుతున్న ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు జరుగుతున్న ఎన్నికలని, కేసిఆర్ సర్కార్ ఆవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేసిఆర్ భూకబ్జాల కారును గ్యారేజీకి పంపిస్తామని అమిత్‌షా తీవ్రంగా దుయ్యబట్టారు.

# కాంగ్రెస్‌వి జూటా గ్యారంటీలు

## అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ

## కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం అంతా ఒక్కటే

## బిజెపి అధికారంలోకి రాగానే పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గిస్తాం



ఇబ్రహీంపట్నంలో బిజెపి నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న అసోం సిఎం హిమంత బిశ్వశర్మ

**ఇబ్రహీంపట్నం, నవంబరు 27, ప్రభాతవార్త:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రకటించిన ఒక్క గ్యారంటీ కూడ సరిగ్గ అమలు చేయడంలేదని ఇక తెలంగాణలో ఎలా అమలు చేసార్తని.. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలన్ని జూటా గ్యారంటీలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బిజెపి భారీ రోడ్ షో నిర్వహించింది. ఈ రోడ్ షోలో భాగంగా బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్‌ను గెలిపించాలని అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, మహారాష్ట్ర అర్ని ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి దుర్వే సందీప్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ... తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. హైదరాబద్ నుండి 3వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసోంలో పెట్రోల్ రూ.97 ఉందని తెలంగాణలో మాత్రం అదే పిట్రోల్ రూ.110 ఉందని అపైన రూ.13 కెసిఆర్ ట్యాక్స్ అని..ఆ డబ్బంత కెసిఆర్ జోబులోకి పోతున్నాయని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తరువాత దళితున్నే ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసారని విమర్శించారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని బిసి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్ని ఒక్కటేనని.. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంకే జిందాబాద్ కోడుతున్నాయని ఆరోపించారు. కెసిఆర్ ఇస్తున్న రూ.2100 వరి ధాన్యం మద్దతు ధరను బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత వరి ధాన్యం మద్దతు ధరను రూ.3100 మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు దొంగలేనని అన్నారు.

# ఖమ్మంలో రూ.9.5 కోట్లు స్వాధీనం

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త:** ఎన్నికల వేళ నోట్ల కట్టలు పట్టుబడుతున్న వరుస ఘటనలకు ఖమ్మం వేదికగా మారుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో పట్టుబడిన ఆరున్నర కోట్లు జిల్లాకు చెందిన నేతవే కాగా తాజాగా ఖమ్మంలో మరో 9.5 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశమయింది. ఐటీ, ఎలక్షన్ కమిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు జరిపిన విస్తృత తనిఖీల్లో పాలేరు నియోజకవర్గంలో రెండు ఇళ్లలో రహస్యంగా దాచిన 9.5 కోట్లు పట్టుబడ్డాయి. ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీరాంనగర్‌లో 3.5 కోట్లు పోలీసులు స్వాధీనం చేసుకోగా, ముత్తగూడెం గ్రామంలో మరో రూ.6కోట్లు పట్టుబడ్డాయి. ఈ నగదు ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకు చెందినవిగా ప్రచారం జరుగుతుంది. కాగా ఎన్నికలకు మూడు రోజుల ముందు నుండే ప్రధాన పార్టీలు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం కూడా రూ.కోట్లలో డబ్బు నిల్వలు బయటపడుతుండడం సంచలనం రేపుతోంది.

# ఎన్నికల హామీలపై అభ్యర్థుల ప్రమాణాలు

## సొంతంగా మేనిఫెస్టోల విడుదల

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈనెల 30న జరుగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లను నమ్మించేందుకు ప్రత్యేకంగా ఎన్నికల ప్రణాళికలు విడుదల చేస్తున్నారు. అంతేకాక బాండ్ పేపర్లపై సంతకాలు చేసి దేవాలయాల్లో ప్రజల సమక్షంలో ప్రమాణాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో పాటు స్వతంత్రులు కూడా ఈ పద్ధతినే పాటిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి మధిర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఎన్నికల తరువాత అమలు చేస్తానని 100 రూపాయల బాండ్ పేపర్‌పై రాసి నియోజకవర్గంలోని బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఓటర్ల ఎదుట ప్రమాణం చేశారు. అదే విధంగా జగిత్యాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న టి..జీవన్ రెడ్డి కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గెలిచిన తరువాత అమలు చేస్తానని బాండ్ పేపర్‌పై రాసి సంతకం చేసి దేవాలయంలో ప్రమాణం చేశారు. సూర్యాపేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు 50 రూపాయల బాండ్ పేపర్‌పై తానిచ్చిన హామీలను రాసి వాటిని అమలు చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. మరికొన్ని నియోజకవర్గాలలో కూడా అభ్యర్థులు ప్రమాణం చేశారు. ఇక ఎన్నికల ప్రణాళికల విషయానికి వస్తే కామారెడ్డి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకటరమణా రెడ్డి సొంతంగా మేనిఫెస్టోను రూపొందించారు.

# పెన్షనర్ల జెఎసి ప్రకటనతో మాకు సంబంధం లేదు

## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**హైదరాబాద్, నవంబరు 27,ప్రభాతవార్త:** పెన్షనర్ల జేఏసీ పేరిట ఇటీవల పలు దినపత్రికలో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు వచ్చిన ప్రకటనతో పెన్షనర్ల కోఆర్డినేషన్ కమిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్ర శేఖర్ సోమవారం ఒప్రకటనలో తెలిపారు. తమతోపాటు మరో పదిపెన్షనర్ సంఘాలు అనుబంధ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పడ్డాయని దీనికి భిన్నంగా ఏమాత్రం ఉనికి లేని సభ్యత్వం లేని కొంతమంది వ్యక్తులు పెన్షనర్ల అందరి పక్షాన ఒకపార్టీకి అనుకూలంగా ప్రకటన ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయం

## మంత్రి మహేందర్‌రెడ్డి

**కొడంగల్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్లో ఘన విజయంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతు రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజలకు నమ్మకం కలిగిందన్నారు. కోస్గీలో నిర్వహించిన ప్రియాంక గాంధీ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. సభకు స్పందన లేదని, తాండూర్, పర్గి, నారాయణ పేట్‌లతోపాటు పక్క రాష్ట్రం కర్నాటక నుంచి జనాలను తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్దితిలో లేరని, రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చేలేదని తేల్చి చెప్పారు. కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఓటమి భయం పట్టుకుందని ,ఓటమి ఖాయం కావడంతో దాడులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. హైద్రాబాద్ మాజీ మేయర్ బాబా ఫసియోద్దిన్‌పై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్ప డడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని హితవు చెప్పారు. నరేందంార్రెడ్డికి ప్రజలో మంచి ఆదరణ లభిస్తున్నదని, రెండవ సారి ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో బీఆర్ ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్, కరాటే రాజు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

# డ్రామాలు ఆడుతోన్న కాంగ్రెస్, బిఆర్ఎస్

## ఈ విషయం ప్రజలకు అర్ధమైంది

## కెసిఆర్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా

## చివరి నిమిషంలో బరిలోకి రేవంత్‌రెడ్డి:

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఇది, కానీ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కలిసి డ్రామాలు ఆడుతూ ప్రజలను నష్టపరుస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రెండు పార్టీల పాలన చూసి తెలంగాణ ప్రజలు ఎలాంటి పొరపాటు లేకుండా ఓటు వినియోగించుకోవాలన్నారు. గత పది సంవత్సరాలుగా మోడి ప్రభుత్వం ఆదర్శంతమైన నీతివంతమైనా పాలనా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందిస్తుంది ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలన్నారు. ఊడు పార్టీల పాలనను బేరీజు వేసుకుని తెలంగాణ భవిష్యత్తుకు, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నిర్ణయం తీసుకోవాల్సింది కోరుతున్నారన్నారు. ఏ మాత్రం పొరపాటు జరిగినా, ఏ మాత్రం నష్టం జరిగినా, తెలంగాణ భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. వీళ్లిస్తున్న ఏ గ్యారంటీలను కూడా అమలు చేయలేరన్నారు. మోసపూరితమైన వాగ్దానాలు చెప్పి డ్రామాలు ఆడుతున్నాయన్నారు. బిజెపి గెలవకుండా ఉండేందుకు మజ్లీస్ మద్యవర్తిత్వంతో ఈ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. మోడిని అడ్డుకోవడమే వారి లక్ష్యం అన్నారు. ప్రజలు ఈరెండు పార్టీల నిజస్వరూపాన్ని గమనించి నిష్పక్షికంగా మోడి చేస్తున్న పరిపాలనను గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో మార్పు స్పష్టంగా కనబడుతోందని, మోడి గజ్వేల్, కామారెడ్డి సభల్లో ప్రసంగించారన్నారు. అవినీతి, కుటుంబ రాజకీయాలను తెరదించాలంటే కెసిఆర్‌ను ఓడించాలన్నారు. దీనికి అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. యువతలో మంచి ఆదరణ ఉందన్నారు. కెసిఆర్ గెలిచే ప్రసక్తే లేదన్నారు. కెసిఆర్, గజ్వేల్, కామారెడ్డి రెండు చోట్ల ఓడిపోతున్నాడన్నారు. మా బిజెపి అభ్యర్థులు రెండు చోట్ల మంచి మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. కెసిఆర్‌ను గెలిపిచేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా రేవంత్‌రెడ్డి చివరి నిమిషంలో బరిలో దిగాడన్నారు. నామినేషన్ పర్వం నుంచి నిన్నటి నిర్మల్ సభ వరకూ చూస్తే బిజెపిపై ఎంత దుష్ప్రచారం చేస్తున్నా, అన్ని వర్గాలు బిజెపితోనే ఉన్నాయనేది స్పష్టమవుతుందన్నారు. 30వ తేదిన జరిగే పోలింగ్‌లో బిజెపి ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. ఈ అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు తెరవెనుక ఎన్నికుట్రలు పన్నుతున్నా, వీటిని ప్రజలు అర్ధం చేసుకుంటున్నారన్నారు. పదేళ్లకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది, పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో చర్చించకుండా, డబ్బులు, మద్యం పంచడం, అమలు కానీ హామీలివ్వడం ద్వారా గెలుద్దాం అనుకుంటున్నారు. మా మేనిఫెస్టోలో తెలంగాణ సమగ్రాభివృద్ధికి సంబంధించిన వాస్తవ, చేయగలిగే అంశాలను మాత్రమే ప్రస్తావించాం అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, వీళ్ల తోకపార్టీ మజ్లీస్ కలిసి బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ చూస్తే కెసిఆర్ ఉపన్యాసాలు చూస్తే ఈరెండు పార్టీలు ఓట్ల కోసం ఏమేం చేస్తున్నాయో అర్ధమవుతుందన్నారు. ఒక్క కెసిఆర్ కాదు, వంద మంది రాహుల్‌గాంధీలు వెయ్యిమంది ఒవైసలు వచ్చినా 2024లో మోడి ప్రధాని కాకుండా ఆపలేరు అన్నారు.

# 'రైతుబంధు' ఆపాలని ఎక్కడా చెప్పలేదు

## టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 26,ప్రభాతవార్త:** హరీష్‌రావు మైండ్ బ్లాక్‌అయింది. కెటిఆర్ ఏమో అవగాహన లేకుండా 29 దీక్షా దివస్ చేస్తా అంటూ ప్రకటనలు చేస్తున్నారు రైతుబంధు ఆపాలని మేం ఎక్కడ ఎవరిని పేర్కొనలేదు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరజంన్ అన్నారు. రైతుబంధకు అనుమతి ఇస్తూ నిబంధనలు విధించింది ఎన్నికల ప్రచారంలో వాడుకోవద్దని హరీష్‌రావు మైండ్‌బ్లాక్ అయి దానిని ఎన్నికల అస్త్రంగా వాడుకోబోయాడు ఈ విడియోను ఎన్నికల కమీషన్‌సిఈవోకు తెలిపాం బిఆర్ఎస్ ఫేక్ ప్రచారం చేస్తున్నది మేము ఆ లెటర్‌పై సైబర్ క్రైంకి పిర్యాదు చేస్తాం. రైతుబంధుపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు మేం ఖండిస్తున్నాం. రేపు సాయంత్రం 5నుంచి నిశ్శబ్దం మీరు దీక్షా దివస్ ఎలా చేస్తారు అని ప్రశ్నించారు. కెసిఆర్ ఇటీవల వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల ఫలితాలను సూచిస్తున్నాయి. మా హామిలకు కాంగ్రెస్ అదిష్టానం బాధ్యత వహిస్తుందని ఖర్గే తెలిపారు.

రేవంత్‌రెడ్డి రైతువ్యతిరేకంగా లేఖరాయడు : మహేష్‌కుమార్‌గౌడ్

రైతుబంధు ఆపాలని ఎన్నికల కమీషన్ తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో తనకు లబ్దికలిగేలా చేసుకుంటున్నదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రైతులకు వ్యతిరేకంగా లేఖలు రాయడు. రేవంత్ పేరుతో ఫేక్‌లెటర్ సృష్టించి ప్రచారంచేస్తున్నారు. రైతుబంధుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. మేం అక్టోబర్‌లో ఇవ్వాలని కోరాం. బిజెపి బిఆర్ఎస్ రైతుబంధుపై ఆడుతున్న నాటకం. రైతేరాజు కాంగ్రెస్ నినాదం అని ఆయన గుర్తుచేశారు. మేం అధికారంలోకి రాగానే 15వవేల రూపాయలు ఇస్తాం

**రైతుబంధును పోలింగ్‌తో ముడిపెట్టారు : టిపిసిసి అధికార ప్రతినిధి**

రైతుబంధును పోలింగ్‌కి ముడిపెడుతు మాట్లాడటంతో ఎన్నికల సంఘం సూమోటోగా తీసుకొని ఆపి వేసిందని టిపిసిసి అధికార ప్రతినిధి రామచంద్రారెడ్డి తెలిపారు. రైతుబంధు ఆగిపోవడానికి కాంగ్రెస్‌కు ఏలాంటి సంబంధంలేదని తెలిపారు.

# తెలంగాణ నిజాం నవాబ్ కెసిఆర్

## కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ..

## సిఎం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## సిడబ్ల్యుసి సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి జైరామ్ రమేష్

**వికారాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణను గతంలో ఏడుగురు నవాబులు పాలించారని, ఇప్పుడు 8వ నిజాం నవాబుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మెంబర్, కేంద్ర మాజీ మంత్రి జైరామ్ రమేష్ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ పట్టణంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో నవాబులు హైదరాబాద్ ం గడిగా చేసుకుని పాలిస్తే.. ఇప్పుడు కేసీఆర్ గద్వాల్ లో ఫామ్ హౌస్ ం గడిగ మలుచుకుని నవాబు పాలన సాగిస్తున్నారని అన్నారు. నవంబర్ 30 తర్వాత కేసీఆర్ గడి కూలిపోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, దాదాపు 60 సీట్లకు పైబడి తెలంగాణలో తమ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇతర పార్టీల అవసరం లేకుండా సంపూర్ణ మెజారిటీతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం నాలుగు చక్రాల వాహనంపై ఊరేగుతున్నారని, ఎన్నికల్లో ఒక్కొక్క చక్రం ఊడి బీఆర్ఎస్ పార్టీ కూలుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్, కవితలతో కలిసి వాహన ఏర్పాటు చేశారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతులేని అవినీతి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతి కుంభకోణంలో జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శాశ్వత అభివృద్ధి పథకాలను చేపట్టినట్లు గుర్తు చేశారు. క్యాలెండర్ లో పొందుపరిచిన విధంగా విడతల వారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ మినహా ఏ శాఖలో ఇప్పటివరకు కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, రత్నారెడ్డి, నర్సింహులు, రాజశేఖర్ రెడ్డి జాఫర్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి సభ్యుడు కేంద్ర మాజీమంత్రి జైరామ్‌రమేష్



# బతకడానికి ఇల్లు కావాలి!

అద్దెకు ఎన్నో ఇళ్లు, ఫ్లాట్లు ఉంటాయి కదా అనిపించవచ్చు. కాని వీల్‌చైర్‌లో మాత్రమే జీవనం గడిపే వారికి ఆ ఇళ్లేవీ పనికిరావు.

బెంగళూరులో ఐటి ఇండస్ట్రీలో పని చేస్తున్న మృణ్మయి తను నివసించడానికి బెంగళూరులో తగిన ఫ్లాటే దొరకడం లేదని 'ఎక్స్'లో చేసిన పోస్ట్ విశేషంగా చాలామంది దృష్టిని ఆకర్షించింది. లిఫ్ట్‌లో అడుగు పెట్టడం దగ్గరి నుంచి బాత్‌రూమ్‌ల వరకూ ప్రతిదీ వీల్‌చైర్‌కు వీల్లేనివేనని ఆమె తెలిపింది. ఆమె మాత్రమే కాదు సాధారణ వ్యక్తులకు జబ్బు చేస్తే వీల్‌చైర్‌లో ఆస్పత్రికి వెళ్లిరావడం కూడా దుర్లభమే. మన నిర్మాణ పద్ధతుల్లో మానవీయత లేదా ? 'అందరికి ఈ అందెబాటు' (యాక్సెసెబిలిటీ టు ఆల్) అనే మాట వినడానికి చాలా చిన్నదిగా అనిపించవచ్చు. కాని అది ఆచరణ యోగ్యం కావడం ఇంచుమించు అసాధ్యంగా ఉంది మన దేశంలో. 'మా ఇంటికి రండి' అని ఆహ్వానిస్తే అందరూ ఆ ఆహ్వానాన్ని మన్నించ గలరా? మన ఇల్లు దివ్యాంగుల రాకపోకలకు అనువుగా ఉందా? నివసించే ఫ్లాట్స్‌లో సులభంగా వీల్‌చైర్‌తో ప్రవేశించడం సాధ్యమవుతుందా? కట్టుకున్న ఇళ్ల మెయిన్‌గేట్‌నైనా వీల్‌చైర్ దాటగలదా? అందరూ మెట్లు వాడగలరని, మెట్లు ఉంటే సరిపోతుందని ఇప్పటికీ భావిస్తున్నామంటే యాక్సెసెబిలిటీ టు ఆల్ హక్కును నిరాకరిస్తున్నట్టే ర్యాంప్‌లు కట్టి దివ్యాంగుల రాకపోకలను అన్ని ప్రయివేటు, పబ్లిక్ ప్లేసుల్లో సులభం చేసినప్పుడే మెరుగైన సమాజాన్ని ఏర్పాటుచేసుకున్నట్టు.

**ఇల్లు కావాలి ...** బెంగళూరులో అమేజాన్‌లో పనిచేస్తున్న మృణ్మయి నాకు ఇల్లు కావాలి. కాని అలాంటి ఇల్లు దొరకడం లేదు అని 'ఎక్స్' (ట్విటర్)లో తాజాగా పెట్టిన పోస్టు దివ్యాంగుల ఘోషను మరోసారి బయట పెట్టింది. నేను ఇన్నాళ్లు ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్నాను. అందులో ర్యాంప్‌లు ఉన్నాయి. నా మోటర్డ్ వీల్‌చైర్‌తో కిందకు రావడం మళ్లీ ఫ్లాట్‌లోకి వెళ్లడం సులభంగా ఉంటుంది. ఫ్లాట్‌లో కూడ ఎలాంటి ఇబ్బందీ లేదు. కాని ఇప్పుడు మా ఫ్లాట్ ఓనర్ ఏదో కారణాల రీత్యా ఖాళీ చేయమన్నాడు. అప్పటి నుంచి తగిన ఫ్లాట్ కోసం ఎంతో వెతుకుతున్నాను. కాని వీల్‌చైర్‌తో రాకపోకలు సాగించేలా ఒక్క ఫ్లాట్ కూడా లేదని తెలపడానికి చింతిస్తున్నాను' అని ఆమె రాసుకొచ్చింది.

**అన్ని చోట్లా మెట్లే ....** చాలా ఫ్లాట్లలో లిఫ్ట్ దగ్గర మెట్లు ఉండటం ఒక సమస్యగా మృణ్మయి చెప్పింది. అంటే ఒకటో రెండో మెట్లు ఎక్కి లిఫ్ట్ ఎక్కాలి. కొన్ని లిఫ్ట్‌లు చాలా చిన్నవిగా ఉంటాయి. వీల్‌చైర్‌తో ప్రవేశించి లోపల దానిని తిప్పుకుని డోర్ వైపుకు ముఖం పెట్టడం కష్టం. 'అపార్ట్‌మెంట్స్‌లో చాలా ఫ్లాట్లకు గడప అడ్డంగా ఉంటుంది. వీల్‌చైర్‌తో దాటలేము. దాటినా అన్ని ఫ్లాట్లలో బాత్‌రూమ్‌లు ఒక మెట్టు ఎత్తులో ఎందుకు కడతారో అర్థం కాదు. నేను వీల్‌చైర్‌తోటే బాత్‌రూమ్‌లోకి వెళ్లి స్నానం చేయాలి. కాని సింకో, టాయిలెట్ సీటో అడ్డంగా ఉంటుంది. అదీగాక బాత్‌రూమ్ ద్వారాలు మరీ సన్నగా పెడతారు. నా వీల్‌చైర్‌తో అడుగుపెట్టాలంటే అవి కనీసం 25 అంగుళాల వెడల్పు ఉండాలి. అలా ఉండవు అంటుంది మృణ్మయి. మరో సమస్య ఏమిటంటే..ఇలా వీల్‌చైర్‌కు అనువుగా ఉన్న ఫ్లాట్‌లకు రెంట్ ఎక్కువ అడుగుతున్నారు. 25 వేల రూపాయల ఫ్లాట్ 40 వేలు చెబుతున్నారు'అందామె.

**యాక్సిడెంట్ వల్ల ....** మృణ్మయి అందరిలా హుషారుగా తిరిగే అమ్మాయి. కాని 2011లో జరిగిన కారు ప్రమాదం వల్ల ఆమెకు స్పెషల్ కార్డు మంజారీ జరిగింది. సర్జరీ చేసిన రెండు భుజాల కింద ప్రాంతమంతా అధీనాన్ని కోల్పోయింది. అయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా మోటర్డ్ వీల్‌చైర్ ద్వారా ఆమె మామూలు జీవనం గడప డానికి ప్రయత్నిస్తోంది. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తాను. ఆఫీస్ పని కోసం డిక్టేషన్ సాఫ్ట్‌వేర్ వాడతాను. వేళ్ల మీద అధీనం ఉంది కాబట్టి టచ్ స్క్రీన్ ఉపయోగిస్తాను. కాని నాకూ తిరగాలని ఉంటుంది. బయటికొస్తే రెస్టరెంట్‌కు కూడా పోలేను. ప్రతి రెస్టరెంట్‌కూ మెట్లు ఎక్కి వెళ్లిలి. ఎక్కడా ర్యాంప్‌లు ఉండవు. కాళ్లు చేతులు సమగ్రంగా ఉన్నవారికే ప్రవేశం అన్నట్టు ఆ నిర్మాణాలు ఉంటాయి. సినిమా హాళ్లు చెప్పే పనే లేదు. టాక్సీ సర్వీసులు కూడా వీల్‌చైర్ ఫ్రెండ్లీ కావు. అందుకే మాలో చాలా మంది యాక్సెసబిలిటీ యిక్టివిస్టులుగా మారి సమాజంలో చైతన్యం కలిగించడానికి ప్రయత్నిస్తుంటాం'. అని తెలిపింది మృణ్మయి. 'ఎక్స్'లో మృణ్మయి పెట్టిన పోస్ట్‌కు చాలామంది స్పందించారు. నిజంగా మీ ఇబ్బంది మీరు చెప్తుంటే తెలుస్తోంది అని చాలా మంది చెప్పారు. ❑

# కొరియన్ స్కిన్ టోన్‌కోసం..



- ఒక బౌల్‌లో 2 టేబుల్ స్పూన్స్ ఆలివ్ ఆయిల్, హాఫ్ కప్ బ్రౌన్ షుగర్ వేసుకుని బాగా మిక్స్ చేయాలి. ఆ పేస్ట్‌ని స్క్రబ్‌లా మొహానికి రుద్దుకోవాలి ఓ 20 మినట్స్ వరకు తర్వాత కోల్డ్ వాటర్‌తో ఫేస్ వాష్ చేసుకున ఓవెల్‌తో తడిని అద్ది మాయిశ్చరైజర్ అప్లయ్ చేయాలి.
- ఒక బౌల్‌లో హాఫ్ కఫ్ అవకాడో గుజ్జు తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్.. 2 చుక్కల తేనె వేసి బాగా కలపండి ఆ మిక్సర్‌ని మొహానికి చేసి.. 15 మినట్స్ వరకు అలాగే ఉంటుంది. తర్వాత కొల్డ్ వాటర్‌తో ఫేస్ వాష్‌చేసుకోండి.

**మీకు తెలుసా...** మనం నిత్యం వంటకాల్లో ఉపయోగించే క్యారట్లు సాధారణంగా 50 గ్రాముల వరకు బరువు ఉంటాయి. పెద్దగా కనిపించే క్యారట్లు 125 గ్రాములలోపే బరువు ఉంటాయి. అయితే, అమెరికా మినిసోటా రాష్ట్రంలోని ఆత్సగోలో ఏకంగా 10.17 కిలోల బరువు ఉండే క్యారట్ పండి గికార్డుకెక్కింది.

- చాలావరకు పూల సుంగధాలను వెదజల్లుతాయి. టాంజానియా, దక్షిణాఫ్రికా పరిసరాల్లోని ఎడారి ప్రాంతాల్లో కనిపించే కారియన్ మొక్కకు పూసే పూలు మాత్రం దర్భరమైన దుర్గంధాన్ని వెదజల్లుతాయి. వీటి నుంచి వెలువడే కుళ్లిన మాంసం వాసనకు కీటకాలను అకర్షివుతాయి. ఆ కీటకాలు ఈ మొక్కల పరపరాగ సంపర్కానికి సాయపడతాయి.

# పంచ్ డైలాగ్‌లు చెప్పించండి..



పిల్లలు ముద్దు ముద్దుగా మాట్లాడు తుంటే భలే ముచ్చటేస్తుంది. అలాగని వారు వయసుకి మించి మాట్లాడుతున్నా, అగౌరవంగా వ్యవహరిస్తున్నా చూసీ చూడనట్టు వదిలేయొద్దు. ఏ విషయమైనా చిన్నప్పటి నుంచీ చెబితేనే దాన్నీ అలవాటుగా ఒంట పట్టించుకుంటారు.

❖ ఎదిగే పిల్లలు తమ చుట్టూ జరిగే విషయాలను తెలుసుకోవాలని తహతహలాడుతుంటారు. దీంతో ఎవరేం మాట్లాడినా ఇట్టే పట్టేసుకుంటారు. వాటిని తిరిగి ఇతరుల మీద ప్రయోగిస్తుంటారు. అందుకే వారి ముందు ఆచీతూచీ మాట్లాడండి. అసభ్య పద జాలం వద్దేవద్దు.

❖ ఇంటి వాతావరణమో, సినిమాల ప్రభావమో. పిల్లలు ఒక్కోసారి చాలా పెద్ద మాటలే ఆట్లాడే స్తుంటాం. ఆరిందాల్లా ప్రశ్నించడం, గడుసుగా నిలదీయడం, పంచ్ డైలాగ్‌లు చెప్పడం బాగుంటుంది. కానీ, పసితనం కదూ! వారికి మంచి చెడులకు భేదం తెలియదు. వాటిని పెద్దలుగా మనమే నేర్పించాలి. వయసుకి మించి మాట్లాడుతుంటే అప్పుడే అడ్డుకట్ట వేయాలి. తప్పు మాట్లాడితే సారీ చెప్పడం నేర్పించండి.

❖ చిన్నారులు మాట్లాడే విధానాన్ని, పదాల్నీ ఎప్పుడైనా గమనించారా? వాళ్ల మాటల్లో కఠిన పదాలు దొర్లుతున్నాయా? వెంటనే వాళ్లని వారించి. సందర్భాన్ని బట్టి ఎలా మాట్లాడాలో చెప్పండి. అంతేకానీ మీరు వాళ్ల మాటలకి నవ్వుతూ ఉంటే వాళ్లు అదే సరైన పద్ధతి అనుకోగలరు. ❑

# కార్తీకం శుభప్రదమైనది

అన్ని మాసాలలో కెల్ల శుభప్రదమైనది కార్తీక మాసం. ఈ మాసం పరమ శివునికి ప్రీతికరం సంధ్యా సమయంలో మహిళలు శివాలయాలలో రాత్రి వేళ కార్తీక దీపాలు పెట్టి పూజిస్తారు. కార్తీక సోమవారం అంటే మహా శివుడికి పరమ ప్రీతికరం శివపూజ, శివార్చన, లింగాష్టకం, ప్రత్యేక పూజలు, అర్చనలతో శివాలయాలు కిటకిటలాడుతాయి. తెలుగింట, తెలుగునాట కళకళలాడే కళావైభవం ఈ కార్తీక మాసం. కార్తీక సోమవారం తెల్లవారుజామున నదీ స్నానం చేసి పరమేశ్వరుని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. ఓమ్ నమఃశివాయ అనే నామస్మరణతో ఈ కార్తీక మాసం పరమ పావనము కాగలదు. శైవభక్తికి ప్రతీక ఈ కార్తీకం.. సకల భక్త కోటికి ఈశ్వర కటాక్షం సత్వరమే లభించాలంటే, కార్తీక మాసంలో ప్రతీ సోమవారం శివాలయంలలో శివారాధనతో ముక్తిని పొందాలి. కైలాస నాధునికి కార్తీక మాసం అంటే మహా ఇష్టం. నియమ నిష్ఠలతో శివారాధన మరువరాదు. కార్తీక మాసంలో దీపారాధన ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. దీనాల వెలుగులలో కైలాసం కళకళలాడేది ఈ మాసం లోనే కనుక దీపాలతో ఈ మాసంలో మహిళలు స్వాగతం పలుకుతారు. కార్తీక మాసం సంధ్యా సమయంలో కార్తీక దీపాలు పెట్టి పరమ శివుని కరుణా కటాక్షం పొందుతారు. ఈకార్తీక మాసంలో గోధుమ పిండితో చేసిన ప్రమిదలో ఆవు నెయ్యితో దీపం వెలిగించడం ఉతమ ఫలం నిస్తుంది అంటారు. పండితులు ఏది ఏమైనా నిష్కలకంమైన భక్తితో శివరాధన కార్తీక మాసంలో శుభప్రదం కాగలదు.

ఆధ్యాత్మికం

- ఎల్. ప్రఫుల్లచంద్ర

# పెసర-పాలకూర ఇడ్లీ ..



**కావలసినవి :..**
పెసరపప్పు-కప్పు, పాలకూర-కప్పు,
నూనె-రెండు టీస్పూన్లు,
ఉప్పు-రుచికి సరిపడా, కారం-పావు టీస్పూను,
వంటసోడా-పావు టీస్పూను.

**తయారీ :** పెసరపప్పును శుభ్రంగా కడిగి ఐదారు గంటలు నానబెట్టుకోవాలి. నానిన పప్పును మెత్తగా గ్రైండ్ చేయాలి పాకూరను కూడా శుభ్రంగా కడిగి మెత్తగా గ్రైండ్ చేయాలి. పాలకూర పేస్ట్‌లో రుబ్బిన పెసర పప్పు, కారం, వంటసోడా, రుచికిసరిపడా ఉప్పు, కొద్దిగా సోడా ఉప్పువేసి కలపాలి. పిండిని మరీ జారుడుగా కాకుండా తగినంత నీటిని చేరుస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి. ఇడ్లీ ప్లేటుకు కొద్దిగా నూనె రాసి పిండిని ఇడ్లీ ప్లేటులో వేసి ఆవిరి మీద ఉడికించాలి. పదిహేను లేదా ఇరవై నిమిషాలు ఉడికిస్తే ఇడ్లీ రెడీ. పెసర పాలకూర ఇడ్లీలను పుదీనా చట్నీ లేదా సాంబార్‌తో వేడిగా వడ్డించాలి. ❑

# అభిప్రాయ సేకరణ అవసరం..

అమ్మాయిలు మరింత మెరుగ్గా ఆలోచిస్తున్నారు. ఉద్యోగం కేవలం సంపాదన కోసం అనుకోవడంలేదు. జీవితంలో తనకో ప్రత్యేకత సంపాదించు కోవాలి. ఉద్యోగంలో కీలకవ్యక్తిగా ఎదగాలి. కీర్తిప్రతిష్టలు పొందాలి. ఇలా బోలెడు ఆశలూ, ఆశయాలూ పెంచుకుంటున్నారు.
మరి వీటి సాధనకు ఏం చేయాలని కెరియర్ నిపుణులు చెబుతున్నారో చూడండి..



- పనిలో వాయిదాలు వద్దు. ఏ రోజు చేయాల్సింది ఆరోజు పూర్తయ్యేలా చూడటం తక్షణ కర్తవ్యం. అప్పుడు పనిలో జాప్యం జరగదు. మీ పట్ల గౌరవం పెరుగుతుంది.
- వారానికోసారి అయినా ఆత్మీయ బంధుమిత్రులతో మాట్లాడాలనే నియమం పెట్టుకోండి. ఇలా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది. అలసటా కలగదు. అంతేకాదు. కొత్తకొత్త విషయాలు తెలుస్తాయి. పనిలో మెలకువలు నేర్చుకోగలుగుతారు. ఎంతటి అలజడి అయినా తగ్గి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుంది.
- చేసిన కష్టానికి తగ్గ గుర్తింపు ఆశించిన ఫలితం దొరకడం లేదని నిరాశ చెందొద్దు. మన సామర్థ్యాలు, నేర్పరితనం ఉన్నపుడు వృథాకావు. కొన్నిసార్లు ఆలస్యం కావచ్చు.. కానీ ఫలితం తప్పకుండా దక్కుతుంది.
- మనమీద మనకెంత నమ్మకం ఉన్నా, వంక పెట్టలేని విధంగా పనిచేస్తామనే ఆత్మవిశ్వాసం ఉన్నా.. ఇతరుల ఆలోచనావైఖరి ఎలా ఉందో అడిగి తెలుసుకోవడమూ ముఖ్యమే. మనల్ని మన మరింత మెరుగుపరచు కోవడానికి ఈ అభిప్రాయ సేకరణ తప్పకుండా ఉపయోగపడుతుంది. మనకు మనమే సాటి అనుకుంటే ఎదుగుదల అక్కడే ఆగిపోతుంది. ఎదుటి వాళ్ల సలహాలూ సూచనలకు గౌరవం ఇచ్చినప్పుడే మెరుగు దల సాధ్యమౌతుంది.
- మన కంటే బాగా పనిచేస్తున్న వారితో పోటీ పెట్టుకున్నట్లయితే మరింత వృద్ధి సాధిస్తాం. తోటివారి మీద కోపతాపాలు, ఈర్ష్యాసూయలూ పెంచుకోవద్దు. ఒకవేళ అవతలివాళ్లు మనపై విసుగూ చిరాకూ చూపినా అది తాత్కాలికమే అనుకుంటే ప్రశాంతత చేకూరుతుంది. ❑

# మస్కారా రోజూ వాడుతున్నారా?

కనురెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి చాలామంది మస్కారా వాడడం తెలిసిందే. అయితే రోజూ దీన్ని రోజూ వాడడం వల్ల ఇందులోని రసాయనాలు కనురెప్పల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు



నిపుణులు. ఒకవేళ వాడాల్సి వస్తే ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు.

◆ కనురెప్పలకు పోషణనందించడానికి, అవి పొడిబారకుండా చేయడానికి మస్కారా పెట్టుకునే ముందు మస్కారా ప్రైమర్ అప్లై చేసుకోవడం మంచిది. ఫలితంగా రెప్పలు ఒత్తుగా, అందంగా కనిపిస్తాయి.

◆ ఫార్మాల్డిహైడ్, సింథటిక్.. వంటి రసాయనాలు/పదార్థాలు ఉపయోగించి తయారుచేసిన మస్కారాలు అస్సలు వాడకూడదు.

◆ సాధారణంగా మేకప్ ఉత్పత్తుల్ని ఏడాదికోసారి మార్చాల్సి ఉంటుంది. అదే మస్కారానైతే ఆరు నెలలకోసారి మార్చమంటున్నారు నిపుణులు. అందుకే కొనే ముందే అవి ఎప్పుడు తయారయ్యాయి. వాటి గడుపు తేదీ ఎప్పటి వరకు ఉంది. వంటి విషయాలను ఒకటికి రెండు సార్లు



పరిశీలించాల్సి ఉంటుంది.

◆ కనురెప్పలి ఒత్తుగా పెరగాలన్నా మస్కారా ప్రభావం వాటిపై పడకుండా ఉండాలన్నా.. ఆహార నియమాల్లోనూ పలు మార్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో 'డి', 'ఇ' విటమిన్లు అధికంగా లభించే చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు. వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

◆ మస్కారా కండిషనర్లు కూడా ప్రస్తుతం బయట దొరుకుతున్నాయి. వాటిలో నాణ్యమైనది ఎంచుకుంటే కనురెప్పల్ని తేమగా ఉంచుకోవచ్చు. ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.

◆ కేవలం మస్కారా మాత్రమే అప్లై చేసుకున్నప్పటికీ రాత్రి పడుకునే ముందు తొలగించుకోవడం మర్చిపోవద్దు.

◆. అలాగే మస్కారా బ్రష్‌లను కూడా వాడిన ప్రతిసారీ శుభ్రం చేయాల్సిందే? ఇదేం పెద్ద పని కాదు.. సింపుల్‌గా వాటిని టిష్యూతో తుడిచేస్తే సరిపోతుంది. ❑

# ఎక్కడికైనా 'లేటే'..

కొందరూ ఎక్కడకి వెళ్లలన్నా.. 'లేటే. టైంకి రావడం అన్నది వారి డిక్షనరీలోనే లేదు అన్నట్లు ఉంటుంది వారి వ్యవహారం. ఇక వాళ్లకి లేట్ కామర్స్ అనే ముద్ర కూడా ఉంటుంది. పాపం వాళ్లు రావాలనుకున్నా.. రాలేరు. ఎందువల్లో గానీ వాళ్లకు తెలియకుండానే ఆలస్యం అనేది వారి వెనుకే ఉందన్నట్లు ఉంటుంది వారి స్థితి. చూసేవాళ్లకు కూడా వాళ్లకి ఏమైనా జబ్బా? ఎందికిలా ప్రతిసారి లేటు అని విసుక్కుంటారు. అసలు ఇదేమైన వ్యాధా? మరేదైనానా..

వైద్య నిపుణులు ఏమంటున్నారంటే.. ఇలాంటి స్థితిని 'సమయ అంధత్వం' అంటున్నారు. దీన్ని సమయపాలన లోపం లేదా సమయాన్ని సద్వినియోగం చేసుకోలేని విధానం అని అంటున్నారు. అంతేగాదు దీన్ని వైద్య పరిభాషలో 'శ్రద్ధ లేకపోవడం' లేదా 'హైపర్ యాక్టివిటీ' డిజార్డర్‌గా పేర్కొన్నారు. ఒక రకంగా మానసిక ఆరోగ్య సమస్యలాంటిదేనని చెబుతున్నారు. వారికి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన లేకపోవడం, దీనికి శ్రద్ధ అనేది అస్సలు ఉండకపోవడం కారణంగానే వాళ్లు ఇలా దేనికైనా లేటుగానే వస్తారని అన్నారు. ఇలాంటి వ్యక్తులను ముందుగా 'లేటు' అనే పదాన్ని తొలగించుకోవాలని బలంగా అనుకోవాలి. అన్నిట్లకంటే ముందు ఆరోగ్య పరంగా హెల్తీగా ఉండాలి. సమయానికి నిద్రపోవాలి. ఆ తర్వాత పని అనిఫిక్స్ అవ్వాలి. ఇందుకోసం కొద్దిగా సాంకేతికతను వాడుకుంటూ సునాయాసంగా ఆ సమస్యను తొలగించుకోవాచ్చు. అలారం పెట్టుకోవడం, ముఖ్యమైన అపాయింట్‌మెంట్‌లు, వెళ్లాల్సిన ప్రాంతాల గురించి వివరాలను ఓ పుస్తకంలో లేదా మొబైల్‌లోని రిమైండర్స్‌లో పొందుపరచుకోవాలి. రోజు ఉదయం లేవగానే చేయాల్సినవి ఆ బుక్‌లో చూసుకుని తదనంతరం కార్యక్రమాలను ప్రారంభించాలి. యోగా వంటి వాటితో మనసుని ఎల్లప్పుడూ ఆహ్లాదంగా ఉంచుకోవాలి. ఏ పని పెండింగ్‌లో



ఉండకుండా ప్రయత్నిస్తూ ఉంటే క్రమంగా ఆలస్యం అనే సమస్యను తేలిగ్గా జయించొచ్చు. అలాగే ఇలాంటి మానసిక సమస్యకు కొన్ని మాత్రలు కూడా ఉన్నాయని, వాటిని వైద్యుని పర్యవేక్షలో వారి సలహాలు సూచనలు మేరకు వాడితే సాధ్యమైనంత తొందరగా ఈ సమస్య నుంచి బయటపడొచ్చుని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ❑

శీతలగాలులకు చర్మంలో తేమ తగ్గి నిర్జీవంగా మారుతుంది. దానికి తగిన పోషకాలందిస్తూ.. మెరిసేలా చేయాలా? ఈ సహజ సీరమ్‌లను ప్రయత్నించండి.

**కమలాపండుతో..** ఒక కమలాపండు తొక్కను చిన్న ముక్కలుగా కోసి, ఎండబెట్టాలి. ఆ ముక్కలను ఒక గిన్నెలో వేసి రెండు టేబుల్ స్పూన్ల గులాబీ నీరు, అర టేబుల్ స్పూన్ గ్లిజరిన్, మూడు విటమిన్ ఈ క్యాప్సుల్స్ నూనెను కలపాలి. వీటన్నింటనీ మిక్సీలో

# చలికాలంలో సహజ సీరమ్..



మెత్తగా చేసి, రసాన్ని వడకట్టాలి. ఈ మిశ్రమానికి మూడు టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జు కలిపి బాగా గిలకొట్టి గాజు సీసాలోకి తీసుకుంటే సరి. ఫ్రిజ్‌లో ఉంచితే, నాలుగు నుంచి ఏడు వారాలపాటు నిల్వ ఉంటుంది. క్రీము రాయడానికి ముందు ఈ సీరమ్ నాలుగైదు చుక్కలు ముఖానికి రాస్తే సరిపోతుంది. ఇది చర్మాన్ని తాజాగా, మృదువుగా మారుస్తుంది. తర్వా మేకప్ వేసుకున్నా సహజ లుక్ రావడం ఖాయం.

**బియ్యం కడుగుతో....** రెండు చెంచాల చొప్పున కలబంద గుజ్జు, బియ్యం కడుగు తీసుకోవాలి. ఈ మిశ్రమానికి పావుచెంచా బాదం నూనె, రెండు చెంచాల గులాబీ నీరు చేర్చి బాగా కలిపితే చాలు సహజ సిద్ధమైన సీరం రెడీ అయినట్లే. రోజూ రాత్రి నిద్రపోయే ముందు శుభ్రపరిచిన ముఖానికి రెండు చుక్కలు రాసి, ఆరాక మాయిశ్చరైజర్ పట్టిస్తే చాలు. తెల్లారేసరికి ముఖచర్మం తాజాగా మారుతుంది.

**.. ప్రయోజనాలు ....**
ఈ సీరమ్‌ల్లోని సి విటమిన్ చర్మంలో కొలాజెన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఇది చర్మానికి తేమతోపాటు సాగే గుణాన్ని, మెరుపును అందిస్తుంది. వృద్ధాప్యం ఛాయలను ధరిచేరనివ్వదు. చర్మరంధ్రాలను మూసుకొనేలా చేసి మురికి చేరకుండా సంరక్షిస్తుంది. దీంతో మొటిమలు, మచ్చలు వంటి సమస్యలూ దరిచేరవు. ❑

# పాక్‌లో 2025 ఛాంపియన్ ట్రోఫీ

## భారత్ రాకుంటే పరిహారం చెల్లించాల్సిందే

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు స్పష్టం చేసిన పాక్ బోర్డు




**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** పాక్‌లో జరిగే 2025 ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌కు సంబంధించి భద్రత, రాజకీయ కారణాలతో తమ దేశ పర్యటనకు భారత్ నిరాకరిస్తే అందుకు పరిహారం చెల్లించాల్సిందేనని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. 2025లో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ హక్కులకు సంబంధించి అగ్రిమెంట్‌ను తమతో చేసుకో వాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) పాకిస్తాన్ క్రికెట్ (పిసిబి) బోర్డు తేల్చిచెప్పింది. ఒక వేళ వివిధ కారణాలను సాకుగా చూపి పాకిస్థాన్‌లో పర్యటించడానికి భారత్ క్రికెట్ జట్టు నిరాకరించినట్లయితే అందుకు తమకు తగు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీకి హోస్ట్‌గా పాకిస్థాన్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గుర్తించింది. కానీ అందుకు సంబంధించిన ఒప్పందాన్ని మాత్రం ఇంకా చేసుకోలేనది సమాచారం. మరోపక్క 2025 ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించే విషయమై చర్చించేందుకు అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డుతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ జకా అష్రఫ్, సిఇఒ సల్మాన్ నసీర్ భేటీ అయ్యారు. భారత్ క్రికెట్ బోర్డు తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించేందుకు మరోసారి నిరాకరించే అకాశాలపై ఇందులో చర్చించారు. దీంతో పాటు ఏ పరిస్థితులో నైనా అంతర్జాతీయ క్రికెట్ మండలి ఈ క్రికెట్ టోర్నమెంట్‌పై ఏపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేసింది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ నిరాకరిస్తే స్వతంత్ర భద్రతా ఏజెన్సీని నియమించాలని సూచించింది. దీంతో పాటు, భారత్ సమా టోర్నీలో పాల్గొనే జట్టు భద్రతా పరిస్థితులను అంచనా వేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం, భద్రతా అధికారులతో ఏజెన్సీ అనుసంధానం చేయగలదని అంతర్జాతీయ క్రికెట్ మండలికి పాక్ బోర్డు తెలిపింది.

గత రెండేళ్లలో ఎలాంటి భత్రా పరమైన సమస్యలు లేకుండానే అనేక అగ్రశేణి జట్లు పాకిస్థాన్‌లో పర్యటించాయని వెల్లడించింది. ఇదే సమయంలో పాకిస్థాన్, భారత్ ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్థాన్‌లో ఆడకుండా భారత్ మళ్లీ వెనక్కి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని పాకిస్థాన క్రికెట్ బోర్డు పదే పదే పేర్కొంది.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిచ్చే హక్కులను పాక్ వదులుకోబోదని స్పష్టం చేసింది. అయితే ఇదే సందర్భంలో పాకిస్థాన్‌లో ఇండియన్ క్రికెట్ టీమ్ పర్యటించే విషయమై భారత్ ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నట్లు సమాచారం. కాగా ఈ ఏడాదాది అగస్టులో పాక్-శ్రీలంక ఆతిథ్యమిచ్చిన ఆసియా కప్‌లో దాయాది దేశానికి వెళ్లేందుకు భారత్ నిరాకరించింది, భారత్ క్రికెట్ జట్టు మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడింది.



## ఓటమిపాలైన భారత్ బ్యాడ్మింటన్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈ ఏడాది ఆరోటైటిల్ సాధించాలని ఎంతగానో ఆశలు పెట్టుకున్న భారత్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి నిరాశను మిగి ల్చారు. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్- 750 టోర్నీలో సాత్విక్, చిరాగ్ ద్వయం రన్నరప్‌గా నిలిచింది. 71 నిముషాల పాటు హోరా హోరీగాసాగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జంట సాత్విక్, చిరాగ్ 19-21, 21-18, 19-21 స్కోర్‌తో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌లో ఉన్న చైనా ఆటగాళ్లు లియాంగ్ వై కెంగ్, వాంగ్ చాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. విజేతగా నిలిచిన లియాంగ్, వాంగ్ చాంగ్‌లకు 85,100 డాలర్లు ప్రైజ్‌మనీ, 11 వేల ర్యాంకింగ్ పాయింట్లు, రన్నరప్‌లైన సాత్విక్, చిరాగ్‌లకు 40,250 డాలర్లు ప్రైజ్‌మనీ కింద ప్రకటించారు.

## గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా శుభమన్



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్ ప్రమోషన్ కొట్టాడు. వచ్చే ఏడాది 2024 ఇండియన్ ప్రిమియర్ లీగ్ పోటీలకు గాను గుజరాత్ టైటాన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, ముంబాయికి ట్రేడవడం వల్ల శుభమన్ గిల్‌కు జట్టు సారథ్య బాధ్యతలను గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం అప్పగించింది. రానున్న ఇండియన్ ప్రిమియర్ లీగ్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును నడిపించేందుకు శుభ్‌మన్ గిల్ రెడీ అని గుజరాత్ టైటాన్స్ ట్విట్టర్ వేదికగా సోమవారం పేర్కొంది. ఈ కొత్త జర్నీ స్టార్ట్ చేయనున్న గిల్‌కు శుభాకాంక్షలు అని తెలిపింది. కెప్టెన్‌గా ప్రకటించిన అనంతరం గిల్ స్పందిస్తూ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్ కావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకంతో కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన యాజమాన్యానికి ధన్యవాదాలు అని చెప్పారు. అంతేకాకుండా రెండు సీజన్లు ఆడిన అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తానని స్పష్టం చేశారు. కాగా శుభ్‌మన్ గిల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌లో 33 ఇన్నింగ్స్‌ల్లోనే 1,373 పరుగులు, 47.34 బంతుల్లో చేశాడు. అందులో 3 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక గత సీజన్‌లోనే 17 మ్యాచ్‌ల్లో గిల్ 890 పరుగులు బాది టోర్నీలోనే అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక ప్లే ఆఫ్‌లో ముంబయి ఇండియన్స్‌పై శుభమన్ 60 బంతుల్లో 129 పరుగులు చేసి గుజరాత్ గెలుపులో కీలకంగా మారాడు. అయితే ఇప్పటి వరకూ గుజరాత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన హార్ధిక్ పాండ్య నాటకీయ పరిణామాల మధ్య తన ముంబాయి ఇండియన్స్ జట్టులోకి వెళ్లడం విశేషం. దీంతో శుభ్‌మన్‌ను కెప్టెన్సీ వరించింది. గుజరాత్ టైటన్స్ జట్టు తమ కెప్టెన్ హార్దిక్ పాండ్యను అట్టిపెట్టుకున్నట్లు ప్రకటించినప్పటికీ, తదుపరి కొన్ని గంటల్లోనే సంచలన ప్రకటన చేసింది. హార్దిక్ గుజరాత్ టైటాన్స్‌ను వదిలి పెట్టి ముంబాయిలో చేరనున్నట్లు సమాచారం అందిందని తెలిపింది. 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్‌ను ఛాంపియన్‌గా, 2023లో రన్నరప్‌గా నిలిపిన కెప్టెన్ మార్దిక్ పాండ్యా రానున్న 2024 సీజన్‌లో ముంబాయి ఇండియన్స్‌కు ఆడేందుకు నిర్ణయించుకుని ఆ దిశగా ఏర్పాట్లు చేసుకున్నాడు అయితే హార్ధిక్ పాండ్యాను జట్టులోకి తీసుకున్న ముంబాయి, ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను బెంగుళూరుకు ఇచ్చేయడం గమనార్హం.




## భారత్ పర్యటనకు అఫ్ఘాన్ జట్టు

### షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ పర్యటనకు గాను ఆఫ్గాన్ జట్టు షెడ్యూల్ ఖరారైంది. జనవరి 11వ తేదీ నుండి 17 వరకూ భారత్‌తో ఆఫ్గాన్ జట్టు మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ విషయాన్ని ఆఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) నిర్ధారించింది. భారత్, ఆఫ్గాన్‌లు ఇప్పటి వరకూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్వహించే మ్యాచ్‌లలో తప్ప నేరుగా తలపడింది ఇప్పటి వరకూ ఏదీ లేదు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధా లను పెంచుకునేందుకు గాను ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో అనూహ్యమైన ఫలితాలతో ప్రశంసలు పొందిన ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు తొలిసారి భారత్ పర్యటనకు రానుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆఫ్గానిస్థాన్ భారత్ వేదికగా తలపడుతుండటం ఇదే ప్రధమం. గతంలో ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు 2018లో బెంగుళూరు వేదికగా జరిగిన ఏకైక మ్యాచ్ ఆడేందుకు వచ్చింది కానీ వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలను పెంచుకునేందుకు ఈ సీరిస్ ఉపయోగపడుతుందని భారత్, ఆఫ్గాన్ క్రికెట్ బోర్డులకు చెందిన ప్రతినిధులు తెలిపారు. వాస్తవానికి ఈ మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఈ ఏడాది జూన్‌లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ముగిసిన తర్వాతే నిర్వహించాలని భావించినా అప్పుడు ఆ నిర్ణయం అమలు చేయడంతో అవాంతరాలు ఏర్పడ్డాయి.

## ఉగాండా చేతిలో జింబాబ్వే ఓటమి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్, అఫ్గానిస్థాన్ వంటి అసోసియేట్ టీములు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వంటి అగ్రశ్రేణి జట్లకు మట్టికరిపించిన జ్ఞాపకాలు మరువక ముందే మరో సంచలనం నమోదైంది. తూర్పు ఆఫ్రికా దేశమైన ఉగండా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ హోదా కలిగిన జింబాబ్వేను ఓడించి ఔరా అనిపించింది. మరోపక్క వచ్చే ఏడాది 2024 అంతర్జాతీయ క్రికెట్ మండలి పురుషుల టీ 20 ప్రపంచ కప్ జరుగనున్న నేపథ్యంలో దీనికి వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇందులో భాగంగా ఆఫ్రికన్ రీజియన్ క్వాలిఫయర్స్ పోటీల్లో ఉన్న ఉగండా, జింబాబ్వేను చిత్తు చేసింది. మొదట జింబాబ్వే 138 పరుగులకే కట్టడి చేసిన ఉగండా, అనంతరం లక్ష్యాన్ని 19.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 39 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 48 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఉగండా బౌలర్లలో భారత సంతతి ఆటగాడు దినేశ్ నక్రానీ తన 4 ఓవర్లలో 12 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు అనంతరం 137 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉగండా మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఉగండా బ్యాటర్లలో అల్పేశ్ రంజానీ 26 బంతుల్లో 40 పరుగులకు 4 ఫోర్లు, 2 సిక్సర్లు, రియాజత్ అలీ షా 28 బంతుల్లో 42 పరుగులతో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో రాణించాడు. ఈ టోర్నీలో ఉగండాకు ఇది రెండోవిజయం కావడం విశేషం. తొలి మ్యాచ్‌లో టాంజానియాను ఓడించిన ఉగండా, అనంతరం రెండో మ్యాచ్‌లో నమీబియా చేతిలో ఓటమిపాలైంది. ఆ జట్టు తర్వాతి మ్యాచ్‌లలో నైజీరియా, రువాండా, కెన్యాతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిస్తే ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో చోటు దిక్కించుకునే అవకాశం కలుగనుంది.

# వాణిజ్యం

## పతనం అంచున చైనా కంపెనీ!

**చైనా, నవంబరు 27:** చైనాలోని అతిపెద్ద ప్రైవేటు ఫైనాన్షియల్ సేవల సంస్థ ఝూంగ్‌ఝీ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్ పై అక్కడి అధికారులు క్రిమినల్ కేసులు నమోదుచేశారు. ఈ గ్రూపు దాదాపు 139 బిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోంది. ఈ సంస్థలో పలు నేరాలు జరిగినట్లు అనుమానిస్తున్నామని అధికారులు వెల్లడించారు. కొద్ది రోజుల క్రితమే ఈ సంస్థ దివాలా తీసినట్లు ప్రకటించింది. ఈ సంస్థ మొత్తం 12 వరకు అసెట్, వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీలను నిర్వహిస్తోంది. చైనాలోని రుణాలు, బ్రోకరేజీ, ఇతర రుణ మధ్యవర్తిత్వం సేవలను అందిస్తూ అతిపెద్ద షాడోబ్యాంక్‌గా ఝూంగ్‌ఝీ నిలిచింది. గత వారం ఈ సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లకు లేఖలు రాసింది. సంస్థకు 64 బిలియన్ డాలర్ల అప్పులు ఉన్నాయని, ఇవి ఆస్తులను మించిపోయాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా అధికారులు ఈ సంస్థలోని పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇన్వెస్టర్లు దర్యాప్తునకు, ఆధారాల సేకరణకు పూర్తిగా సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఏమి కేసులు పెట్టారో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. వాస్తవానికి ఝూంగ్‌ఝీ వ్యవస్థాపకుడు షీ ఝికూన్ 2021లోనే గుండెపోటుతో మరణించాడు. ఆ తర్వాత మేనేజ్‌మెంట్‌లోనీ కీలక వ్యక్తులు సంస్థను వీడారు. దీంతో నిర్వహణ లోపంతో ఈ సంస్థ తీవ్ర ఇబ్బందిపడింది. చైనాలో షాడోబ్యాంకింగ్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఇవి తరచూ దేశంలోని స్థిరాస్తి రంగానికి అవసరమైన రుణాలను వేగంగా సమకూరుస్తుంటాయి. కానీ ఝూంగ్‌ఝీ ఆర్థిక పతనం అంచుకు చేరడంతో ఆ రంగం మొత్తంగా నీలినీడలు కమ్ముకొన్నాయి. చైనా గత కొన్నేళ్లుగా స్థిరాస్తి రంగంలో నాటకీయ అభివృద్ధి కోసం పరుగులు పెట్టిందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో చైనాలోని భారీగా పెట్టుబడులు పెట్టగలిగే వ్యక్తులకు పెద్దమొత్తంలో రాబడులను ఆశపెట్టి ఈ సంస్థలు సొమ్ములను సేకరించాయి. ముఖ్యంగా 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ షాడో బ్యాంకింగ్ సంస్థల వృద్ధి పరవళ్లు తొక్కింది. స్థిరాస్తి రంగం రాణించినంత కాలం వీటికి ఇబ్బందిలేకుండా గడిచింది. ఇక చైనా ఆర్థిక వ్యవస్థ మందగించడంతో సమస్యలు మొదలయ్యాయి. ఝూంగ్‌ఝీ పతనం కేవలం ఆరంభం మాత్రమే అని ఓరియంట్‌కేపిటల్ రీసెర్చ్ బ్యాంకింగ్ నిపుణుడు ఆండ్రూ కొల్లియార్ అభిప్రాయపడ్డారు. చైనాలో స్థిరాస్తి రంగంలో చిక్కుకుపోయిన సంస్థల్లో దేశ బ్యాంకింగ్ రంగానికి చెందిన 30శాతం నిధులున్నట్లు అంచనా.




## ఫోర్బ్స్ జాబితాలోకి 19 యేళ్ల కుర్రోడు

**ముంబై, నవంబరు 27:** ఒకప్పుడు బిలియనీర్లుగా మారటానికి వ్యాపారులకు అనేక సంవత్సరాలు పట్టేది. కుబేరుడిగా గుర్తింపు తెచ్చుకోవడం కంటే దానిని నిలుపుకోవడం కష్టమని వారు ఇప్పటికీ భావిస్తూనే ఉంటారు. ప్రతి సంవత్సరం ఫోర్బ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల జాబితాను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది యువత వేగంగా సంపద సృష్టించి బిలియనీర్లుగా మారి ఈ జాబితాలోకి వస్తున్నారు. అయితే తాజాగా విడుదలైన లిస్టులో అందరి దృష్టి19యేళ్ల క్లెమెంటే డెల్ వెచియోపై పడింది. ప్రపంచంలో అత్యంత పిన్న వయస్సులో దీనిని అందుకున్న వ్యక్తిగా డెల్ వెచియో నిలిచాడు. క్లెమెంటే తండ్రి ఇటాలియన్ బిలియనీర్ డెల్ వెచియో, అతను ప్రపంచంలోనే అతిపెద్ద కంటి అద్దాల సంస్థ అయిన ఎస్సిలోర్‌లుక్సోటికాకు ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయన 87యేళ్ల వయస్సులో గత యేడాది జూన్‌లో మరణించారు. డెల్ వెచియో నికర సంపద 25.5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈయనకు భార్యతో పాటు ఆరుగురు పిల్లలు ఉన్నారు. వీరిలో 2022లోనే ప్రపంచంలో అత్యంత పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా మారిన క్లెమెంటే కూడా ఉన్నాడు. ప్రస్తుతం బిలియనీరుగా గుర్తింపు పొందిన క్లెమెంటే తన తండ్రి లక్సెండర్గ్‌కు చెందిన డెల్ఫిన్ కంపెనీలో 12.5 శాతం వాటాను కలిగి ఉన్నాడు. ఫోర్బ్స్ ప్రకారం క్లెమెంటే డెల్ వెచియో నికర విలువ 4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంత మొత్తంలో సంపదను కలిగి ఉన్నప్పటికీ క్లెమెంటే పూర్తిగా చదువుపైనే దృష్టిపెట్టాడు. సైన్స్ అండ్ టెక్నాలజీ అంటే అతడికి ఎక్కువ మక్కువ. ఇటలీలో అనేక ఆస్తులు, విలాసవంతమైన రియాల్టీ ప్రాపర్టీలు ఉన్నప్పటికీ క్లెమెంటేలో ప్రొఫైల్ మెయింటెన్ చేస్తుంటాడని తెలుస్తోంది.



## 10 నెలల్లో 110 మంది సిఇఒల రాజీనామా..




**న్యూఢిల్లీ, నవంబరు 27:** కరోనా మహమ్మారి తర్వాత భారత్ కార్పొరేట్ రంగంలోభారీ మార్పులు కొనసాగుతున్నాయి. చాలా కంపెనీల్లో అగ్రనాయకత్వ పాత్రలో ఉన్న వ్యక్తులు తమ బాధ్యతలను వీడుతున్నారు. కొవిడ్ తర్వాత భారత దేశంలోని కంపెనీలు సిఇఒ, ఎండి స్థాయి ఉద్యోగులు నిష్క్రమిస్తున్న ధోరణి గణనీయంగా పెరిగింది. 2023 మొదటి 10 నెలల సమయంలో ఎన్ఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో పనిచేస్తున్న 110 మంది మేనేజింగ్ డైరెక్టర్లు లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు రాజీనామా చేశారు. 2022లో జనవరి-అక్టోబర్ మధ్య కాలంతో పోలిస్తే అత్యధిక టర్నోవర్ నమోదైంది. 2023లో నమోదైన నిష్క్రమణల్లో ఎక్కువ భాగం పదవీ విరమణల కంటే అత్యధికంగా రాజీనామాల వల్ల జరిగినట్లు డేటా వెల్లడిస్తోంది. అగ్రనాయతకత్వంపై కంపెనీల్లో పెరిగిపోతున్న అంచనాలు, పనితీరులో అసహనం, సంక్లిష్టమైన వ్యాపార వాతావరణం, ప్రతిభ కోసం యుద్ధం వంటి వివిధ ఒత్తిళ్ల కారణంగా అగ్రశ్రేణి రాజీనామాలు పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. మహమ్మారి సమయంలో తక్కువ అట్రిషన్ అనేది కొవిడ్ తర్వాత మార్పులకు దారితీసింది. పెండెంట్-అప్ అట్రిషన్, వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మరిన్ని అవకాశాలను సృష్టించడం కంపెనీల సిఇఒ టర్నోవర్ ఇండెక్స్ 2022లో ఐదేళ్ల గరిష్ట రేటు 11.2శాతం నివేదించింది.

## సావరిన్ గోల్డ్ బాండ్స్ ధర రూ.6,132

**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశంలో భౌతిక బంగారానికి డిమాండ్ తగ్గించాలని రిజర్వ్ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాయి. అందుకే పెట్టుబడిదారులకు వీలుగా డిజిటల్ గోల్డ్ కొనుగోలుకు సావరిన్ గోల్డ్ బాండ్లను జారీచేసింది. తాజాగా రిజర్వ్ బ్యాంకుఆఫ్ ఇండియా మొదటి సిరీస్ సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జిబి) విక్రయించాలనుకునే వారికోసం ధరను ప్రకటించింది. 2015లో విక్రయించిన గోల్డ్ బాండ్స్ తొలి సిరీస్ రిడెంప్షన్ నవంబరు 30, 2023న షెడ్యూల్ చేయబడింది. అయితే ఈ బాండ్లను 8 యేళ్ల తర్వాత తిరిగి చెల్లింపుకు సిద్ధమయ్యాయి. అందుకే దీని కోసం రిజర్వ్ బ్యాంకు యూనిట్ విక్రయ ధరను రూ.6,132గా నిర్ణయించినట్లు ప్రకటించింది. భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు గోల్డ్ బాండ్లను తొలిసారిగా దేశీయ ఇన్వెస్టర్ల కోసం తీసుకొచ్చిన సమయంలో గ్రాము బంగారం ధర రూ.2,684గా నిర్ణయించడం జరిగింది. అప్పటి మార్కెట్ ధరకు అనుగుణంగా దీనిని నిర్ణయించారు.



## మార్కెట్లలో ఐపిఒ సందడి




**ముంబై, నవంబరు 27:** నవంబరు నెల చివరి వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లు కాస్తబిజీబిజీగా ఉండనున్నాయి. దీనికి ప్రధాన కారణం ఐపిఒలు వరుసగా మార్కెట్లలో అరంగేట్రానికి క్యూ కట్టడమే. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఫుల్ జోష్ కొనసాగిస్తున్నారు. ముందుగా ఈవిభాగంలో కలరెంట్స్ తయారీ కంపెనీ దీపక్ కెమ్‌టెక్స్ రూ.23 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధర రూ.76-80గా కంపెనీ నిర్ణయించింది. ఇది సబ్‌స్క్రిప్షన్ కోసం నవంబరు 29న తెరుచుకుంటోంది. అలాగే ఫోర్జెడ్ కాంపోనెంట్స్ మేకర్ ఎఎంఐసి ఫోర్జింగ్ కూడా ఈ సమయంలో పబ్లిక్ ఇష్యూని ప్రారంభించనుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.34.8 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇందుకోసం ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ధరను రూ.12-126గా నిర్ణయించింది. భారతీయ దుస్తులు, ఉపకరణాల కోసం ఆన్‌లైన్ డిజిటల్ డైరెక్ట్-టు-కన్స్యూమర్ బిజినెస్ అయిన చెన్నైకి చెందిన నెట్ అవెన్యూ టెక్నాలజీస్ రూ.10.25 కోట్ల ఆఫర్ నవంబరు 30న ప్రారంభించబడుతుంది. ఈ క్రమంలో ఐపిఒ కోసం ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.16-18గా నిర్ణయించింది. గ్రాఫిసాడ్స్ ఐపిఒ సైతం బిడ్డింగ్ కోసం నవంబరు 30న తెరుచుకుంటోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.53.4 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. కంపెనీ ఒక్కో షేరును రూ.111 స్థిర రేటు వద్ద విక్రయిస్తోంది. కంపెనీ ఒక మార్కెటింగ్స్, అడ్వర్టైజింగ్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఏజెన్సీ. మారినెట్రాన్స్ ఇండియా ఎస్ఎంఇ సెగ్మెంట్ వస్తున్న లాజిస్టిక్స్ కంపెనీ ఐపిఒ. ఇది మార్కెట్ల నుంచి రూ.10.92 కోట్లను సమీకరిస్తోంది. పిఇటి బాటిల్స్, ప్రీఫారమ్‌ల తయారీదారు స్వస్తిక్ ప్లాస్కాన్ తన రూ.40.76 కోట్ల ఆఫర్‌ను నవంబరు 29న ముగించనుంది. దీని కోసం ఒక్కో షేరు ధర రూ.80-86గా నిర్ణయించింది. ఇక మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ ఆరోహెడ్ సెపరేషన్ ఇంజినీరింగ్ కంపెనీది. నవంబరు 16-20 మధ్యకాలంలో ఐపిఒ నుంచి స్పందనను పొందింది. ఇక చివరిగా రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ ఐపిఒ నవంబరు 30న ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో ప్రారంభమవుతుంది. ఇది మార్కెట్ల నుంచి రూ.21 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.

## రష్యా వాంటెడ్ లిస్ట్‌లో మెటా 'ఆండీ స్టోన్'

**మాస్కో, నవంబరు 27:** అమెరికా టెక్ దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధికార ప్రతినిధి ఆండీ స్టోన్‌ను రష్యా తమ వాంటెడ్ లిస్ట్‌లో చేర్చింది. ఈ మేరకు తమ ఆన్‌లైన్ డేటాబేస్‌లో ఆండీ పేరును ఆ దేశ హోంశాఖ చేర్చింది. అక్టోబర్‌లో మెటాను రష్యా అధికారిక వర్గాలు ఓ తీవ్రవాద సంస్థగా పేర్కొన్నాయి. ఫలితంగా ఈ సామాజిక మాధ్యమాన్ని ఉపయోగించే తమ దేశ పౌరులపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఆండీ స్టోన్‌పై ఉన్న అభియోగాలేంటనే విషయాన్ని మాత్రం రష్యా హోంశాఖ తమ డేటాబేస్‌లో పేర్కొనలేదు. కేవలం నేరపూరిత కేసుల్లో అతణ్ని పట్టుకోవాలనుకుంటున్నట్లు మాత్రమే వెల్లడించింది. మెటా నుంచి మాత్రం ఇంకా దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే స్టోన్ పేరును రష్యా తమ వాంటెడ్ లిస్ట్‌లో 2022లోనే చేర్చిందని ఆ దేశ స్వతంత్ర మీడియా సంస్థ మీడియాజోనా పేర్కొంది. కాగా ఇప్పటి వరకు ఈ విషయాన్ని అధికారికంగా బయటపెట్టలేదని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రష్యన్లపై హింసను ప్రేరేపించే




చర్యలకు మెటా పాల్పడుతోందని రష్యా ఆరోపించింది. ఈ యేడాది మార్చి నుంచి ఆ దేశ ఫెడరల్ ఇన్వెస్టిగేటివ్ కమిటీ మెటాపై దర్యాప్తు ప్రారంభించింది. ఉక్రెయిన్‌లోకి రష్యా బలగాలు ప్రవేశించిన తరుణంలో మెటా పాలసీలో స్టోన్ కొన్ని మార్పులు చేశారు. తమ నిబంధనలు ఉల్లంఘించేలా ఉన్నప్పటికీ, కొంత కఠినమైన కంటెంట్‌ను అనుమతించాలని నిర్ణయించారు. అయితే రష్యా సామాన్య పౌరులపై హింసను ప్రేరేపించే కంటెంట్‌ను మాత్రం నిషేధిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు స్టోన్‌పై ఓ రష్యా కోర్టు అరెస్ట్ వారెంట్ కూడా జారీచేసినట్లు కూడా తెలిపింది. తీవ్రవాదాన్ని ప్రోత్సహించిన కారణాలు చెబుతూ కోర్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే ఈ సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాన్ని మాత్రం మీడియాజోనా స్పష్టంగా చెప్పలేదు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్యకు ముందు వరకు రష్యా యువతలో ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్,ఎక్స్‌కు మంచి ఆదరణఉండేది. కానీ స్వతంత్ర మీడియా, విమర్శనాత్మక ప్రసంగాలపై ఆంక్షల్లో భాగంగా వీటిని నిషేధించారు. కేవలం విపిఎన్ ద్వారా మాత్రమే వీటిని యాక్సెస్ చేసుకునే అవకాశము ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.